10-12Pg1fVRS.qxdo/p:10-12Pg1fVRS.qxd 1/1/02 6:14 AM Page 1

ఆదివారం గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

సంబరాల జీవితం సౌభాగ్యాల సారథం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

10-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 309 పేజీలు: 16 వెల: 6.50


మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీని ఘనంగా సన్మానిస్తున్న ఎన్డీయే ఎంపీలు

## ఇంటింటికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్

2లో

ప్రజా సమస్యలపై చర్చలో ఎంపీలంతా పాల్గొనాలి

ఎన్డీయే కూటమి ఎంపీల సమావేశంలో ప్రధాని మోడీ

నిబంధనలు జనజీవితాలకు భారం కాకూడదన్న పిఎం

# 'పూర్వోదయ'తో ఏపికి ఉషోదయం

3 ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ

'సీమ'లో 20 లక్షల ఎకరాల్లో ఉద్యానసాగు

సాగునీరు, మౌలిక వసతులకు ప్రాధాన్యం

రూ. 5వేల కోట్లతో ప్రత్యేక గ్రామీణ రహదారులు: సిఎం చంద్రబాబు


మంగళవారం సచివాలయంలో పూర్వోదయ పథకంపై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** పూర్వోదయ పథకం కింద రాష్ట్రానికి వచ్చే నిధులతో మూడు ప్రాంతాల అభివృద్ధికి సత్వరం ప్రతిపాదనలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశం చారు. ఈ నిధులు సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యాన పంటల విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు వినియోగించేలా ప్రణాళికలు ఉండాలని సిఎం సూచించారు. సచివా లయంలో పూర్వోదయ, సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో మంగళవారం సిఎం సమీక్షి ంచారు. ప్రకాశం సహా, రాయలసీమలోని 82 క్లస్టర్లలో ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి... 20 లక్షల ఎకరాల్లో ఉద్యానవన పంటలను విస్తరించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రూ.40 వేల కోట్లు వివిధ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇందులో రూ.20 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు, మిగిలిన రూ.20 వేల కోట్లతో మౌలిక వసతుల ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందని... అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలన్నారు. ఇందులో రూ.5 వేలకోట్లతో ప్రత్యేక గ్రామీణరహదారులు నిర్మించి.. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులతో అనుసంధానం చేయాలని సిఎం సూచించారు. అలాగే, ప్రకాశం, రాయలసీమ పరిధిలో మొత్తం 23 మేజర్, మీడియం సాగునీటి ప్రాజె క్టులు, 1,021 చెరువులను పూర్తి చేయటంద్వారా ఉద్యాన పంటలకు నీరందించేలా కార్యాచరణ చేపట్టా లన్నారు.

**త్వరలో పోలవరం నల్లమల సాగర్ పనులు..**

రూ.58,700 కోట్లతో పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టుల అనుసంధానం >>2

## 8 మంది ఐఎఎస్‌లను కేటాయించిన కేంద్రం

**విజయవాడ, డిసెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం 2024 బ్యాచ్‌కు ఎంపికయిన 179 మంది ఐఎఎస్ అధికారుల్లో 8 మందిని ఆంధ్రప్రదేశ్‌కి కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ లేఖ రాసింది. రాష్ట్ర కేడర్‌కు కేటాయించినవారిలో బన్నా వెంకటేష్, ఎఆర్ పవన్ తేజ (ఆంధ్రప్రదేశ్), కె.ఆదిత్యశర్మ, చింతకింది శ్రవణ్ కుమార్ రెడ్డి (తెలంగాణ), హరిఓం పాండియా (రాజస్థాన్), నమ్రతా అగర్వాల్ (హరియాణా), ప్రియ (ఢిల్లీ), సుయష్ కుమార్ (యుపి)లు ఉన్నారు. ఎపి స్వరాష్ట్రంగా ఉన్న చెన్నంరెడ్డి శివగణేష్రెడ్డిని ఎజిఎంయూటీ, పి.సురేష్ను తెలంగాణ కేడర్‌కు కేటాయించారు.

# రెవెన్యూ సేవలు మరింత సులభతరం

2027 డిసెంబరుకు భూముల సర్వే పూర్తి

రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాల ఆటోమ్యుటేషన్: సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెవెన్యూ సేవలు మరింత సులభతరం కావాలని, చిక్కుముడులు లేకుండా చూడాలని అధికారులకు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు సహా అన్నింటా రియల్ టైమ్‌లో ఆటమ్యుటేషన్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆటోమ్యూటేషన్ జరిగేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, రెవెన్యూశాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని స్పష్టంచేశారు. దీనిపై ప్రతీనెలా సమీక్షి స్తానని సిఎంవెల్లడించారు. సచివాలయంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సిసి ఎల్ఎ అధికారులు హాజరయ్యారు. పిజి ఆర్ఎస్‌లో మ్యుటేషన్, పట్టాదారు పాస్ >>2

# ఏఐ టెక్నాలజీతో తిరుమల ప్రసాదం తనిఖీ

- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**విజయవాడ.డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో వెంకటేశ్వరస్వామి వారి భక్తులకు అన్న ప్రసాదం తయారీలో వాడే దినుసులను జల్లెడ పట్టేందుకు ఎఐ టెక్నాలజీని వాడుతున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు. బియ్యం, ఇతర దినుసుల్లో ఏ అన్యపదార్థం వచ్చినా ఎఐ టెక్నాలజీతో గుర్తించి యంత్రం వాటిని ఏరివేస్తుందనిచెప్పారు. తాము అధికారంలోకివచ్చాక లడ్డూ ప్రసాదంలో నాణ్యమైననెయ్యి, దినుసులు వాడుతున్నామని, అన్నప్రసాదంపై ఒక్క ఫిర్యాదు కూడా లేదని తెలిపారు. 'తిరుమలలో ఎన్టీఆర్ హయాంలో గొప్ప ఆశయంతో భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమం ప్రారంభించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం దాన్ని భ్రష్టుపట్టించింది. భక్తులకు నాసిరకం భోజనం పెట్టారు. పాల సేకరణే చేయని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ఇచ్చి దోచుకున్నారు' అని సోమవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో చంద్రబాబు ధ్వజమెత్తారు. వేంకటేశ్వరస్వామి ఎంతో మహిమగల దేవుడని, ఒక జైన మతస్థుడు స్వామిపై భక్తితో 122 కిలోల బంగారం కానుకగా సమర్పించారని సిఎం తెలిపారు. ఇటీవల జైన >>2



Visakhapatnam: Varun Motor - Siripuram: 9966739777, Pendurthi: 7799224440 Gajuwaka: 7799122258, Muralinagar: 9052267733 | Jayabheri Automotives Maddilapalem : 8008333557, Gopalapatnam :7780636899 | Srikakulam: Varun Motor : 8886521999 | Vizianagaram: Jayabheri Automotives : 8886662205 | Rajahmundry: SB Motor(Auto nagar) : 9885173738 | Varun Motors(Hukumpeta) : 8886616717 | Kakinada: SB Motor : 8886661920.

*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరణాత్మక నిబంధనల కోసం దయచేసి సమీపంలోని డీలర్‌షిప్‌ను సందర్శించండి. **ధృవీకరించబడిన కారు చరిత్ర & వారంటీ True Value ధృవీకరించబడిన కార్లపై వర్తిస్తుంది. ఉచిత సర్వీస్ లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తుంది. ఉపయోగించిన చిత్రాలు దృష్టాంత ప్రయోజనాల కోసం మాత్రమే.




మంగళవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో హ్యాండీక్రాఫ్ట్స్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# 'పూర్వోదయ'తో ఏపికి ఉషోదయం

>> పైనా చర్చించారు. దీంతో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కొత్తగా 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులు అన్నారు. మరో 6 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 60 లక్షల మందికి తాగునీరు అందుతుందని వివరించారు. అలాగే పారిశ్రామిక అవసరాల కోసం 20 టిఎంసిల నీటిని కేటాయించే వీలుందన్నారు. ఇందుకు సంబంధించి త్వరలోనే పనులు మొదలు పెట్టాలని సిఎం ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టిఎంసిల గోదావరి వరద జలాలను బొల్లాపల్లి, నల్లమల సాగర్‌లకు... అలాగే, నాగార్జున సాగర్ నుంచి 50 టీఎంసీల కృష్ణా వరద జలాలను బొల్లాపల్లికి తరలించే యోచన చేయాలని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఉత్తరాంధ్రలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం రూ.5 వేల కోట్లతో వివిధ ప్రాజెక్టుల పూర్తికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలు ఆయిల్ పామ్‌కు, ఇతర ఉద్యాన పంటలకు అనుకూలమని.. ఉత్తరాంధ్రలోని ఏజెన్సీ జిల్లాల్లో నేచురల్, ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించాలని సిఎం సూచించారు. రూ.169కోట్లతో వంశధార, నాగావళి, చంపావతినదుల అనుసంధానం చేపట్టేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. హిరమండలం రిజర్వాయర్, నారాయణపురం ఆనకట్టను అనుసంధానించటం ద్వారా 5 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరిచ్చేందుకు వీలుంటుంది. సమీక్షకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.



మంగళవారం గురుగ్రామ్‌లో హర్యానా గవర్నమెంట్ డాక్టర్ల సమ్మెతో సివిల్ హాస్పిటల్ వద్ద క్యూ కట్టిన రోగులు

# ఇంటింటికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** దేశం ఇప్పుడు పూర్తి స్థాయి 'సంస్కరణ ఎక్స్‌ప్రెస్' దశలో ఉందని, ఇక్కడ సంస్కరణలు వేగంగా, స్పష్టమైన ఉద్దేశ్యంతో జరుగుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పష్టం చేశారు. మంగళవారం పార్లమెంట్ సెంట్రల్ హాలులో నిర్వహించిన ఎన్‌డిఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, క్లోజ్డ్ రోడ్ సమావేశానికి ఎన్‌డిఏ ఎంపీలందరూ పాల్గొన్నారు. ఎంపిలనుద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ, ప్రభుత్వ సంస్కరణలు పూర్తిగా పౌర కేంద్రీకృతమైనవని, ఆర్థికంగాలేదా ఆదాయంపై దృష్టి సారించినవని పేర్కొన్నారు. సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలపై చర్చలో ఎంపీలు చురుకుగా పాలుపంచుకోవాలని, తద్వారా సంస్కరణ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఇంటికి చేరుకోగలదన్నారు. అలాగే 30-40 పేజీల దరఖాస్తులు, అనవసరమైన కాగితపు పనిని పూర్తిగాతొలగించాలని తాను కోరుకుంటున్నానని, పౌరుల తలుపుల వద్ద సేవలను అందించాలని, అలాగే పదేపదే డేటా సమర్పణలను తొలగించాలని ప్రధాని మోడీ సూచించారు. చట్టాలు, నియమ నిబంధనలు అనేవి జన జీవితాలను సులభతరం చేసేలా ఉండేలా తప్ప, వారిపై భారంగా మారకూడదని మంత్రులకు ప్రధాని హితవు పలికారు.

**ఇండిగో సంక్షోభంపైనా..**

కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలని ఎంపీలు, మంత్రులకు ప్రధాని సూచించారు. మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదని ఎన్‌డిఏ కూటమి ఎంపిల సమావేశంలో ప్రధానమంత్రి మోడీ ఈమేరకు సందేశాన్ని ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అనవసరంగా సాధారణ పౌరులకు ఇబ్బందిని, అసౌకర్యాన్ని కలిగించే చట్టాలు కానీ, నియమ నిబంధనలు కానీ లేకుండా చూడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. ప్రభుత్వ రూల్స్ వల్ల ప్రజలకు సౌకర్యం కలగాలని ప్రధాని మోడీ పేర్కొన్నట్లు కిరణ్ రిజిజు తెలిపారు.

**ప్రధాని మోడీకి ఘనసన్మానం**

ఇటీవల బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఏ భారీ విజయం సాధించిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఎన్‌డిఏ ఎంపీల సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, ఎన్‌డిఏ మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు.

# ఎఐ టెక్నాలజీతో తిరుమల ప్రసాదం తనిఖీ

>> మతస్థుడైన ఒక భక్తుడు తనను కలిసినప్పుడు ఆయన అనుభవం చెప్పారన్నారు. ఆయన తన వ్యాపారంలో కొంత వాటాను విక్రయించడంతో రూ.5 వేల కోట్లు వచ్చిందని, ఆయన స్వామివారికి 122 కిలోల బంగారం ఇస్తానని మొక్కుకున్నట్లు తెలిపారన్నారు. మొక్కు తీర్చేందుకు తిరుమల వెళ్లి అధికారుల్ని కలిస్తే శ్రీవారికి రోజూ 121కిలోల బరువైన ఆభరణాలు అలంకరిస్తామని వారు మాటల సందర్భంలో ఆయనకు చెప్పారన్నారు. 122 కిలోల బంగారం కానుకగా సమర్పించాలని ఆ స్వామివారే తనకు సందేశం పంపినట్లుగా ఆ భక్తుడు భావించారన్నారు. స్వామివారికి ఎంత మహత్యం లేకపోతే ఒక భక్తుడు 122 కిలోల బంగారం ఇస్తారని, స్వామివారిని దర్శించుకునేందుకు రోజూ లక్షమంది ఎందుకు వస్తారని. ఆయనపై భక్తుల నమ్మకం అలాంటిదని చంద్రబాబు అన్నారు. అంత మహిమగల దేవుడితో వైఎస్సార్సీ నాయకులు ఆడుకోవడంకరెక్టా?అని చంద్రబాబు అన్నారు తిరుమల శ్రీవారి పరకామణిలో రూ.70 వేలు కొట్టేసినవ్యక్తి ప్రాయశ్చిత్తంగా స్వామివారికి రూ.14 కోట్లు రాసిచ్చాడని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ చెప్పడం నమ్మశక్యంగా ఉందా? కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి పరకామణిలోనే దొంగతనం చేసిన వ్యక్తిని సమర్థిస్తున్నవారు రాజకీయాల్లో ఉండేందుకుఅర్హులా?వాళ్లతో రాజ కీయం చేయాలంటే ఎంత బాధగా ఉంటుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

## మద్యం కేసు నిందితుడు రాజ్ కెసిరెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వాయిదా

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కేసు ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వాయిదా వేసింది. ఈ నెల 11న తీర్పు వెలువరిస్తామని ప్రకటించింది. ఈ మేరకు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప సోమవారం ఆదేశాలు జారీ చేశారు. రాజ్ కెసిరెడ్డి బెయిల్ పిటిషన్‌పై గత వారంలోనే హైకోర్టు ఇరుపక్షాలను రాతపూర్వక వాదనలు సమర్పించాలని ఆదేశించింది. సోమవారం సిఐడి సిట్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, కెసిరెడ్డి తరపున న్యాయవాది యుగంధర్ రెడ్డి హాజరయ్యారు. కోర్టు ఆదేశాల మేరకు రాతపూర్వక వాదనలను సమర్పిస్తామన్న వారి హామీలను హైకోర్టు రికార్డు చేసింది. తీర్పును ఈ నెల 11న చెబుతామని వెల్లడించింది.

# ప్రతి జిల్లాలో మాక్ అసెంబ్లీకి చర్యలు

## అమరావతి బాలోత్సవంలో మంత్రి దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వంతో చర్చించి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మాక్ అసెంబ్లీ జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో జరిగిన 'అమరావతి బాలోత్సవం'లో సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన, వక్తృత్వ, నృత్య, నాట్య, డ్రాయింగ్ పోటీలను స్వయంగా పరిశీలించారు. కాంతార, భరతమాత, రాణి రుద్రమదేవి, రైతు వేషంలోని చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వేలాది మంది విద్యార్థులతో అమరావతి బాలోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 'మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం పర్యావరణాన్ని పరిరక్షి ద్దాం'అనే నినాదంతో ఈ యేడాది అమరావతి బాలోత్సవం.. 8వ పిల్లల పండుగ నిర్వహించడం శుభ పరిణామమన్నారు.నేటి నుంచి 9 నుండి 11వ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ అమరావతి బాలోత్సవం విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి స్తున్నాన న్నారు. పిల్లల అభిరుచులు తెలుసుకొని తదనుగుణంగా ఉపాధ్యాయులు సైతం తమ బోధనా శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రైవేట్, ప్రభుత్వ విద్యార్థులను ఒకచోట చేర్చి వారి మధ్య ఆట పాటలు నిర్వహించడం, బృంద చర్చలు నిర్వహించడం వల్ల వారిలో స్నేహభావం, ఐకమత్యం, సమానత్వ విలువలు మెరుగుపడుతాయన్నారు. ప్రతి విద్యార్థికి చదువులతో పాటు కళలు, క్రీడలు, ఇతర అంశాల్లో ప్రావీణ్యం ఉంటుందని, తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దకుండా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు.పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం బయట పడుతుందని తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే అందరి లక్ష్యం కావాలన్నారు. విద్యార్థులే ఈ దేశ భవిష్యత్తుకు పునాది అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అంతరి దుర్గేష్ అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, విజన్‌తో ముందుకు వెళ్తేనే అద్భుతాలుసృష్టించగలమని, ఈక్రమంలో విద్యార్థులు అవకాశాలను అంది పుచ్చుకోవాలని సూచించారు. పిడిఎఫ్ మాజీ ఎంఎల్సి కె.ఎస్.లక్ష్మణరావు, సిద్ధార్థ అకాడమీకార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం, చక్కెరతోపాటు రాగులు, గోధుమ పిండి

## జనవరి 1 నుంచి చౌక డిపోలద్వారా పంపిణి

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని చౌకధరల దుకాణాల ద్వారా బియ్యం కార్డుదారులకు ఇప్పుడిస్తున్న రైస్, పంచదారతో పాటు జనవరి 1 నుంచి రాగులు, గోధుమ పిండి కూడా అందించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ రెండు సరకులను నవంబరునుంచే కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ఇస్తున్నామని, జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అందించేందుకు కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ అంగీకరించారని చెప్పారు.ఈ మేరకు మంత్రి కార్యాలయం విడుదలచేసిన ప్రకటనలో రాష్ట్రంలో ప్రస్తుతం ఎఫ్‌సిఐకు కేవలం 7 కోట్ల 87 లక్షల మెట్రిక్ టన్నుల స్టోరేజ్ సామర్థం మాత్రమే ఉందని మనోహర్ అన్నారు.అదనంగా 3 లక్షల 87 వేల (3.87 లక్షల) మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉన్న విషయాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి నిన్న డిల్లీలో కలిసిన సందర్భంగా..దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. దీనికి ప్రతిస్పందనగా, పిపిపి మోడ్‌లో సైలోస్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ప్రకటించారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ధాన్యం ఉత్పత్తి అధికంగా ఉండటంతో, వీలైనంత త్వరలో పిపిపి మోడ్‌లో ఆధునిక సైలోస్ ఏర్పాటు చేసేందుకు విధివిధానాలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో తరచూ ఎదురయ్యే నిర్విరామ వర్షాలతో రైతులు పడుతున్న ఇబ్బందులు చర్చలో వచ్చినప్పుడు, డ్రైయర్లు, రైస్ మిల్స్, సమగ్ర నిల్వ సదుపాయాలతోకూడిన ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ల రూపంలో సైలోస్ ఏర్పాటు చేస్తే పూర్తి స్థాయి సహకారం అందిస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# రెవెన్యూ సేవలు మరింత సులభతరం

>> పుస్తకాలకు సంబంధించి 1,97,915 ఫిర్యాదులు వచ్చాయని సమావేశంలో అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ల్యాండ్ నేచర్, క్లాసిఫికేషన్ సంబంధిత వివాదాల దరఖాస్తులు 1,00,835, రీసర్వే అనంతరం భూమి తగ్గిందని వచ్చిన పీజీఆర్ఎస్ దరఖాస్తులు 1,00,295, జాయింట్ ఎల్‌పీఎంలపై 2,40,479 ఫిర్యాదులు నమోదైనట్టు వివరించారు.

**రీసర్వే పురోగతిపై ప్రతీ నెలా నివేదిక**

ప్రస్తుతం 6,693 గ్రామాల్లో రీసర్వే పూర్తి కాగా, ఇంకా 10,123 గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే 2027 డిసెంబరు నాటికి రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు. ప్రతీ నెలా రీసర్వే పురోగతిపై నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. జాయింట్ లాండ్ పార్సెల్ మ్యాప్స్ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని, భూమి వివరాలు డేటా బేస్ ఆన్‌లైన్‌లో ఉంటే ఇసి జారీ చేయడం సులభమవుతుందని సిఎం అన్నారు. అలాగే 22ఏ జాబితా నుంచి తొలగించాలని వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని సిఎం సూచించారు. 22ఏ ఫ్రీ హోల్డ్ భూముల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భూముల వివరాలు అన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచితే వివాదాలు తలెత్తవని సూచించారు. డిస్ప్యూటెడ్ ల్యాండ్స్‌గా పరిగణించడం, వాటిని తొలగించడం వంటి అధికారం ఇన్నాళ్లూ జాయింట్ కలెక్టర్‌కు ఉండగా... ఇకపై డిస్ప్యూటెడ్ ల్యాండ్స్ పరిష్కరించే అధికారం ఆర్డీవోలకు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. చుక్కల భూములను 22ఏ జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. 1999 వరకూ ప్రాథమిక సహకార సంఘాల వద్ద తాకట్టు పెట్టిన అసైన్డ్ భూములు కూడా 22ఏ జాబితా నుంచి తొలిగించాలన్నారు. బంజరు భూములు 1954కంటే ముందు సేల్ డీడ్స్ రిజిస్టర్ ఆఫ్ హోల్డింగ్స్‌ను 22ఏ నుంచి తొలగించాలని చెప్పారు.

**రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యం**

మున్సిపల్ పరిధిలో ఉన్న అసైన్డ్ భూములు మంత్రుల కమిటీ సిఫార్సు మేరకు 250 చదరపు గజాల లోపు స్థలాల్ని 50 శాతం బేస్ వాల్యూతో రెగ్యులరైజ్ చేయండి. అలాగే ఆక్వా కల్చర్ చేస్తున్న అసైన్డ్ భూముల్ని సబ్ రిజిస్ట్రార్ విలువ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలి. అలాగే...10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రం వెంటనే పొందేలా కార్యాచరణ రూపొందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానించిన సమాచారం ద్వారా ఆదాయ ధృవపత్రం ఇవ్వాలి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యంగా పెట్టుకున్నాం. మార్కెట్ విలువలతో భూమి విలువలు అప్ గ్రేడ్ చేయండి, అని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి

# ఉద్యోగులతో నేడు డి సిఎం పవన్ భేటీ

**విజయవాడ, డిసెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉద్యోగులతో నేరుగా చర్చించేందుకు సిద్ధమయ్యారు. బుధవారం మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో 'మాటామంతీ' కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామ స్థాయిలో అవినీతికి తావులేని, పారదర్శకమైన పాలన అందించేందుకు ఉద్యోగులంతా సహకరించాలని ఈ సమావేశంలో ఆయన కోరనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీరాజ్ శాఖలో సుమారు 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, గ్రామీణాభివృద్ధి శాఖలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సైతం పదోన్నతులు, వేతనాల పెంపుతో పాటు ఇతర సంక్షేమ ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నూతన సంవత్సర కానుకగా సంక్రాంతి నాటికి ఈ ప్రయోజనాలను వారికి అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో పవన్ కల్యాణ్ నిర్వహిస్తున్న ఈ సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# లారీ ఓనర్ల సమ్మె వాయిదా

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** పాతవాహనాలు 13 యేళ్లు దాటిన వాటికి భారీగా ఫీజులు పెంచిన నేపథ్యంలో మంగళవారం అర్థరాత్రినుంచి సమ్మెకు దిగాలనుకున్న లారీ యాజమానులు వెనక్కితగ్గారు.ఈ విషయంలో సమయం ఇవ్వాలని ప్రభుత్వం కోరడంతో లారీ యాజమానుల సంఘం సమ్మె వాయిదా. వేయాలని నిర్ణయించింది, ఈ విషయంలో ..4రోజుల్లో ఫిట్‌నెస్ ఛార్జీలు రివైజ్ చేస్తామన్న రవాణా శాఖ కమిషనర్ మాటను గౌరవించి ఈనిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేసింది.

## వారం - వర్జ్యం

10-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
షష్ఠి మ.1.52
మఖ, రా.2.47, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : ఉ.11.10-12.51
దు.ఉ.11.39-12.24
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** పండితులు, ప్రముఖులను కలుస్తారు. ఆర్థిక లావాదేవీలు అంతంత మాత్రంగా వుంటాయి. పాతమిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** చేపట్టి పనులు కొన్ని పూర్తి కాగలవు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. విజయబాటలో పయనిస్తున్నట్లుగా పరిస్థితులు కనిపిస్తాయి.

**మిథునం:** సహోద్యోగులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. క్రయ విక్రయాలలో కొంత మెలకువ అవసరం. వస్త్ర లాభం.

**కర్కాటకం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**సింహం:** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మీ శక్తి సామర్థ్యాలు వెలుగులోనికి రాగలవు. స్థిరాస్తి విలువ పెరుగుతుంది

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారం కాగలవు. వృత్తి, ఉద్యోగాలలో సానుకూలమైన మార్పులు ఉంటాయి. గృహ నిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**తుల:** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో ఆశించిన లాభాలు అందుతాయి. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ధనలాభం కలదు.

**వృశ్చికం:** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి అనుకూలంగా వుంటుంది. స్థలాలు కొనుగోలు చేస్తారు. వాహనయోగం.

**ధనుస్సు:** సమాధానం లేని, పరిష్కారం కాని విషయాలలో నిబ్బరతతో వ్యవహరించి ప్రతిష్ఠను కాపాడుకుంటారు.ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** ముక్కుసూటితనం కన్నా లౌక్యంగా వ్యవహరించడం వలన గొప్ప కార్యక్రమాలను సులువుగా సాధిస్తారు.స్థిరాస్తి విలువ పెరుగుతుంది.

**కుంభం:** చాలామందికి మీ నుండి మౌనమే సమాధాన మౌతుంది. సోదరుల నుండి ధనలాభం. బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు.

**మీనం :** మంచితనంతో సమయస్ఫూర్తితో అభివృద్ధికి అవసరమైన వనరులు సమకూర్చుకుంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'అటల్ సందేశ్... మోడీ సుపరిపాలన' యాత్రను విజయవంతం చేద్దాం

## బిజెపి నిర్వహిస్తున్న ఈ యాత్రలో ఎన్డీయే పక్షాల నేతలు, మంత్రులు,ఎంఎల్ఎలు పాల్గొనాలని సిఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** వాజ్‌పేయి స్ఫూర్తిని యువతలోనింపేలా 'అటల్ సందేశ్... మోడీ సుపరిపాలన' యాత్ర తలపెట్టిన బిజెపి కార్యవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సిఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు చేపట్టే 'అటల్ సందేశ్ మోడీ సుపరిపాలన' యాత్రలో పాల్గొనాలని నేతలకు పిలుపునిచ్చారు. రాజకీయ భీష్మునిగా భావించే అటల్ జీ శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషమన్నారు. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయి నాంది పలికారని... ఆయన తీసుకొచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి మంచి పునాదిని వేశాయని గుర్తుచేశారు. వాజ్ పేయి అజాతశత్రువని, ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారని అన్నారు. ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన వాజ్ పేయి.. కష్టంతో ఎదిగి దేశానికి నాయకత్వం వహించారన్నారు. 9సార్లు లోక్‌సభకు, 2సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారంటేనే ఆయన గొప్పతనం తెలుస్తోందని సిఎం వెల్లడించారు. 18 ఏళ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని.. 1998లో పోఖ్రాన్-2 అణు పరీక్షలు జరిపి భారతదేశ శక్తిని చాటారని కొనియాడారు. కార్గిల్ యుద్ధంతో శత్రువుకు తిరుగులేని సమాధానం ఇచ్చారన్నారు. వాజ్ పేయి హయాంలో వచ్చిన స్వర్ణ చతుర్భుజి హైవే ప్రాజెక్టు దేశ దశదిశ మార్చిందన్నారు. తనకు వ్యక్తిగతంగా కూడా ఆయనతో అనుబంధం ఉందని.. రాష్ట్రాభివృద్ధిలో ఆయన నాడు ఎంతో సహాయం చేశారని తెలిపారు. రాష్ట్రం కోసం ఏది అడిగినా కాదనేవారు కాదన్నారు.

# అఖండ-2 రిలీజ్‌కు రెడీ

## 12న విడుదలచేస్తున్నట్లు నిర్మాతలు వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 9:** నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 చిత్రం విడుదలకు మార్గం సులువయింది. కొత్త విడుదల తేదీని కూడా నిర్మాణసంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. ఈనెల 12వ తేదీ ఈ సినిమా విడుదలవుతుందని తెలిపింది. బాలకృష్ణ ప్రధానపాత్రలో బోయపాటిశ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఐదున విడుదలకావాల్సి ఉండగా చివరినిమిషంలో వాయిదా పడింది. మద్రాస్ హైకోర్టు స్టేవిధించడంతో నిర్మాతలసంఘం రంగప్రవేశంచేసి ఫైనాన్షియర్స్, నిర్మాతలమధ్య ఉన్న వివాదాన్ని పరిష్కరించడంతో హైకోర్టు స్టేను సడలించి సినిమా విడుదలకు అనుమతించింది. దీనితో 12వ తేదీ సినిమాను విడుదలచేస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రంనిర్మించారు. బాలయ చిన్నకుమార్తె తేజస్విని సహనిర్మాతగా వ్యవహరించారు.

# పాలిటెక్నిక్ విద్యార్థినిపై ర్యాపిడో డ్రైవర్ అత్యాచారం

## - నిందితుడిపై పోక్సో కేసు నమోదు

**తిరుపతి, డిసెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో మరో ర్యాపిడో డ్రైవర్ పాలిటెక్నిక్ విద్యార్థినిపై అత్యాచారం చేశాడు. విద్యార్థిని హాస్టల్ మారే ప్రయత్నంలో ర్యాపిడో ఆటో బుక్‌చేసుకుంది. ఈ క్రమంలో పరిచయమైన నిందితుడు, ఆటోడ్రైవర్ సాయికుమార్‌తో ఆమెకు పరిచయమైంది. విద్యార్థిని ఫోన్ నంబర్ తీసుకున్న సాయికుమార్ తరచూ ఫోన్‌చేసి నమ్మకంగా మాట్లాడేవాడు. ఏదైనా అవసరం వచ్చినా తనకు చెప్పమని నమ్మించాడు. నిజమేనని నమ్మిన విద్యార్థినికి దారుణ ఘటన చవిచూసింది. సహాయం పేరుతో పరిచయం పెంచుకుని తన గదికి తీసుకెళ్లి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని బెదిరించడంతో బాధితురాలు భయాందోళన చెందింది. చేసేదిలేక తన స్నేహితురాలి సహాయంతో అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలిపిరి పోలీసులు నిందితుడు సాయికుమార్‌ను అరెస్ట్ చేశారు.

# చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు



ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కారు

**పుత్తూరు (నగరి), డిసెంబరు 9 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా నగరి మండలం వికెఆర్ పురం సమీపం జాతీయ రహదారిపై రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేసే సంతానం(39), శంకర్ సుబ్రమణి(50), చెన్నై మేడంబాకంకు చెందిన ప్రైవేటు ఉద్యోగి అరుణ్‌కుమార్ (40) మృతి చెందారు. తమిళ్‌సెల్వి (36), మదన్(40), యశ్వంత్(11) అనే వారికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు... తిరుచానూరులో నివాసం ఉన్న సంతానం, శంకర్ సుబ్రమణి పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేస్తున్నారు. ప్రతి మంగళవారం తిరుత్తణికి వెళ్లి సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకుని వస్తుంటారు. ఇలా వారు తిరుత్తణికి కారులో బయలుదేరగా చెన్నైకి చెందిన అరుణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో పాటు తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి కారులో బయలుదేరారు. ఈ రెండు కార్లు వికెఆర్ పురం వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులకు ఏరియా ఆస్పత్రిలో ప్రాథమిక వైద్య చికిత్స అందించి ఉన్నత వైద్యసేవల నిమిత్తం చెన్నై తాంబరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఎస్పీ తుషార్‌డూడీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## లైంగిక వేధింపుల కేసు:

# జాతీయ సంస్కృత వర్సిటీ ప్రొఫెసర్లు అరెస్ట్

**తిరుపతి,డిసెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బిఎడ్ మొదటిసంవత్సరం విద్యార్థిని(27)పై లైంగిక వేధింపుల కేసులో తిరుపతి పోలీసులు బాధ్యులైన ఇద్దరు ప్రొఫెసర్లను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై సిఎం చంద్రబాబునాయుడు, హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేయడంతో స్వయంగా తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు రంగంలోకి దిగి చర్యలకు ఉపక్రమించారు.ఈ నేపథ్యంలో తిరుపతి సిఐ మురళీమోహన్, ఇద్దరు మహిళ ఎస్ఐలను ఒడిశాకు పంపారు. మంగళవారం ఉదయంనుండి బాధిత విద్యార్థిని పూర్తిస్థాయిలో విచారణ చేసి వీడియోరికార్డు చేశారు. బాధితురాలి ఫిర్యాదు, వెల్లడించిన ఆధారాలతో సాయంత్రానికి తిరుపతిలో వెస్ట్ పోలీసులు బాధ్యులైన ఇద్దరు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్లు ఆచార్య లక్ష్మణ్‌కుమార్, ఆచార్య శేఖర్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే తిరుపతి పోలీసులు 75(1), 77, 79, 351(2), రెడ్‌విత్ 3(5) బిఎన్ఎస్ ప్రకారం 183/2025 కేసు నమోదుచేశారు. ఈ కేసు దర్యాప్తుచేసి ముద్దాయిలుగా ఉన్న ఆ ఇద్దరు ప్రొఫెసర్లను మంగళవారం అరెస్ట్ చేశారు. విద్యార్థినులు, మహిళల భద్రతలో రాజీలేదని, మహిళల భద్రతకు తిరుపతి పోలీసులు కట్టుబడిఉంటారని తెలిపారు.

10-12Pg3exHMNWJQECLP.qxd:10-12Pg3exHMNWJQECLP.qxd 1/1/02 7:11 AM Page 1



# పరకామణి కేసులో మళ్లీ హైకోర్టు మెట్టెక్కిన సిఐడి!



## - లోక్అదాలత్‌లో రాజీ వ్యవహారంపై అదనపు నివేదిక అందజేత

**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో 92 అమెరికన్ డాలర్ల చోరీ కేసు వ్యవహారంలో కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై సిఐడి అధికారులు అదనపు నివేదికను హైకోర్టుకు ఇచ్చింది. మరో రెండు సెట్ల సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు సమర్పించాలని సిఐడిని హైకోర్టు ఆదేశించడంతో లోక్‌అదాలత్ అవార్డ్ ఎంతవరకు చట్టబద్ధత ఉందనేది తేల్చేందుకు విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలన నిమిత్తం నివేదికలు వారి ముందు ఉంచాలని రిజిస్ట్రీకి న్యాయస్థానం స్పష్టంచేసింది. అదనపు నివేదికను పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేయ నుండి కాగా ఈ కేసు విచారణ (నేడు)బుధవారంకు వాయిదా వేసింది. దీంతో పరకామణి చోరీ కేసులో మళ్లీ కీలక పరిణామం చోటుచేసుకుంది. మరో నివేదికను హైకోర్టుకు సమర్పించడంతో నేడు ఏం జరగనుందో అని తదుపరి ఆదేశాలు ఎలా ఉండబోతాయనేది హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే 2023 ఏప్రిల్ 29వతేదీ పరకామణి విధుల్లో ఉన్న గుమస్తా రవికుమార్ 92అమెరికన్ డాలర్లు అపహరించి విజిలెన్స్‌కు పట్టుబడిన విషయం విదితమే. ఈ కేసులో తదుపరి తిరుమల పోలీసులు చట్టప్రకారం వ్యవహరించకపోవడం, కోర్టుకుచేరినా రాజీచేయడం అంతా పెద్ద తతంగమనేది ఆరోపణలు. 92అమెరికన్ డాలర్లు చోరీచేస్తే 14కోట్ల రూపాయలు ఆస్తులు టిటిడికి గిఫ్ట్‌డీడ్‌గా ఇవ్వడమేమిటనే మతలబే దాగివుందనేది కూడా వెలుగుచెత్తిన విమర్శలు. అయితే ఇటీవల నిందితుడు రవికుమార్ చోరీకి సంబంధించి, చేసిన పెద్ద తప్పిదంపై మహాపాపంగా అభివర్ణించాడు. అంతేగాక ఈ వ్యవహారంలో ఎవరికీ ఎలాంటి పైసా కూడా ఇవ్వలేదని ఆయన వీడియోరూపంలో వెల్లడించాడు. తొలిసారి దొంగతనం చేశానంటూ కూడా పేర్కొనడం విశేషం. మరీ ఇప్పటికే ఈ చోరీ కేసు వ్యవహారంలోమాజీ టిటిడి ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఇఒఎవి ధర్మారెడ్డి, మాజీ సివిఎస్‌ఒ నరసింహ కిశోర్, మాజీ విజిఒ గిరిధర్, ఏవిఎస్‌ఒలను పూర్తి వివరాలతో లోతుగా విచారణ చేపట్టి రికార్డు చేశారు. ఈ నివేదికలు ఇప్పటికే హైకోర్టుకు అందజేశారు. మరీ నేడు ఎలాంటి తీర్పు,ఆదేశాలు న్యాయస్థానం వెలువడిస్తుం దనేది మాత్రం టిటిడిలో ఉత్కంఠగా మారింది. కాగా ఇప్పటికే ఈకేసులో సమగ్రంగా నవంబర్ 6వతేదీ నుండి 26రోజులపాటు సిఐడి డిజి రవిశంకర్అయ్యన్నార్ మరికొందరు అధికారుల బృందం అన్ని కోణాల్లో 40మందివరకు సాక్షులను, అధికారులను, మాజీ ఛైర్మన్లను, ఫిర్యాదిదారులను,నిందితుడ్ని పలు కోణాల్లో విచారణ చేసి రాబట్టిన వివరాలను రికార్డుచేసి 156పేజీల నివేదికలను ఈనెల 2వతేదీ న్యాయమూర్తి ముందు ఉంచిన విషయం విదితమే. పలువురినివిచారణ చేసింది. భక్తులు కానుకలను సమర్పించి లెక్కించే పరకామణిభవనం నుండి అమెరికన్ డాలర్లు చోరీ కేసులో లోక్‌అదాలత్‌తో రాజీ కుదుర్చు కోవడం చిన్నవిషయమేమీ కాదని హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది.

# తిరుమల సమాచారం

## భక్తుల అభిప్రాయాలకు గౌరవం

### - క్యూఆర్‌కోడ్‌తో మొబైల్‌స్కాన్ చేసి చెప్పొచ్చు



**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** రోజూ లక్షమందివరకు వస్తున్న భక్తులకు సేవలను మరింత మెరుగుపరచడానికి ఉద్దేశించి విలువైన అభిప్రాయాలను భక్తుల నుండే టిటిడి సేకరిస్తోంది. వివిధ రకాల అభిప్రాయసేకరణ సర్వేలను టిటిడి ప్రారంభించింది. శ్రీవారిసేవకులు ఆలయం ముందు, ఆలయంపరిసరాల్లో, అన్నప్రసాదం కాంప్లెక్స్,లడ్డూకాంప్లెక్స్, సిఆర్ఒ తదితర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరించి మరింత మెరుగైనసేవలందించేందుకు సిఎం చంద్రబాబునాయుడు పిలుపుమేరకు టిటిడి ఐవిఆర్ఎస్,వాట్సాప్,శ్రీవారిసేవకులద్వారా భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరిస్తోంది. టిటిడి సాంకేతికంగా నిఘా పెట్టింది. తిరుమలలో వసతి సౌకర్యం ఎలా ఉంది...స్వామివారి దర్శనం బాగా జరిగిందా అనే ప్రశ్నలు శ్రీవారిసేవకులు భక్తులను అడిగి వారినుండి అభిప్రాయం సేకరిస్తున్నారు. ఈ ఫీడ్‌బ్యాక్‌ను టిటిడి ఐటి విభాగానికి చేరవేస్తే ఏదేని తీవ్ర సమస్యలు ఉంటే అక్కడ నుండి అధికారులకు అందుతుంది. క్షేత్రస్థాయిలో ఇఒ,అదనపు ఇఒ చేపట్టాల్సిన మార్పులు, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కార్యాచరణ అమలుచేస్తారు. కొండకు చేరుకున్న భక్తులు తొలుత వసతి కోసం, ఆ తరువాత స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిరీక్షించే సమయంలో ఎదురయ్యే సమస్యలు, సౌలభ్యంగా ఉన్న సేవలు విధానం ప్రశ్నల రూపంలో శ్రీవారిసేవకులకు తెలియజేసే వీలుకలిగింది. లడ్డూప్రసాదాల నాణ్యత,రుచి, తరిగొండవెంగమాంబ అన్నప్రసాదంలో అన్నప్రసాదాలు వడ్డన, ఇంకా మార్పులు తదితర అంశాలపై సూచనలు,సలహాలు తీసుకుంటూన్నారు. భక్తులు కూడా నిర్మోహమాటంగా తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కలిగింది. ఐవిఆర్ఎస్, వాట్సాప్, ఈ సర్వే ,శ్రీవారిసేవకులద్వారా అభిప్రాయ సేకరణ తీసుకోవడమేగాక 17అంశాలపై భక్తులు తమ అభిప్రాయాలు చెప్పడానికి వీలుగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ కోసం ఓ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కోడ్‌యాప్‌ను తిరుమలకొండపై ప్రధాన కూడళ్ళలో, వసతికల్పన విచారణ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేశారు. భక్తులు ఈ విధానంలో అభిప్రాయాలు, ఫిర్యాదులు,సలహాలు ఇస్తే టిటిడి ఉద్యోగులు, అధికారుల్లో బాధ్యతను పెంపొందించే విధంగా మారింది. ఇలా ప్రతిరోజూ తిరుమలకు వచ్చిన భక్తుల ద్వారా అభిప్రాయాలు తీసుకుని ఏ విభాగంలోనైనా లోటుపాట్లు,మార్పులు చేపట్టే విషయంలో చర్యలు తీసుకునే వెసలూబాటు కలిగింది.

## విద్యుత్ సమస్యపై రైతుల ఆగ్రహం

### కర్నూలు, గుంటూరు జాతీయ రహదారిపై నిరసన

**ఆత్మకూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కరివేన గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యలు తీవ్రరూపం దాల్చాయి.రైతులకు విద్యుత్‌ను సమయానికి ఇవ్వకపోవడంతో పాటు తరచూ నిలిపివేయడం రైతులను, గ్రామస్తులను తీవ్రస్థాయిలో ఆందోళనకు గురిచేసింది. నేషనల్ హైవే ఎన్‌హెచ్ 340ది పై మంగళవారం గ్రామస్తులు రైతులతో కలిసి నేషనల్ హైవే రోడ్డుపై బైఠాయిస్తూ వాహనాలను నిలిపివేసి నిరసన తెలిపారు. నేషనల్ హైవేపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.రైతులు మాట్లాడుతూ విద్యుత్ సమస్యల గురించి తెలుసుకునేందుకు ఎప్పుడైనా కార్యాలయానికి వెళితే సిబ్బంది అందుబాటులో లేకపోవడం సమస్యను ఎవరూ పట్టించుకోకపోవడం తమకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటల సాగుకు విద్యుత్ కీలకమైందని ఇలా అనిశ్చితంగా విద్యుత్ నిలిపివేయడం వల్ల నష్టాలు ఎదురవుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల ఆకస్మిక నిరసనతో హైవేపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గ్రామంలో సిబ్బంది అందుబాటును నిర్ధారించాలని రైతులు డిమాండ్ చేస్తూ నిరసన తెలుపుతున్న విషయాన్ని ఆత్మకూరు అర్బన్ సీఐ రాము వెంటనే అక్కడికి చేరుకొని విద్యుత్ శాఖ అధికారులతో సీఐ తమ చరవాణి ద్వారా రైతుల ముందు మాట్లాడడంతో సమస్య సర్దుమనిగింది గ్రామ రైతులు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నిరసన చేపట్టడం దాదాపు గంటసేపు భారీ ట్రాఫిక్ జామ్ తో విద్యార్థినీలు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డుపైనే సమయం కోసం ఎదురుచూస్తూ అక్కడే నిలిచిపోయారు సిఐ రాము జోక్యంతో వెంటనే ట్రాఫిక్ జామ్ నియంత్రణ చేసి ఉద్యోగులకు విద్యార్థులకు రైతులకు ఊరట కల్పించారు ఏవైనా సమస్యలు ఉంటే రైతులు ప్రజలు ఆ సంబంధించిన కార్యాలయాల వద్ద అధికారులకు వినతి పత్రం అందించే విధంగా ప్రజలు ముందుండాలని సిఐ రాము తెలిపారు.

## భూ వివాద రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

### రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్



**సచివాలయం,డిసెంబర్ 09,ప్రభాతవార్త :** ఎటువంటి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ,స్టాంపులు,రిజిస్ట్రేషన్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని ప్రచార విభాగంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రెవెన్యూశాఖపై సమీక్షా సమావేశం జరిగిందని,ఈ సమీక్షలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.కృత్రిమ మేధ సహకారంతో రెవెన్యూశాఖలో జీరో ఎర్రర్ ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు.ఏడాదిన్నర కాలంలో 7,600గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశామన్నారు.రీ సర్వే 2.0ను 2027జనవరి నాటికి పూర్తిచేయాలని నిర్ణయించామన్నారు.గతంలో ఆటో మ్యూటేషన్ లో చాలా ఇబ్బందులు తలెత్తేవని కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో 1.74లక్షల ఆటో మ్యూటేషన్ నమోదైనట్లు తెలిపారు.భూమి రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆన్‌లైన్‌లో ఆటోమ్యూటేషన్ జరిగి ఆయా డాక్యుమెంట్స్ రిజస్టర్ పోస్టులో సదరు భూ యజమానికి చేరే విధంగా కార్యాచరణ రూపకల్ప చేశామన్నారు. ప్రత్యేకంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలోని 26జిల్లాల్లో ఖాళీగా ఉన్న జేసి పోస్టులను వారం రోజుల్లో భర్తీ చేయనున్నామన్నారు.ఫ్రీహోల్డ్ భూములు రాష్ట్రంలో 36లక్షల ఎకరాలు ఉండాలని,అయితే నేడు లెక్కలోకి వస్తుంది కేవం 11లక్షల ఎకరాలు మాత్రమే అని అన్నారు.కుల ధృవీకరణ పత్రాలు ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నామన్నారు.2.77కోట్ల కులధృవీకరణ పత్రాలు ఇప్పటి వరకు జారీ చేయడం జరిగిందన్నారు.పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 86శాతం పరిష్కరించామని,మిగిలిన 14శాతం త్వరలో పరిష్కరిస్తామన్నారు.ప్రతి గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తున్నామన్నారు.ఈనాం భూముల పరిష్కారానికి రెవెన్యూ,ఎండోమెంట్ శాఖలు సమన్వయంతో పనిచేసి 45రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని ఆదేశించామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.భూ యజమానులందరూ జాయింట్ ఎల్పీఎమ్‌లను వెంటనే సబ్ డివిజన్ చేయించుకోవాలని ఆయన కోరారు.రాష్ట్రంలో 2లక్షల జాయింట్ ఎల్పీఎమ్ఎస్‌లు ఉన్నాయని,వారిలో అవగాహన పెంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

## ప్రజలందరూ సంతోషంగాఉండాలి : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రముఖులు కోరుకున్నారు. తిరుమలలో భక్తులకు సౌకర్యాలు బావున్నాయని తెలిపారు. మంగళవారం ఉదయం ఆర్టీసి ఛైర్మన్ కొనకళ్ళ సత్యనారాయణ, ఎంఎల్ఎ రమేశ్‌బాబు, తమిళ నటుడు విక్రమ్‌ప్రభు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సంస్కృత వర్సిటీలో కీచక పర్వంపై మహిళా కమిషన్ సీరియస్

### - తిరుపతి ఎస్పీతో మాట్లాడిన కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

### - ఐసిసి కమిటీ నివేదికపై క్షేత్రస్థాయి పరిశీలనకు కమిషన్ మెంబర్ కు ఆదేశాలు



**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:**భ తిరుపతి సంస్కృత వర్సిటీలో కీచక పర్వం.. విద్యార్థినిపై ఇద్దరు ప్రొఫెసర్ల అఘాయిత్య ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్ గా స్పందించింది. ఈమేరకు కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ఈ విషయం పూర్వాపరాలను తిరుపతి జిల్లా ఎస్పీతో మంగళవారం మాట్లాడి తెలుసుకున్నారు. బీఈడీ చదువుతున్న విద్యార్థినిపై ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగికదాడికి పాల్పడగా, మరో ప్రొఫెసర్ ఆ దృశ్యాలను వీడియో తీసి వేధించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దాడిలో బాధితురాలు గర్భం దాల్చడంతో విషయం బయటపడింది.వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణకుమార్ కొంతకాలంగా మొదటి సంవత్సరం విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడుతూ ఏకాంతంగా ఉన్న దృశ్యాలను మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్‌రెడ్డి తన ఫోన్‌లో చిత్రీకరించారని.. అనంతరం ఆ వీడియోను చూపించి, బాధితురాలిని బ్లాక్‌మెయిల్ చేస్తూ లైంగికంగా వేధించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు వెలుగులోకొచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ కేసు ప్రాథమిక దర్యాప్తు వివరాలపై ఇప్పటికే తిరుపతి జిల్లా ఐసీడీఎస్ అధికారులకు ఆదేశాలిచ్చారు. తాజాగా ఆమె ఎస్పీతో మాట్లాడి ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి నేరానికి పాల్పడిన కీచకులపై కఠిన చర్యలు చేపట్టాలని.. కేసులో ఉన్న వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించారు. బాధితురాలు పది రోజుల క్రితమే వర్సిటీ వీసీ కృష్ణమూర్తికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందించడంపై చేపట్టిన చర్యలను, వర్సిటీలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ) పై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక పంపాలని మహిళా కమిషన్ సభ్యురాలు రుకియాబేగంకు చైర్ పర్సన్ రాయపాటి శైలజ ఆదేశాలిచ్చారు.

## విద్యార్థిని లైంగిక వేధింపుల కేసులో బాధితురాలిని విచారణ చేసిన పోలీసులు

**తిరుపతి,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఆచార్య లక్ష్మణ్‌కుమార్ మొదటి సంవత్సరం విద్యార్థినిపై పలుమార్లు లైంగికంగా వేధించినట్లు తిరుపతి పోలీసులు వివరాలు సేకరించారు. విద్యార్థినిపై ప్రొఫెసర్ లైంగిక వేధింపులతో మరో ప్రొఫెసర్ శేఖర్‌రెడ్డివద్ద ఆధారాలు ఉన్నాయని లైంగికంగా వేధించడంతో విద్యార్థిని ఒడిశాకు వెళ్ళిపోయిన విషయం విదితమే. ఆలస్యంగావెలుగుచూసిన ఈ ఘటనతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి ఈ ఘటనపై వెస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాష్ట్రప్రభుత్వం కూడా తీవ్రంగా పరిగణించడంతో హోంమంత్రి అనిత ఆరా తీశారు.తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం నేతృత్వంలో ఇద్దరు మహిళ ఎస్ఐలున్న ఓ బృందాన్ని ఒడిశాకు పంపి జార్ఖ్‌పూర్‌లోని బాధిత విద్యార్థిని కలిశారు. మంగళవారం విద్యార్థినితో మాట్లాడిన పోలీసులకు షాక్‌తగిలేలా ఆశ్చర్యం కలిగించే విషయాలు వెల్లడించిందని తెలిసింది. యువతి నుండి పోలీసులు వీడియో స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. వాంగ్మూలంలో కీలక విషయాలు వెల్లడించిన బాధితురాలు. ఆచార్య లక్ష్మణ్‌కుమార్ పలు మార్లు లైంగికంగా వేధించినట్లు విద్యార్థిని వెల్లడించింది. ఆచార్య శేఖర్‌రెడ్డివద్ద ఇద్దరి వీడియో ఉందని మరింతగా లైంగికంగా వేధించాడని బాధితురాలు తెలిపింది.అయితే ప్రొఫెసర్ శేఖర్‌రెడ్డి తనతో ఎప్పుడూ మాట్లాడ లేదని విద్యార్థిని పోలీసులకు వాంగ్మూలం ఇచ్చిందని తెలిసింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా తిరుపతిలో పోలీసులు ఆ ఇద్దరు ప్రొఫెసర్లను అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వం సీరియస్ కావడంతో పోలీసులు తీవ్రంగా స్పందించారు.

## డిసిఎం పవన్‌కల్యాణ్‌పై మార్ఫింగ్ ఫోటోలు

### - వైసిపి పై జనసేననేతల ఫిర్యాదు

**తిరుపతి,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** దేశరాజకీయాల్లో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయనపై వైసిపి పేటిఎం బ్యాచ్ ఫోటోలు మార్ఫింగ్ చేసి వైరల్‌చేయడాన్ని జనసేనపార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హుందాతనంతో రాజకీయాలు చేస్తున్న పవన్‌కళ్యాణ్‌పై వైసిపి పేటిఎం బ్యాచ్ ఆర్థిక నేరస్థుడు జగన్ డిసిఎం పవన్ మొక్కినట్లు ఫోటోలు వైరల్‌చేయడం దారుణమన్నారు. అయితే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం తిరుపతి ఏఎస్పీ రవిమనోహరచారికి కిరణ్‌రాయల్ బృందంఫిర్యాదుచేసింది. మేము మార్ఫింగ్ ఫోటోలు పోస్ట్‌చేయడం మొదలెడితే కొన్ని కాపురాలు కూలిపోతాయని కిరణ్ హెచ్చరించారు. ఇష్టానుసారంగా పోస్టులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. వైసిపి సోషల్‌మీడియా హద్దుదాటుతోందని తెలిపారు.


**MUNICIPAL ADMINISTRATION DEPARTMENT**
**NANDIKOTKUR MUNICIPALITY**
Nandikotkur Municipality, Old Bus stand, Nandikotkur,
Telephone No. 08513-280312., e-mail id: mc.nandikotkur@cdma.gov.in

**E-PROCUREMENT NOTICE**

E-Tender:
Tender Notification No.
1 Tender Notice No. 05/15th F.C/UPHC/Engg/NDKTR/2025. Dt: 09/12/2025 of Nandikotkur Municipality (2nd Call). **Name of the grant:** 15th F.C. **No. of works:** 01 No. of Work (2nd Call). **Tender Document download Start Date:** Date 10.12.2025 Time:11:00 A.M. **Tender Document download end date and time:** Date 29.12.2025 Time: 3:00 P.M. **Last date and time of receipt of Bids :** Date: 29.12.2025 Time: 4:00 P.M. **Date & Time for opening of Technical Bid :** Date: 29.12.2025 Time: 5:00 P.M. E-Tender Website: https://tender.apeprocurement.gov.in. E-Mail ID for Clarifications/Communication: mc.nandikotkur@cdma.gov.in. **Note:** Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No separate press notification shall be issued. **Contact:** No's: 8333903567, 8333903565. Further details can be seen @e-procurement market place at **www.apeprocurement.gov.in**.

**Sd/-(S.Baby), Commissioner Nandikotkur Municipality.**

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Rayapudi, Amaravati-522 237, Andhra Pradesh State.

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

APCRDA invites tenders for the following works.

| S.No | NIT Number | Name of the Work |
| --- | --- | --- |
| 1 | 33/MAU61-USI0HB (HEEW)/10/ 2025-HB/2ndCall Dt:09.12.2025 | "Providing Technical Services for carrying out the Operation & Maintenance of Electrical Sub Station (ESS), HT/LT Panels, Associated equipment, DG Sets, Water Treatment Plant (WTP) & Sewerage Treatment Plant (STP) for period of 24 months for AP High Court buildings at Nelapadu, Amaravati" – **Estimated Amount: Rs.62,20,000/-** |
| 2 | MAU61-ADMN0SD (VI)/39/2025-IFR1 Dt:09.12.2025 | "Providing approach road with Granular material (GSB) to CITD, L&T, HPCL, BPCL, GAIL Sites at Nidamarru Village in Amaravathi Capital City - **Estimate Cost Rs. 62.00 Lakhs** |

The bids can be downloaded on AP e-procurement portal from **11.12.2025 to 18.12.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bids **18.12.2025 up to 15.00 Hrs,** Technical bid opening **18.12.2025 @ 16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

Sd/- Commissioner, APCRDA, Amaravati

**VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY**

**'e' Procurement Tender Notice**

VMRDA, Visakhapatnam invites the following tender on "e" Procurement Platform for 2 No. of work with a total ECV of **Rs.146.54** Lakhs with last date **22-12-2025.**
For further details logon **to www.apeprocurement.gov.in**

**Sd/-Metropolitan Commissioner, VMRDA**


## కల్తీనెయ్యిపై బోర్డుకు చెప్పినా వినిపించుకోలేదు!


### - కొనుగోళ్ల కమిటీ నిర్ణయంతోనే నిరంతరంగా సరఫరా

**తిరుపతి,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యిసరఫరా జరుగుతోందని గతంలోనే టిటిడి బోర్డు పెద్దలకు, కొనుగోళ్ళకమిటీకి తెలిపినా పట్టించుకోలేదని, నిరంతరంగా సరఫరా చేశారని మాజీ జిఎం సుబ్రమణ్యం, కాంట్రాక్టర్ అజయ్‌సుగంధ వాంగ్మూలం ఇచ్చినట్లు తెలిసింది. కల్తీనెయ్యిపై మైసర్ ల్యాబ్‌నివేదికలు అందినా బోర్డు పెద్దగా స్పందించలేదనేది సమాచారం ఇవ్వడం సిట్ అధికారులను విస్మయానికి గురిచేసింది. కల్తీనెయ్యి గురించి గత మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డివరకే పరిమితం చేశారనేది ఇప్పుడు కస్టడీలో నిందితులు వెల్లడించడం విశేషం. 2022లోనే నెయ్యిసరఫరా చేసిన బోలేబాబాడెయిరీ, ఆర్గానిక్ డెయిరీ,ప్రీమియర్ అగ్రిఫుడ్స్ డెయిరీల నెయ్యిశాంపిల్స్ ల్యాబ్‌కు పంపినా కల్తీనెయ్యి ఆగలేదని సమాచారం ఇవ్వడం సంచలనంగా మారింది. అజయ్‌కుమార్‌సుగంధ్ కల్తీనెయ్యిపై తనకేమీ తెలియదనే సమాచారం ఇచ్చారనేది తెలిసింది. మరీ మాజీ జిఎం సుబ్రమణ్యం మాత్రం మొత్తంవిషయాలు బోర్డుకు తెలుసని, అధికారులు కేవలం నిమిత్తమాత్రులమేననేది వెల్లడించినట్లు సమాచారం. మరీ ఈ ఇద్దరు నిందితులు కస్టడీ విచారణ అనంతరం సాయంత్రం ఈస్టుపోలీస్‌స్టేషన్‌కు తరలించారు. 12వతేదీ వరకు వీరి విచారణ చేసిన తరువాత మళ్ళీ మాజీలను పిలిచి అరెస్ట్‌చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్లు చర్చ మొదలైంది. మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఏ చిన్నఅప్పన్నను కస్టడీలో విచారణ చేసి కీలక విషయాలు రాబట్టిన విషయం విదితమే.

## ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్ - కారు స్వాధీనం

**తిరుపతి,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం నుండి అక్రమంగా ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న కారును అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. కారులో ఇద్దరు స్మగర్లను అరెస్ట్‌చేసి ఎనిమిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ చీఫ్ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. అందిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అదనపు ఎస్పీ జె.కులశేఖర్ పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ డిఎస్పీ ఎండి షరీఫ్ ,ఆర్ఐ సాయిగిరధర్,సిబ్బందిమామండూరు వద్ద తనిఖీల్లో అక్రమరవాణ బయటపడింది. ఇద్దరు స్మగ్లర్లను అరెస్ట్‌చేసినట్లు డిఎస్పీ తెలిపారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావుకు పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆహ్వానం



**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యాన వచ్చే ఏడాది జనవరి 3 నుంచి 5వ తేదీ వరకూ నిర్వహించే ప్రపంచ తెలుగు మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావును పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆహ్వానించారు. విజయవాడలోని సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో వి శ్రీనివాసరావును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మాతృభాష, తెలుగు సంస్కృతి.ఆచారాలు,తెలుగు ప్రజల సంఘటిత జీవనం తదితరంశాలు కీలకం మూడు రోజుల పాటు ప్రపంచ మహాసభలో ప్రస్తావించడం జరుగుతుందని వివరించారు.తెలుగునెలపై జరిగిన చారిత్రక ఘట్టాలు,ఉద్యమాలు ఇతరంశాలను సభలో చర్చించడం జరుగుతుందన్నారు.సమకాలీనంశాలపై కవిత్వం,గేయం,గజల్ తదితర ప్రక్రియల్లో కవులు,రచయితలు భావవ్యక్తికరణ చేస్తారని తెలిపారు. గుంటూరులోని అమరావతి శ్రీ సత్యసాయి స్పిర్చువల్ సిటీ ప్రాంగణంలోజరిగే కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరు కావాలని కోరారు.

## భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పనిసరి

### - గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి - జిల్లాలోని పలు స్టేషన్లను తనిఖీ చేసిన ఐజి



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** నగరంలోని వేదాయపాలెం, నెల్లూరు రూరల్‌తో పాటు పొదలకూరు రాపూరు పోలీసు స్టేషన్‌లను గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా యస్.పి. అజిత వేజెండ్లతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్‌ల మ్యాప్‌లను పరిశీలిస్తూ, స్టేషన్స్ పరిధిలో ఉన్న పరిస్థితులు, నేర ప్రాంతాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసులు, క్రైమ్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో స్వయంగా ఐజి మాట్లాడి, వారి సమస్యను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా పలకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్, ల్యాండ్ గ్రాబర్స్ పై నిరంతరం నిఘా ఉంచాలని, వారి కదలికలపై ఇంటెలిజెన్స్ సేకరించి, లా అండ్ ఆర్డర్‌కు హాని కలిగించే ప్రయత్నాలు ఉంటే వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజా సేవించే వారు, అమ్మే వారిపై కఠినంగా కేసులు నమోదు చేసి నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్మూలించాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్లాక్ స్పాట్‌లను గురించి, రోడ్డు భద్రత నియమాల గురించి వాహనదారులతో పాటు పట్టణ, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.


**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ
అంధేరి-ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093

NIWAS HOUSING FINANCE

**స్వాధీనతా ప్రకటన (నిబంధన 8(1) మరియు (2))**

ఇదిలా ఉండగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (చట్టం) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ఋణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
ఋణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు NHFPL అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతి ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి ఋణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా ఋణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో NHFPL వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు అపై ఇతర చార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| ఋణ ఖాతా నంబరు | ఋణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
| --- | --- | --- | --- | --- |
| LNVIZLAP-03220023129 | 1. లక్ష్మణరావు బంగారి (ఋణగ్రహీత) 2. బంగారి మల్లేశ్వరి (సహ-ఋణగ్రహీత) | రూ.9,70,582/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై వేల ఐదు వందల ఎనభై రెండు మాత్రమే) తేది: 15-సెప్టెంబర్-2025 | 05-12-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి వున్నది : నర్సీపట్నం మండలం మరియు సబ్‌రిజిస్ట్రేషన్, చెట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో చెట్టుపల్లి గ్రామం యొక్క పాత సర్వే నం. 528-2 లో కవర్ చేయబడి ఉన్న 341చ.అ. RCC స్లాబ్ ఇల్లు, విద్యుత్ సర్వీస్ నం. 00921, అసెస్‌మెంట్ నం. 408, ఇం.నం: 3-8తో సహా 130.88చ.గ. లేదా 109.946చ.మీ. యొక్క విస్తీర్ణం కొలత ఖాళీ స్థలం. కలిగివున్న ఆస్తి యొక్క మొత్తం ఆదంతా.ఈ క్రింది సరిహద్దులు: తూర్పు : బలుసుల సూరరాజుకు చెందిన ఇల్లు. దక్షిణం : రోడ్. పడమర : కాశీపద ప్రసాద్‌కు చెందిన ఇల్లు. ఉత్తరం : ఈ మురువర్తి సుబ్బారావుకు చెందిన ఇల్లు. కొలతలు: తూర్పువింగ్: 38అ. లేదా 11.590 మీ. దక్షిణం వింగ్: 31అ. లేదా 9.455మీ. పడమర వింగ్: 38అ లేదా 11.590మీ. ఉత్తరం వింగ్: 31అ. లేదా 9.455మీ.

ప్రదేశం : చెట్టుపల్లి, ఆంధ్రప్రదేశ్
తేదీ : 10.12.2025

సం/- అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

స్నేహం నిదానంగా వికసిస్తుంది. నెమ్మదిగా వర్ధిల్లుతుంది. ఒకరినొకరు అర్థం చేసుకోవడం వల్ల త్యాగం చేసుకోవడం వల్ల విస్తరిస్తుంది.

-సిసిరో

# కీచకులను అణచలేమా?

భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటుంటాం. కానీ సమాజంలో పూజనీయులైన మహిళల రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మహిళా రక్షణ విషయంలో ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు నివారించేందుకు పటిష్టమైన, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పాలక పెద్దలు చెప్తూనే ఉంటారు. మరొకపక్క మహిళా సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి పథకాల మీద పథకాలు ప్రవేశపెడుతున్నట్లు ప్రచారం పెద్దఎత్తునే జరుగుతున్నది. ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం అని కాదు ఎవరు అధికారంలో ఉన్నా ఈ కార్యక్రమాలుజరుగుతూనే ఉన్నాయి. కానీ ఆచరణకు వచ్చేసరికి అవి అంతగా అమలుకు నోచుకోవడం లేదేమోననిపిస్తున్నది. చట్టసభల్లో మహిళా బిల్లు ఏనాడో అటకెక్కించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో ఆ చట్టం తమను ఏమీ చేయలేదనే దీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగేకొద్దీ విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యత, సంస్కారం మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. తాజాగా నిన్న సోమవారం పట్టపగలు ఒక ప్రేమోన్మాది పిచ్చెక్కినట్లు యువతి ఇంటికే వెళ్లి తల్లిదండ్రులు చూస్తుండగానే కత్తితో గొంతు కోసి హత్యచేశాడు. సికింద్రాబాద్ నడిబొడ్డులోని వారాసిగూడ పోలీసుస్టేషన్ పరిధిలో బతుకు తెరువు కోసం నగరానికి వచ్చి జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఒక యువతిని వారి దూరపు బంధువుగా చెప్పుకుంటున్న యువకుడు తనను పెళ్లి చేసుకోవాలని బలవంత పెట్టాడు. అయితే ముందుగా ఆమె నిరాకరించకపోయినా ఆ తర్వాత అతని ప్రవర్తన, అలవాట్లను తెలుసుకొని పెళ్లికితిరస్కరించింది. దీంతో కక్షపూనిన ఆ యువకుడు సోమవారం ఉదయం ఇంటికి వచ్చి ఆ యువతిపై దాడి చేశాడు. ఆ సమయంలో యువతి తల్లిదండ్రులు, మరో చెల్లి కూడా అక్కడే ఉంది. తనతోపాటు తెచ్చుకున్న కత్తితో గొంతుకోసి, అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో ఆ తల్లిదండ్రులు కళ్లముందు జరిగిన ఆ సంఘటనతో నిశ్చేష్టులైపోయారు. కళ్లముందే బిడ్డను చంపడంతో కన్నీరు మున్నీరయ్యారు. ఇక నిర్మల్‌లో ఒక టీస్టాల్ నడుపుకుంటున్న మహిళలపై ఒక కిరాతకుడు దారుణంగా కత్తితో పొడిచి చంపాడు. సోమవారం ఉదయం అందరు చూ స్తుండగానే కత్తితో టీస్టాల్ వద్దకు వచ్చి ఆమెను నేరుగా విచక్షణారహితంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ఆ మహిళ కుప్పకూలిపోగా అక్కడున్న స్థానికులు భయంతో పారిపోయారు. అయితే యువతి చనిపోయే వరకు ఆ రాక్షసుడు అక్కడే కూర్చొని అదే టీస్టాల్‌లో టీ తాగుతూ కాలం గడిపాడు. పోలీసులు వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. పోలీసులన్నా, చట్టాలన్నా భయం సన్న గిల్లిపోతున్నది. ఇక అత్యాచారాల గురించి చెప్పక్కర్లేదు. మొన్న తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయంలో ఒక విద్యార్థినిపై అత్యాచారం జరిగిన సంఘటన విస్తుపోయేలా చేస్తున్నది. అందులో కొందరు అధ్యాపకుల పాత్ర ఉందనే ఆరోపణలు వచ్చాయి. అయితే ఆ యువతి తనకు జరిగిన దారుణాన్ని గూర్చి ఫిర్యాదు చేసిమౌనంగా తన రాష్ట్రానికి వెళ్లిపోయింది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికిపోవడంతో స్పందించి దర్యాప్తునకు ఆదేశించారు. ఆ జిల్లా ఎస్పీని ప్రత్యేకంగా ఈ కేసు దర్యాప్తులో శ్రద్ధ తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రత్యేక టీమ్‌లను ఆ యువతి స్వరాష్ట్రానికి పంపి వివరాలు సేక రిస్తున్నట్లు పోలీసు ఉన్నతవర్గాలు చెబుతున్నాయి. మరొక పక్క ఆ రాష్ట్ర హోంమంత్రి దీనిపై మాట్లాడుతూఎలాంటి పరిస్థితుల్లోనూ అందుకు కారకులైన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అధికారులు, పాలకులు స్పందించడం, ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైపోతున్నది. అందుకే కేసులన్నా, చట్టాలన్నా నేరస్తుల్లో భయం, గౌరవం క్రమేణా సన్నగిల్లుతున్నాయి. ఇలాఎందరో మహిళలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. బయటకు చెప్పుకోలేక అటు పోలీసు స్టేషన్ గడప ఎక్కలేక తమలో తాము కృంగిపోతూ ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. తాము పోతే పిల్లలకు దిక్కు ఉండరనే భయాందోళనతో పిల్లలను కూడా చంపి ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. దీనికితోడు కుల, మత, వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరొకపక్క మూర్తీభవించిన మూఢనమ్మకాలు, కుల వ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ కన్న తల్లిదండ్రులు హత్యలకు పాల్పడుతున్నారు. తమ ప్రేమ వివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నయువతీ యువకులు ఎందరో ఉన్నారు. ఇక ఇలా ప్రేమవివాహం పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. అత్యాచారాలు, బలత్కారాలు, వెంటపడి వేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. అలాని పాలకులు ఏం చేయడంలేదని చెప్పడం లేదు. నిర్భయ చట్టంతో వీటిని కొంతవరకైనా నియంత్రించవచ్చని ఆశించారు. కానీ అది నిరాశే అయింది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలుచేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణ శుద్ధిగా ప్రయత్నించాలి. శిక్షల నుంచి తప్పించుకోలేమనే భయం నేరస్తుల్లో కలిగించాలి. అప్పుడే ఈ పశుప్రవృత్తికి కొంతవరకైనా పగ్గాలు వేయగలుగుతారు.

తనకు నచ్చిన పనిని పెద్ద మూర్ఖుడు కూడా చేయగలడు. కానీ ప్రతి పనిని తమ అభిరుచికి అనుగుణంగా మలచుకొని చేయగలిగేవారు వివేకవంతులు.



స్వామి వివేకానంద

జీవితంలో విజయం సాధించాలి అనుకుంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.



తిరుక్కురళ్

# ప్రజావాక్కు



## హెచ్చరిక గంట

భారతదేశంలోఅత్యంత పెద్దప్రైవేట్ విమానయాన సంస్థగా ఎదిగిన ఇండిగో ఇటీవల ఎదుర్కొంటున్న సంక్షోభం దేశ విమానయాన రంగానికే ఒక హెచ్చరిక గంటగా మారింది. ప్రయాణికుల సంఖ్యపెరుగుతున్న దశలో ఈ సంస్థలో ఏర్పడిన అంతర్గత సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు, సిబ్బంది కొరత, విమానాల నిర్వహణలో జాప్యం వంటి అంశాలు కలిసిఅనేకసేవలపై ప్రభావం చూపుతున్నాయి. ఇటీవలి వారాల్లో అనేక విమానాలు ఆలస్యంగా నడవడం, కొన్నిరద్దుకావడం, ప్రయాణికులుగంటల తరబడి విమానాశ్రయాల్లో ఇరుక్కుపోవడం వంటి ఘటనలు సంభవించాయి. ఇలాంటి పరిస్థితులు ప్రయాణికుల్లో ఆగ్రహాన్ని, అనిశ్చితిని పెంచుతున్నాయి. ముఖ్యంగా పండుగ సీజన్ నేపథ్యంలో ఈ జాప్యాలు మరింత ఇబ్బందులు సృష్టించాయి. ప్రయాణికుల హక్కులను రక్షించేందుకు డీజీసీఏ జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితివచ్చింది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఎన్నికల ఫ్రాడ్

సంక్షేమం అభివృద్ధితో భారత్ వికసిస్తోందని ప్రజలందరు సంతోషపడుతూ సంబరాలు చేసుకుంటున్నారని దేశంలో సమస్యలేవీ లేకుండా చేసామని ఈ కారణంతోనే కేంద్రంలోను అత్యధిక రాష్ట్రాలలోను తమపార్టీ ఎన్నికల్లో గెలుస్తూ అధికారంలోకి వస్తోందని బిజెపి నాయకులు తరచు చెబుతుంటారు. ఆమాటేనిజమైతే అభివృద్ధి, సంక్షేమం, రెండుకళ్లుగా భావించి తమ పాలనలో ఉన్న రాష్ట్రాలను అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా చేసి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించినప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులు ఎలా ఓడిపోయారు.

- శాస్త్రి, హైదరాబాద్

## చట్టాల్లో రాజకీయ జోక్యం

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలు రాజకీయజోక్యం. అధికారుల జోక్యం వలన నిర్లక్ష్యానికి గురి అవుతున్నాయి. ఎస్సీ ఎస్టీల భూములు, వికలాంగుల భూములు ఆక్రమించిన వారిపై దాడులు, దౌర్జన్యాలు చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద కేసు నమోదు చేయాలి. ఎస్సీ ఎస్టీల, వికలాంగులైనవారి దరఖాస్తుదారులకు న్యాయం జరగడం లేదు. క్షేత్రస్థాయిలో భూములవద్దకు వెళ్లి విచా

## ప్రజల్లో అవగాహన అవసరం

భారతదేశంలో ఇటీవలి సంవత్సరాలలో బస్సు ప్రమాదాలు గణనీయంగాపెరుగుతున్నాయి. ప్రజలరవాణా అవసరాల కోసం బస్సు ప్రయాణాలు పెరగడంవలన రహదారులపై వాహనాల సంఖ్య అధికమవుతోంది. అయితే, సరైన రహదారి ప్రమాణాలు లోపించడం, డ్రైవర్లలోఅవగాహనకొరవడటం, బస్సు నిర్వహణ లోపాలు వంటి కారణాల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అతివేగం, డ్రైవర్ల అలసట, మోతాదు మించిన ప్రయాణికుల రద్దీకూడా ఈ ప్రమాదాలకు దోహదపడుతున్నాయి. ప్రతిరోజూ ఎందరో ప్రయాణికులు బస్సు ద్వారా గమ్యస్థానాలకు చేరుకుంటూ, తమ ప్రియమైనవారిని వదిలిపెట్టి ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రభుత్వాలు బస్సు ప్రమాదాల నివారణ కోసం కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. అటు బస్సు కంపెనీలు కూడా సరికొత్త మోడల్ వాహనాలను సురక్షితంగా రవాణా చేసేందుకు ముందుకు వస్తున్నాయి. కానీ, వీటికి అదనంగా ప్రజలలో అవగాహన పెంచాలి.

- డా: సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మన ప్రధానులు ఉన్నారుగా..

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో కొన్ని రోడ్లకు నూతనంగా కొత్త పేర్లు పెడతామని వార్త. అందులో రతన్ టాటా ఆమోద యోగ్యమే. భారత్‌కు సుంకాలు తదితర ఆంక్షలు పెడుతున్న ప్రజాదరణకు దూరమయిన అమెరికా అధ్యక్షుడైన డోనాల్డ్‌ట్రంప్ పేరు పెట్టాలనుకోవడం సమంజసం కాదు. మన దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిన అనేకమంది ఉండగా ఇతర దేశస్తుల పేర్లు పెట్టడం బాగనిపించటం లేదు. భారత పూర్వ అధ్యక్షులైన రాజేంద్రప్రసాద్, సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, నీలం సంజీవరెడ్డి, అబ్దుల్ కలాం ఉన్నారుగా. ప్రస్తుత ప్రధాని, పేరెన్నికగన్న నరేంద్ర మోడీ గారిని కూడా ప్రభుత్వ పట్టికలో తీసుకుంటే బాగుంటుంది.

- ఎస్. విజయ శేషు, కొత్తగూడెం

## సరైన తీర్పు ఇచ్చారు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో బిఆర్‌ఎస్‌కి సత్సంబంధాలు లేవు. తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలో లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న బి.ఆర్.ఎస్ ఉప ఎన్నికలో గెలిచినా ప్రయోజనం ఉండేది కాదు. జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి కూడా నిలిచిపోయి ఉండేది. అందుకే జూబ్లీహిల్స్ ప్రజలు బి.ఆర్.ఎస్‌కి ఓటు వేయకుండా తమ విజ్ఞతను ప్రదర్శించారు.

- మిథునం, హైదరాబాద్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# కర్షకుల కష్టాలు తీరేదెప్పుడు?

**దేశ వ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి. అన్ని రాజకీయ పార్టీలు ఉచిత విద్యుత్ విషయంలో స్పష్టతనివ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీఇవ్వాలి. ప్రతిపక్ష పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి. ఉద్యోగుల కిస్తున్న సదుపాయాలను రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రతకల్పించాలి. మూడెకరాలలోపు వ్యవసాయ భూములుగల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగచేయాలి. వ్యవసాయం నిలదొక్కుకోవడానికి ఎం.ఎస్. స్వామినాథన్ సిఫా ర్సులను,సూచనలను అమలు చేయాలి.మనదేశంలో అనేక పంటలు పండుతున్నాయి. పండించిన పంటలకు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇతరరంగాల మాదిరిగా వ్యవసాయం చేసే రైతులకు స్వేచ్ఛలేదు. ధరలు నిర్ణయించుకునే హక్కులేదు.ఇలాంటి పరిస్థితులు మారాలి. వ్యవసాయం పట్ల మక్కువ చూపే యువతను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

సర్వీసు రంగం భారత దేశస్థూల జాతీయోత్పత్తిలో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నది. సర్వీసు రంగంవాటా భారత దేశ జిడిపిలో 54.9శాతంగా ఉంటే, వ్యవసాయ రంగం వాటా 14.4 శాతంగాను,పారిశ్రామికరంగం వాటా 30.7శాతంగాను ఉంది. అయితే భారతదేశం ఈనాటికీ ప్రధానంగా వ్యవసాయరంగం మీదే ఆధారపడి ఉంది. వ్యవసాయ అదాయం తక్కువగా ఉన్నప్పటికీ వ్యవసాయం మీదే ఈనాటికీ అధిక శాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలోఉంచుకుని ప్రభుత్వాలు భవిష్య అవసరాలు, ఆహార భద్రతను పరిగణలోకి తీసుకుని, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలి. వ్యవసాయ మంటే నష్టాలకు నెలవుగా, అప్పుల కొలిమిలా భావించే పరిస్థితులు పోవాలి. వ్యవసాయరంగంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతీ సంవత్సరం పెరుగుతున్నవ్యవసాయ ఖర్చులు రైతులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఎరువులు, పురుగు మందుల ధరల పెరుగుదలకు అంతం లేకుండా పోయింది. పెట్టుబడులకు,రాబడికి మధ్య హస్తిమశకాంతమంత వ్యత్యాసముంది. తిండి పెట్టే రైతన్న తిండిలేక అలమటిస్తున్నాడు రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలులభించడం లేదు. పండించిన పంటలను అమ్ముకోవడానికి ఎన్నో నిబంధనలు అడ్డొస్తున్నాయి. ఒక్కోసారి కొనే నాథుడే లేక పంటలు కారుచౌకగా అమ్ముకోవడం జరుగుతున్నది. వాతావరణంమీద ఆధారపడి నిరంతరం ఆందోళనతో జీవించే అన్నదాతల కష్టాలను అవగతం చేసుకోవడంలో దాదాపుగా అన్ని ప్రభుత్వాలు విఫలమైనాయి. రైతుల జీవితాలుఅప్పుల కుప్పలుగా మారిపోతున్నాయి. బ్యాంకు అప్పులు, ప్రైవేటు అప్పులు తీర్చలేక రైతులు దిగాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు బయట అప్పులు తెచ్చి వాటిని తీర్చలేక, వత్తిళ్ళు భరించలేక, అవమానాలు సహించలేక పంట చేలో చల్లే పురుగు మందులతో జీవితాలను ముగిస్తున్నారు. రైతులపై అప్పల భారం విపరీతంగా పెరిగిపోయింది. రైతులకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంతా కాదు. అన్నదాతల జీవితాలు విషాదాంతంగా ముగియడానికి కారణమేమిటి? ఇందుకు బాధ్యులెవరు? వ్యవసాయ రంగంపై ఎందుకింత నిర్లక్ష్యం? ఎందుకింత వివక్ష? వ్యవసాయరంగం లేకపోతే పెరుగుతున్న జనాభాకు ఆహారం ఎక్కడ నుంచిలభిస్తుంది? ప్రపంచంలో సంభవించిన ఆర్థిక మాంద్యం ప్రభావం వలన చాలా దేశాల్లో ప్రజలకు తినడానికి తిండిలేక ఆకలి చావులు సంభవిస్తున్నాయి. చమురు ధరలు కూడా వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అరకొరగా ఉపయోగించే యంత్ర పరికరాలు కూడా ఇంధన ధరలు భరించలేక, రైతులకు భారంగా తయారైనాయి. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు చేపట్టాలని, యాంత్రీకరణ ముమ్మరం చేయాలనే సలహాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇవి కేవలం ఉచిత సలహాలు మాత్రమే. ప్రస్తుతం వినియోగిస్తున్న ట్రాక్టర్లు, వరికోత యంత్రాల ఖర్చులకే కుదేలైపోతున్నపరిస్థితుల నేపథ్యంలో రైతులకు వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ తలకు మించిన భారం కాగలదు. దీనిపై విస్తృత మేథోమథనం జరగాలి. ప్రపంచం 2020 సంవత్సరం నుండి ఆర్థికంగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. కోవిడ్ విలయతాండవం ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ఆర్థికంగా అనేక రంగాలు కుదేలైపోయాయి. కరోనా సంక్షోభం నుండి కుదుట పడి ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో రష్యా,ఉక్రెయిన్ల మధ్య సంవత్సరాల తరబడి కొనసా



గుతున్న యుద్ధం ప్రపంచ దేశాలను ఆర్థికంగా అధః పాతాళానికి దిగజార్చింది. ఇరుదేశాల ఆయుధ పోరాటం, సామ్రాజ్యవాదం ప్రపంచ ప్రజల బ్రతుకులను ఛిద్రం చేసింది. భారతదేశానికి చిరకాల మిత్ర దేశమైన రష్యా ఇబ్బడి ముబ్బడిగా చమురును సరఫరా చేయడాన్ని అమెరికా అధ్యక్షుడుడోనాల్డ్ ట్రంప్ జీర్ణించుకోలేక భారత్‌పై ప్రతీకార సుంకాలను పెంచుతూ, రష్యా నుండి చమురు కొనుగోలు చేయవద్దని హెచ్చరిస్తున్నది. ఇటీవల పుతిన్ భారత్ సందర్శన సందర్భంగా ఇరు దేశాల మధ్యగల చిరకాల సుహృద్భావ వాతావరణాన్ని మరింతగా పెంచారు. రష్యా నుండి భారత్‌కు చౌకగాచమురు లభిస్తున్న నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం తక్కువ ధరకు ఇంధనాన్ని విక్రయించి, వ్యవసాయరంగం ఇంధన అవసరాలను తీర్చాలి. ప్రపంచంలోని పలుదేశాలు ఆకలి కేకలతో అలమటిస్తున్నాయి. ప్రపంచ జనాభా ఆకలి తీర్చగల శక్తి కేవలం వ్యవసాయ రంగానికే ఉందన్న వాస్తవాన్ని గ్రహించాలి. వ్యవసాయ రంగం ప్రాధాన్యతను గుర్తించాలి. రైతుల కోసం అనేక పథకాలు ప్రకటించారు. ప్రాథమిక వ్యవసాయసహకార పరపతి సంఘాల్లో వినూత్నమైన మార్పులకు శ్రీకారంచుట్టారు. సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశపెట్టారు. వై.ఎస్.ఆర్ కూడా రైతుల శ్రేయస్సుకు పాటుపడ్డారు. ఉచిత విద్యుత్ అందించారు. కరెంటు కష్టాలతో సతమతమవుతున్న రైతాంగానికి చంద్రబాబు హయాంలోని విభజిత ఆంధ్రప్రదేశ్‌ను కరెంటు కష్టాల నుండి గట్టెక్కించిన మాట వాస్తవం. తెలంగాణ కూడా కరెంటు కష్టాలను కొంతవరకు అధిగమించిన సంగతిని విస్మరించలేం. అయితే రైతాంగ సమస్యలను పూర్తిగా పరిష్కరించడం ఎవరికీ సాధ్యం కాలేదు. వ్యవసాయ రంగమంటే నష్టాలకు,కష్టాలకు నిలయమన్న అభిప్రాయం ప్రబలిపోయింది. పండించే పంటలు చేతికొచ్చే వరకు గ్యారంటీ లేదు. పంటలకు గిట్టుబాటు ధర లేదు. స్వంత భూములున్న రైతులే అప్పుల ఊబిలో కూరుకుపోతున్న నేపథ్యంలో ఇక కౌలు రైతుల పరిస్థితి చెప్పనక్కరలేదు. 'అమ్మబోతే అడవి కొనబోతే కొరివి' అన్న చందంగా తయారైన పరిస్థితుల్లో రైతాంగం ఇక వ్యవసాయం చేసే స్థితిలో లేదు. ఇప్పటికే హలాలను వదిలేసి, పొలాలను అమ్ముకుని నగరాలకు వలస పోయి, ఏదో ఒక వ్యాపారంతో భద్రంగా జీవిస్తున్న వారిని స్ఫూర్తిగా తీసుకుని, కాడెద్దులను వదిలేస్తున్న రైతు కుటుంబాలను చూస్తున్నాం. అనేక ఉపాధి రంగాలు ముందుకు దూసుకు వస్తున్నాయి. అయితే వెన్నెముక లాంటి వ్యవసాయం అంపశయ్య మీద పడితే మిగిలిన రంగాలు మనగలుగునా? ప్రజల క్షుద్బాధను తీర్చే ఆహారం లేకపోతే ఇక మిగిలిన రంగాలు ఆహార సమస్యను తీర్చగలవా? ప్రపంచం సమీప భవిష్యత్తులో ఆహార కొరతను ఎదుర్కొనే అవకాశముంది. యూరప్ దేశాల్లో ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం వలన ఆహార కొరత ఏర్పడింది. ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అయినప్పటికీ భారత్ ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది. భారత్ తలసరి ఆదాయం కొన్ని దేశాలతో పోల్చిచూస్తే చాలాతక్కువనే చెప్పాలి. ఈ పరిస్థితులు మారాలి. ప్రజల తలసరి ఆదాయమే నిజమైన అభివృద్ధికి కొలమానం. వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న వారి బ్రతుకులు బాగుపడాలి. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నా ప్రజలు ఆకలిబాధలు అనుభవిస్తున్నారు. ప్రభుత్వాలిచ్చే సబ్సిడీ ఆహార పదార్థాల కోసం ఎదురు చూస్తున్నారు. పంటలు పండిస్తున్న రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. మార్కెట్లో మాత్రం ఆహారధాన్యాల ధరలు చుక్కలనంటుతున్నాయి. ఒక దానికొకటి పొంతన లేని పరిస్థితుల మధ్య దగా పడుతూ దిక్కుతోచని రైతులు రుణ మాఫీల కోసం ప్రభుత్వాలను అర్థిస్తున్నాయి. వాతావరణ పరిస్థితుల మీద, మార్కెట్ మీద ఆధారబడి బ్రతుకీడ్చుతున్న అన్నదాతల విషయంలో ప్రపంచమంతా ఏకం కావాలి. నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ఆహారకొరతను అధిగమించాలి. దేశ వ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి. అన్ని రాజకీయ పార్టీలు ఉచిత విద్యుత్ విషయంలో స్పష్టతనివ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. ప్రతిపక్ష పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి. ఉద్యోగుల కిస్తున్న సదుపాయాలను రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రత కల్పించాలి. మూడెకరాల లోపు వ్యవసాయ భూములు గల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగ చేయాలి. వ్యవసాయ రంగం నిలదొక్కుకోవడానికి ఎం.ఎస్. స్వామినాథన్ సిఫార్సులను,సూచనలను అమలు చేయాలి. మనదేశంలో అనేక పంటలు పండుతున్నాయి. అయితే పండించిన పంటలకు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇతర రంగాల మాదిరిగా వ్యవసాయం చేసే రైతులకు స్వేచ్ఛ లేదు. ధరలు నిర్ణయించుకునే హక్కులేదు. ఇలాంటి పరిస్థితులు మారాలి. వ్యవసాయం పట్ల మక్కువ చూపే

# పేరొకరిది, పెత్తనం మరొకరిది


కందుకూరి రాకేష్

దాదాపు రెండు దశాబ్దాలుగా స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు అమలవుతున్నప్పటికీ, 'మీసాల రాయుళ్ల' పెత్తనం కొనసాగుతూనే ఉండటం ప్రజాస్వామ్యవ్యవస్థకు ఆందోళన కలిగించే విషయం. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో, ఈ రిజర్వేషన్ల ఆంతర్యం నెరవేరుతుందా లేదా అనేది మరోసారి చర్చనీయాంశమైంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి(3) (పంచాయతీలకు) 243టి(3) (మున్సిపాలిటీలకు) మహిళలకు కనీసం మూడింట ఒక వంతు (1/3) స్థానాలను రిజర్వ్ చేయాలని నిర్దేశిస్తున్నాయి. ఈ కనీస నిబంధనను దాటుకొని, తెలంగాణ రాష్ట్రం 2015లో జీహెచ్ఎంసీలో మొదలుపెట్టి, గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఏకంగా 50శాతంరిజర్వేషన్లను కల్పించడం ఒక ప్రగతిశీల నిర్ణయం. 2006లోనే బీహార్ ఈచారిత్రక చట్టాన్ని తీసుకొచ్చింది. మహిళలను కేవలం అభ్యర్థులుగా కాకుండా, నిర్ణయాధికారులుగా మార్చే ఉద్దేశంతో ఈ రిజర్వేషన్లు అమలయ్యాయి. కానీ, క్షేత్రస్థాయి వాస్తవాలు వేరేలా ఉన్నాయి. ఒక దశాబ్దం కిందటి వరకు స్థానిక సంస్థల్లో గెలిచిన మహిళా ప్రజాప్రతినిధులు కేవలం 'స్టాంప్ వేసే బొమ్మల' లాగా మారిపోయారు. కార్యాలయ రికార్డులపై సంతకాలు చేయడానికి మాత్రమే వారు పరిమితమయ్యేవారు. అభివృద్ధిపనులు, నిధుల కేటాయింపు, అధికారిక సమావేశాలు అన్నింటా వారి భర్త, కుమారుడు లేదా కుటుంబ సభ్యులే అధికారాన్ని చెలాయించేవారు. ఈ 'మీసాల రాయుళ్లు' అధికారిక కార్యక్రమాలలో ముందు వరుసలో కూర్చుని, సర్పంచ్/ఛైర్‌పర్సన్‌ల తరపున ఆదేశాలు జారీ చేయడం సర్వసాధారణ దృశ్యంగా మారింది. మహిళల ఆత్మగౌరవాన్ని, ప్రజాస్వామ్య విలువలను అనేక సందర్భాల్లో అణిచివేసిన ఈ పరిస్థితిని సమాజం చూస్తూనేఉంది. ఇప్పటికీ, 50శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చినా, ఆ స్థానాల్లో పోటీ చేసే వారిలో అధిక శాతం మంది తమ కుటుంబ సభ్యుల రాజకీయ వారసత్వాన్ని లేదా అధికారాన్ని నిలబెట్టడానికి నిలబడే వారే తప్ప, స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే మహిళా నాయకులు ఇంకా తక్కువగానే కనిపిస్తున్నారు. నేటి ఆధునిక, విద్యావంతమైన సమాజంలో ఈ పరిస్థితి మారాలి. మహిళా రిజర్వేషన్ విజయవంతం కావాలంటే, మహిళలు కేవలం కోటాకు పరిమితం కాకుండా, స్వశక్తితో ఎదగాలి. ప్రస్తుత, గత రాజకీయ పరిస్థితులు, స్థానిక పాలన చట్టాలు, ప్రభుత్వ పథకాలు గ్రామాభివృద్ధి ప్రణాళికలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలి. కొన్నింటిలో ఇంటి సభ్యుల సలహాలు తీసుకోవడం సరైందే అయినప్పటికీ, పరిపాలనా పరమైన నిర్ణయాలు, పనుల అమలు విషయంలో స్వతంత్రంగా వ్యవహరించడం అలవర్చుకోవాలి. ఝాన్సీ లక్ష్మీబాయివంటి వనితల నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకొని, భయం లేకుండా, ఆత్మవిశ్వాసంతో ప్రజాసేవకు కంకణం కట్టుకోవాలి. చివరిగా, రాజకీయాలు కేవలం పురుషులకోసం అనే పాత నమ్మకాన్ని తొలగించే బాధ్యత పౌరులందరిపై ఉంది. మహిళలను రాజకీయాల వైపు ఆకర్షించి, రేపటి భారతదేశ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమవ్వడానికి సమాజం

# సుస్థిర పర్యావరణమే మనకు రక్ష

డా. ఎ. భాగ్యరాజ్

ఇరవైఒకటో శతాబ్దంలో మానవ హక్కుల భావన విస్తరించి, జీవన ప్రమాణం, ఆరోగ్యం, భద్రత, అభివృద్ధి, స్వేచ్ఛలతోపాటు, శుద్ధి,ఆరోగ్యకరమైన, సుస్థిర పర్యావరణం కూడా ఒక మౌలిక మానవ హక్కుగా అంతర్జాతీయ స్థాయిలో అంగీకరించబడింది. పర్యావరణం కేవలం ప్రకృతికి సంబంధించిన అంశం కాదు, అది మనిషి గౌరవంగా జీవించే హక్కుని నిర్వచించే ముఖ్యమైన ఆధారం. వాయు కాలుష్యం నుండి వాతావరణ మార్పులు, నీటి సంక్షోభం నుండిఅటవీ విధ్వంసం వరకూ ప్రతిపర్యావరణ సమస్య మానవ హక్కులను లోతుగా దెబ్బతీస్తోంది. ప్రతి డిసెంబర్ 10న ప్రపంచం మానవ హక్కుల దినోత్సవాన్ని పాటిస్తుంది. ఈ సంవత్సరం థీమ్ 'మన రోజువారీ అవసరాలు' అనే నినాదంతో పనిచేస్తోంది. ఐక్యరాజ్యసమితి 1948లో ప్రకటించిన యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ డిక్లరేషన్ (యూడిహెచ్‌ఆర్)ప్రపంచ ప్రజలకు సమాన హక్కులను హామీ చేస్తూమానవ నాగరికతను కొత్త దశలోకి నడిపింది. ప్రజల జీవితాలను ప్రభావితం చేసేపర్యావరణ సమస్యలు పెరుగుతున్నకొద్దీ, ప్రజలు పర్యావరణ పరిరక్షణను ఒక న్యాయపరమైన, రాజ్యాంగపరమైన హక్కుగా భావిస్తున్నారు. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ సమస్యలు మరింత క్లిష్టంగా మారాయి. అందుకే, మానవ హక్కులు పర్యావరణ సమస్యల మధ్య సంబంధం నేటి సమాజంలో అత్యంత ప్రముఖమైన చర్చగా మారింది. వేగంగా మారుతున్న ప్రపంచ రాజకీయాలు, పెరుగుతున్న అసమానతలు, సాంకేతిక యుగంతెచ్చిన కొత్త ప్రమాదాలు ఇవన్నీ కలిపి మానవ హక్కుల పరిరక్షణను మరింత సవాలుగా మార్చుతున్నాయి. పర్యావరణం ఒక మానవ హక్కు'పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన,స్థిరమైన పర్యావరణం సార్వత్రిక మానవ హక్కు.' ఐక్యరాజ్యసమితి 2022లో స్పష్టం చేసింది. శ్వాసించడానికి శుద్ధమైన గాలి, తాగడానికి సురక్షితమైన నీరు, కాలుష్యం రహిత నేల,జీవ వైవిధ్యం పరిరక్షణ, పర్యావరణ ప్రమాదాల నుండి రక్షణ, వాతావరణ మార్పులకు అనుకూలించే సామర్థ్యం మొదలైనవి ప్రధానమైనది. ఇవే గనుక లేకపోతే, మానవుల అస్తిత్వం, ఆరోగ్యం, జీవనోపాధి అన్నీ ప్రమాదంలో పడతాయి. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 జీవించే హక్కుని హామీ పర్యావరణం జీవించే హక్కులో భాగం"అని పలు తీర్పుల్లో పేర్కొంది. ఉదాహరణకు ఢిల్లీలో వాయుకాలుష్యం వల్ల శ్వాస సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో కర్మాగార కాలుష్యం వల్ల క్రమంగా కాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. 2025లో విశాఖ, హైదరాబాద్ వాయు నాణ్యత ఆరోగ్య ప్రమాణాలకు అనుగుణంగా, కలుషితంగా ఉన్నట్లు కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (సి.పి.సి.బి) నివేదికలు చెబుతున్నాయి. భారతదేశంలో 70శాతం




నీటి వనరులు కాలుష్యం గురవుతున్నాయని నీతి ఆయోగ్ హెచ్చరించింది. నీటి కాలుష్యం, అందరికి అందుబాటులోకి లేకపోవడం ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసేలా ప్రభావితం చేస్తోంది. ప్రపంచ దేశాల ఒప్పందాలు,మానవ హక్కులు1972లో స్టాక్హోమ్ డిక్లరేషన్లో పర్యావరణం, మానవ హక్కుల మధ్య సంబంధం, 1992 రియో డిక్లరేషన్లో సుస్థిర అభివృద్ధిని సాధించడం, 2015 పారిస్ క్లైమేట్ ఒప్పందం ప్రకారం ప్రపంచ ఉష్ణోగ్రత నియంత్రణ చేయడం, 2021-2022 ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కౌన్సిల్ ప్రకారం పర్యావరణం మౌలిక హక్కు అని వెల్లడించింది. భారతదేశంలోని అత్యంత వాయు కాలుష్య నగరాల్లో ఢిల్లీ, నోయిడా, గజియాబాద్, హైదరాబాదు, విశాఖపట్నం, నాగ్పూర్ ప్రధానమైన స్థానంలో ఉన్నాయి. చిన్నారుల ఊపిరితిత్తుల అభివృద్ధి దెబ్బతింటోంది, వృద్ధుల ఆరోగ్యం మరింత క్షీణిస్తోంది, పేద వర్గాలపై ఎక్కువ ప్రభావం ఉంటుంది. యమునా, గంగా, గోదావరి, కృష్ణా నదులు పరిశ్రమల వ్యర్థాలతో తీవ్రమైన కాలుష్యానికి గురవుతున్నా యి. పలు పర్యావరణ సంస్థలు ప్రకారం, మున్సిపల్ మురుగునీరు శుద్ధి లేకుండానే చాలా ప్రాంతాల్లో నదుల్లో కలుస్తోంది. అటవీ ప్రాంతాలను అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నారు. వీటి వలన గిరిజన సమాజాలు అత్యంత ప్రభావితమవుతున్నాయి. భూములు కోల్పోవడం, సంస్కృతి, జీవనోపాధి నష్టం, శబ్దకాలుష్యం, భూగర్భ జలాల తగ్గడం జరుగుతోంది. పర్యావరణ సమస్య లు ఎల్లప్పుడూ అసమానతలను పెంచుతాయి. పర్యావరణ ప్రయోజనాలు అందరికి సమానంగా లభించాలి. పర్యావరణ భారాలు ఒకవర్గం మీదపడకూడదు. ఇది సామాజిక న్యాయం పర్యావరణ పరిరక్షణ కలయిక. పర్యావరణ చట్టాలను కఠినంగ అమలు చేయడం, కాలుష్య కారక పరిశ్రమలపై కఠిన జరిమానాలు విధించడం, కచ్చితమైన పర్యావణాన్నిఅంచనా వేయడం, ప్రజల అవగాహన పెంచడం, పాఠశాలల్లో పర్యావరణ విద్య, స్థానిక స్థాయిలో పర్యావరణ కమిటీలు వేయడం, సుస్థిర అభివృద్ధి మోడల్, పునరుత్పాదక విద్యుత్, రసాయన రహిత వ్యవసాయం, జల సంరక్షణ వంటి వాటిపై మరింత పరిశోధన పెరిగి కాలుష్యరహిత, రీసైక్లింగ్ని పెంచాలి. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను పర్యావరణ ప్రాజెక్టులకు వినియోగించడం పెంచాలి. ఇవన్నీకూడా పర్యావరణ పరిరక్షణలో తీసుకోవాల్సిన చర్యలు. పర్యావరణ పరిరక్షణ ప్రకృతిపై ప్రేమ మాత్రమే కాదు మానవ హక్కుల సంరక్షణ కూడా భాగమే. మనిషి ఆరోగ్యం, జీవితం, జీవనోపాధి అన్నీ పర్యావరణంతో బలంగా అనుసంధానమై ఉన్నాయి. పర్యావరణం నాశనం అవుతుంటే, మానవ హక్కులు కూడా కూలిపోతాయి. అందుకే పర్యావరణ పరిరక్షణనుప్రభుత్వాలు, కోర్టులు,సంస్థలు మాత్రమే కాకుండా, ప్రతిపౌరుడు తనబాధ్యతగా తీసుకోవాలి. పర్యావణాన్ని కాపాడుకోవటం, రక్షించడం, బలోపేతం చేయడం పౌరుడిగా ప్రతిఒక్కరిబాధ్య త. సుస్థిర పర్యావరణం లేకుండా, సుస్థిరమానవ హక్కులు అసాధ్యం. ఈనిజాన్ని గుర్తించి, పర్యావరణం మానవ హక్కు ల పరిరక్షణ కోసం సమాజం మొత్తంకలిసి ముందుకు రావ లసిన సమయం ఇది. కాబట్టి

10-12Pg5.qxd:10-12Pg5.qxd 1/1/02 6:05 AM Page 1



## ఈసారి భారత్‌పై మరింత వేగంగా దాడిచేస్తాం!

### పాక్ సిడిఎఫ్ ఆసిమ్ మునీర్



**ఇస్లామాబాద్, డిసెంబరు 9:** పాకిస్థాన్ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సీడీఎఫ్)గా నియమితులైన ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, బాధ్యతలు చేపట్టిన వెంటనే భారత్‌కు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. భవిష్యత్తులో భారత్ దూకుడుగా వ్యవహరిస్తే, పాకిస్తాన్ స్పందన మరింత వేగంగా, తీవ్రంగా, బలంగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత్ ఎలాంటి భ్రమల్లోను ఉండకూడదంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం అధికారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కొత్తగా ఏర్పాటు చేసిన డిఫెన్స్ ఫోర్సెస్ హెడ్‌క్వార్టర్స్ ఒక చారిత్రాత్మక నిర్ణయమని మునీర్ అభివర్ణించారు. ఆర్మీ, వైమానిక, నౌకాదళాల ఏకీకృత వ్యవస్థ ద్వారా బహుళ క్షేత్రాల్లో కార్యకలాపాలను మెరుగుపరచడమే దీని లక్ష్యమని వివరించారు. మారుతున్న, పెరుగుతున్న ముప్పులను ఎదుర్కోవాలంటే త్రివిధ దళాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ హెడ్‌క్వార్టర్స్ త్రివిధ దళాల కార్యకలాపాలను సమన్వయం చేస్తుందని, ఉన్నత స్థాయి నాయకత్వం మధ్య సమన్వయంతో పనిచేస్తూనే ఆయా దళాలు తమ స్వయంప్రతిపత్తిని, సంస్థాగత నిర్మాణాన్ని కొనసాగిస్తాయని తెలిపారు. ఆధునిక యుద్ధ తంత్రం స్వరూపం మారిపోయిందని మునీర్ అన్నారు. యుద్ధాలు ఇప్పుడు సైబర్‌స్పేస్, ఎలక్ట్రోమాగ్నెటిక్ స్పెక్ట్రమ్, అంతరిక్షం, ఇన్ఫర్మేషన్ ఆపరేషన్స్, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాలకు విస్తరించాయని, వీటికి అనుగుణంగా సాయుధ దళాలు మారాల్సి ఉందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ప్రజలు, సైన్యం చూపిన పోరాటపటిమ భవిష్యత్ ఘర్షణలకు ఒక కేస్ స్టడీ అని ఆయన ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం చేతిలో పాకిస్థాన్ భద్రతా దళాలు భారీ నష్టాలను చవిచూసిన తర్వాత మునీర్‌కు ఫీల్డ్ మార్షల్ హోదా లభించింది. ఆరు దశాబ్దాల తర్వాత ఈ హోదా పొందిన రెండో వ్యక్తిగా ఆయన నిలిచారు. పాకిస్థాన్ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ (సవరణ) బిల్లులు 2025కు అధ్యక్షుడు జర్దారీ ఆమోదం తెలిపిన తర్వాత ఈ సీడీఎఫ్ పోస్టును సృష్టించారు. ప్రస్తుతం ఆయన ఆర్మీ చీఫ్‌గా తన ఐదేళ్ల పదవీకాలంతో పాటు సీడీఎఫ్ పదవిలోనూ కొనసాగుతారు.



## ఓటు చోరీ కంటే దేశ వ్యతిరేక చర్య వేరేలేదు

- ఎన్నికల కమిషన్‌ను కేంద్రం కబ్జా చేసింది- ఆర్‌ఎస్‌ఎస్ ఆధిపత్యం చెలాయిస్తోంది : ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపణలు - లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ నేత - ఇవిఎంలు వద్దు, బ్యాలెట్ పేపరే ముద్దు: అఖిలేష్ యాదవ్


**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** 'ఓటు చోరీ' కంటే పెద్ద దేశ వ్యతిరేక చర్య మరొకటి లేదు, 2024 లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపి, ఎన్నికల సంఘం కుమ్మక్కై ఓటు చోరీకి పాల్పడ్డారని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. లోక్‌సభలో మంగళవారం ఎన్నికల సంస్కరణలపై చర్చను రాహుల్ గాంధీ ప్రారంభిస్తూ బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. రాహుల్‌గాంధీ ఆవేశంతో ఊగిపోతూ, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, ఇసిపై ఆరోపణలు గుప్పించారు. "హర్యానా ఓటర్ల జాబితాలలో ఒక బ్రెజిలియన్ మహిళ 22సార్లు కనిపించింది. మరో మహిళ పేరు 200సార్లు కనిపించింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని పదేపదే చెప్పినప్పటికీ ఎన్నికల కమిషన్ పట్టించుకోలేదు, తాను లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. లక్షలాది మంది నకిలీ ఓటర్లు ఎందుకు ఉన్నారో ఇసి చెప్పడం లేదు. ఈ ప్రశ్నలకు ఇసి దగ్గర సమాధానాలు లేవు. బీహార్‌లో ఎస్‌ఐఆర్ తర్వాత 1.2 లక్షల మంది నకిలీ ఓటర్లు ఎందుకు ఉన్నారు? దీన్ని బట్టి చూస్తే, ఇసి-బిజెపి కుమ్మక్కయ్యారని అర్థమవుతోంది. ఇసి ఎలా పూర్తిగా విరుద్ధమైన పనులు చేస్తున్నదో సాక్ష్యాధారాలతో చూపించాను. ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారు? ఆ ప్యానెల్‌లో ఏకైక రాజకీయేతర సభ్యుడు ఆయన. అంటే ప్రధాన న్యాయమూర్తిపై నమ్మకం లేదా?" అంటూ రాహుల్‌గాంధీ ఎన్‌డిఏ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పోలింగ్ తర్వాత 45 రోజులకు సిసి ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య నాశనం కోసం ఇసిని బీజేపీ వాడుకుంటోందని, పథకం ప్రకారమే ఇసి ఎంపిక ప్యానెల్ నుంచి సిజెఐను తొలగించారని వివరించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, అతని సహాయకులకు పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలకు చట్టపరమైన రోగనిరోధకశక్తిని ఇచ్చే చట్టంపై కూడా రాహుల్ బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. చింతించకండి, తాము అధికారంలోకి వచ్చి దానిని తిరిగి మారుస్తాం, మీ దుష్టపన్నాగాన్ని కనుగొంటాం అంటూ ఎన్నికల కమిషన్‌పై పరోక్షంగా హెచ్చరికలు చేశారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా? సర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో.. ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఇసి నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా? నిజాలు మాట్లాడుతుంటే బిజెపి ఎంపిలు జీర్ణించుకోలేకపోతున్నారు" అని రాహుల్‌గాంధీ మండిపడ్డారు.

**ఆ పని చేసేందుకు ఇసికి చట్టబద్ధమైన హక్కు లేదు: కాంగ్రెస్:** ఎన్నికల సంస్కరణల పై చర్చలో ఎంపి మనీశ్ తివారీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎదురుదాడికి దిగింది. ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ చేసే హక్కు ఎన్నికల సంఘానికి లేదని మనీశ్ తివారీ వ్యాఖ్యానించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాత వైఖరి, చట్టబద్ధమైన అధికారాలపై మనీశ్ తివారీ ప్రశ్నలు లేవనెత్తారు. కేంద్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాత వైఖరిని అవలంభిస్తున్నదా..? అనే విషయంలో చాలామంది సభ్యులు ప్రశ్నలు లేవనెత్తుతుండటం దురదృష్టకరమని అన్నారు.

**ఇవిఎంలు వద్దు... బ్యాలెట్ పేపర్లే ప్రవేశపెట్టండి: అఖిలేష్:** ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ఎన్నికల సంస్కరణలు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఇవిఎంలు ట్యాంపరింగ్‌కు గురవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ప్రయాణికుల మనసు దోచుకున్న ఇండిగో పైలట్!



**కోయంబత్తూరు, డిసెంబరు 9:** దేశవ్యాప్తంగా ఇండిగో విమానాలు భారీగా రద్దవుతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వేళ, ఆ సంస్థకు చెందిన ఓ పైలట్ చూపిన చొరవ అందరి మనసులను గెలుచుకుంది. విమానంలో ప్రయాణికులకు తమిళంలో క్షమాపణ చెబుతూ ఆయన ఓ వీడియోను పోస్ట్ చేశాడు. ఇండిగో పైలట్ కెప్టెన్ ప్రదీప్ కృష్ణన్ తాను నడుపుతున్న విమానంలో ప్రయాణికుల వద్దకు వచ్చి ఆలస్యానికి క్షమాపణలు తెలిపారు. మీకు కలిగిన అసౌకర్యానికి మమ్మల్ని క్షమించండి. తదుపరి సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీకు అందిస్తామని ఆయన తమిళంలో వినమ్రంగా చెప్పారు. ఆయన నిజాయతీకి ముగ్ధులైన ప్రయాణికులు చప్పట్లతో అభినందనలు తెలిపారు. ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన కెప్టెన్ ప్రదీప్, ఒక భావోద్వేగపూరిత క్యాప్షన్ కూడా జతచేశారు. నన్ను క్షమించండి. విమానం ఆలస్యం కారణంగా ముఖ్యమైన పనులు కోల్పోతే ఎంత బాధ ఉంటుందో నాకు తెలుసు. మేమేమీ సమ్మె చేయడం లేదు. పైలట్లుగా మేం మా వంతు కృషి చేస్తున్నాం. మేం కూడా మా ఇళ్లకు వెళ్లాలనుకుంటున్నామని పేర్కొన్నారు. కోయంబత్తూర్‌కు వెళ్తున్న తన విమానం కూడా ఆలస్యమైందని, ప్రయాణికులు ఎంతో ఓపికగా సహకరించారని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో విమానాశ్రయాల్లోని తమ గ్రౌండ్ స్టాఫ్‌తో దయతో మెలగాలని ఆయన ప్రయాణికులను కోరారు. ఈ పోస్ట్‌పై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

క్లిష్ట సమయంలో పైలట్ చూపిన మానవత్వం, వినయం అభినందనీయమని కామెంట్లు చేస్తున్నారు. కొత్త పైలట్ విశ్రాంతి నిబంధనల కారణంగా సిబ్బంది కొరత ఏర్పడటంతో ఇండిగోలో సంక్షోభం ఏడో రోజుకు చేరింది. సోమవారం 150కి పైగా, ఆదివారం 650కి పైగా విమానాలను సంస్థ రద్దు చేసిన విషయం తెలిసిందే.

## భారత్ బియ్యం ఎగుమతులపై ప్రత్యేక సుంకాలు!: ట్రంప్ మరోసారి హెచ్చరిక



**వాషింగ్టన్, డిసెంబరు 9:** భారత్‌తో సహా పలు దేశాల నుంచి దిగుమతి అయ్యే బియ్యంపై అదనపు సుంకాలు విధించవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలు కలకలం రేపుతున్నాయి. భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యం, కెనడా నుంచి వస్తున్న ఎరువులపై కొత్తగా సుంకాలు విధించే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు. వైట్‌హౌస్‌లో అమెరికా రైతులకు 12 బిలియన్ డాలర్ల భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, కెనడాలతో వాణిజ్య చర్చల్లో ఆశించిన పురోగతి లేకపోవడంతో ట్రంప్ ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భారత్ బియ్యం దిగుమతుల వల్ల అమెరికాలోని స్థానిక రైతులు నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. సమావేశంలో ఒక రైతు మాట్లాడుతూ అమెరికా రిటైల్ మార్కెట్లో రెండు అతిపెద్ద రైస్ బ్రాండ్లు భారత్ కంపెనీలవేనని చెప్పగా, ట్రంప్ వెంటనే స్పందించారు. సరే, ఆ సంగతి మేం చూస్తాం. సుంకాలు విధిస్తే రెండు నిమిషాల్లో సమస్య పరిష్కారమవుతుందని ఆయన అన్నారు. భారత్ కంపెనీలు తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో డంపింగ్ చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే కెనడా నుంచి వస్తున్న ఎరువులపైనా కఠిన సుంకాలు విధించి స్థానిక ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని ట్రంప్ తెలిపారు. అమెరికా రైతులను దేశానికి వెన్నెముకగా అభివర్ణించిన ఆయన, వారిని ఆదుకునేందుకే 12 బిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించారు. ఈ నిధులను ఇతర దేశాలపై విధించిన సుంకాల ద్వారా వచ్చిన ఆదాయంతోనే సమకూరుస్తున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా భారత్‌అమెరికా మధ్య వ్యవసాయ వాణిజ్యం గణనీయంగా పెరిగింది. భారత్ నుంచి బాస్మతి బియ్యం, సుగంధ ద్రవ్యాలు ఎగుమతి అవుతుండగా, అమెరికా నుంచి బాదం, పత్తి వంటివి దిగుమతి అవుతున్నాయి. అయితే సబ్సిడీలు, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలపై ఇరు దేశాల మధ్య ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) వేదికగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, ఈ హెచ్చరికల వల్ల భారత బియ్యం ఎగుమతులపై, ముఖ్యంగా బాస్మతిపై పెద్దగా ప్రభావం ఉండదని, అంతిమంగా ఈ భారం అమెరికా వినియోగదారులపైనే పడుతుందని భారత బియ్యం ఎగుమతిదారులు ధీమాతో ఉన్నారు. ట్రంప్ ప్రకటనలో భారత్‌తో పాటు వియత్నాం, థాయ్‌లాండ్ పేర్లను కూడా ప్రస్తావించారని, ఆ దేశాలు కేవలం నాన్‌బాస్మతి బియ్యాన్ని మాత్రమే అమెరికాకు ఎగుమతి చేస్తాయని ఆల్ ఇండియా రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అజయ్ భల్లోటియా గుర్తుచేశారు. ట్రంప్ ప్రధానంగా నాన్‌బాస్మతి బియ్యం గురించే మాట్లాడుతున్నట్లు స్పష్టమవుతోందని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు భారత్ నుంచి సుమారు 2.74 లక్షల టన్నుల బాస్మతి బియ్యం ఎగుమతి కాగా, నాన్‌బాస్మతి బియ్యం ఎగుమతులు కేవలం 61 వేల టన్నులు మాత్రమే ఉన్నాయి. ఇప్పటికే భారత బియ్యంపై అమెరికాలో 40 శాతం వరకు సుంకం ఉందని, అయినా ఎగుమతులు తగ్గలేదని ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ తెలిపింది.

## ఉద్యోగులు, పెన్షనర్లకు 8వ వేతన సంఘం వల్ల ఎంతోమేలు

### పార్లమెంటుకు తెలియజేసిన ఆర్థిక మంత్రి



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటువల్ల దేశవ్యాప్తంగా 50 లక్షల మందికి పైగా ఉద్యోగులు, దాదాపు 69 లక్షల మంది పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారని పార్లమెంటుకు తెలియజేసింది. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. 8వ వేతన సంఘం అమలు ఎప్పటి నుంచి ఉంటుంది, దాని విధివిధానాలు, 2026-27 బడ్జెట్‌లో నిధుల కేటాయింపు వంటి అంశాలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, పే కమిషన్ అమలు తేదీని ప్రభుత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. వేతన సంఘం ఏర్పాటైన నాటి నుంచి 18 నెలల్లోగా తన సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వేతన సంఘం సిఫార్సులను పరిశీలించి, ఆమోదించిన తర్వాత వాటి అమలుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందని పంకజ్ చౌధరి హామీ ఇచ్చారు. ఆమోదించిన సిఫార్సుల అమలుకు ప్రభుత్వం తగినన్ని నిధులను అందుబాటులో ఉంచుతుంది. సిఫార్సుల రూపకల్పనకు సంబంధించిన పద్ధతులు, విధివిధానాలను కమిషనే రూపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 3న 8వ వేతన సంఘాన్ని అధికారికంగా ఏర్పాటు చేసినట్లు, దాని విధివిధానాలను కూడా ఖరారు చేసినట్లు ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, ఇతర సేవా నిబంధనలకు సంబంధించిన అన్ని అంశాలను ఈ కమిషన్ పరిశీలించి, సిఫార్సులు చేస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ గతంలోనే స్పష్టం చేసింది. ఈ తాజా ప్రకటనతో ఉద్యోగులు, పెన్షనర్లలో నెలకొన్న పలు సందేహాలకు తెరపడినట్లయింది.

## సంక్షిప్తంగా..

### మద్యం కొనుగోళ్లలో విదేశీయులకు సౌదీ సడలింపులు



**దుబాయి, డిసెంబరు 9:** సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల పరంగా దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు ప్రీమియం రెసిడెన్సీ హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోంది.

### ఆస్ట్రేలియాలో మైనర్లకు సోషల్‌మీడియా బ్యాన్



**కాన్‌బెర్రా, డిసెంబరు 9:** దేశంలో 16 ఏళ్లలోపు చిన్నారులు సోషల్‌మీడియా వినియోగించకుడా ఆస్ట్రేలియా ప్రభుత్వం విధించిన ఆంక్షలు బుధవారంనుంచి అమలులోకి వచ్చాయి. ఈ సంస్కరణ ద్వారా పిల్లలకు వారి బాల్యం పోకుండా చూడచ్చని, తల్లిదండ్రులకు మరింత భరోసా ఇవ్వవచ్చని ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ అన్నారు. 2024 నవంబర్‌లో పార్లమెంట్ ఆమోదించిన చట్టాల ప్రకారం, 16 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలు ఖాతాలు కలిగి ఉండకుండా నిరోధించడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, టిక్‌టాక్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్ సహా మొత్తం 10 ప్రముఖ ప్లాట్‌ఫామ్‌లకు ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ చట్టంలోని కీలక అంశం ఏమిటంటే, నిషేధాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా సోషల్ మీడియా సంస్థలదే. ఒకవేళ పిల్లలు నిబంధనలు ఉల్లంఘించినా, వారికి గానీ వారి తల్లిదండ్రులకు గానీ ఎలాంటి శిక్షలు ఉండవు.

### మహారాష్ట్రలో రూ.192 కోట్ల డ్రగ్స్ సీజ్



**ముంబై, డిసెంబరు 9:** మహారాష్ట్రలోని వార్ధాలో మెఫిడ్రిన్ డ్రగ్స్ తయారు చేస్తున్న కేంద్రాన్ని డిఆర్ఐ అధికారులు గుర్తించారు. పక్కా సమాచారంతో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు డిసెంబర్ 7-8 తేదీలలో 'ఆపరేషన్ హింటర్‌ల్యాండ్ బ్రూ' పేరుతో సోదాలు నిర్వహించినట్లు అధికారులు మంగళవారంనాడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రూ.192 కోట్ల విలువైన 128 కిలోల మెఫిడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాంతోపాటు 245 కిలోల రసాయనాలు, ముడిపదార్థం, యంత్రాలు సీజ్ చేశారు. నిర్దిష్ట నిఘా సమాచారంతోనే డిఆర్ఐ అధికారులు వార్ధా నుంచి దాదాపు 60 కి.మీ. దూరంలోని మెఫిడ్రిన్ పరిశ్రమను గుర్తించినట్లు అధికారులు వివరించారు.

### మధ్యప్రదేశ్‌లో కుప్పకూలిన శిక్షణ విమానం



**శివాని(ఎంపి), డిసెంబరు 9:** మధ్యప్రదేశ్ లోని సివనీలో ఓ శిక్షణ విమానం నేల కూలింది. ల్యాండయ్యే క్రమంలో హైటెన్షన్ విద్యుత్ తీగలకు తాకడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పైలట్‌తోపాటు మరొకరికి గాయాలయ్యాయి. విమానం తాకడంతో విద్యుత్ వైర్లు తెగిపడి సుమారు 90 గ్రామాల్లో అంధకారం నెలకొంది. వివరాల్లోకి వెళితే రెడ్‌బర్డ్ ఏవియేషన్ సంస్థకు చెందిన ఓ శిక్షణ విమానం సుక్తరా ఎయిర్ స్ట్రిప్ లో ల్యాండయ్యే క్రమంలో ప్రమాదానికి గురైంది. రన్ వేకు దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలోని ఆమ్గావ్ గ్రామంలో 33కేవీ హైటెన్షన్ తీగలను తాకి నేలకూలింది. ఈ ప్రమాదంలో పైలట్ అజిత్ ఛావ్డాతో పాటు మరొకరు గాయపడ్డారని అధికారులు తెలిపారు. విమానం పడిపోవడం గమనించిన గ్రామస్థులు, విద్యుత్ సిబ్బంది సాయంతో పైలట్ ను రక్షించారు.

## సోనియా గాంధీకి ప్రధానిమోడీ జన్మదిన శుభాకాంక్షలు




**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ ఈరోజు తన జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 1946 డిసెంబర్ 9న ఇటలీలో జన్మించిన సోనియా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారు. రాజీవ్ మరణానంతరం ఆమె భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా ఆమె రికార్డు సృష్టించారు. 1998లో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆమె, తన నాయకత్వ పటిమతో పార్టీకి కొత్త ఊపిరి పోశారు. ఆమె సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండుసార్లు (2004, 2009) కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకుంది. ఒకానొక దశలో దేశంలోని 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆమె విదేశీ మూలాల అంశంపై శరద్ పవార్, పి.ఎ. సంగ్మా వంటి నేతల నుంచి వ్యతిరేకత ఎదురైనప్పటికీ, పార్టీ శ్రేణుల మద్దతుతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు.

## కట్టుకున్న భర్తే కాలయముడు

### పోలీసులకు ఫిర్యాదుచేసిన మహిళా కానిస్టేబుల్

**ఫిలిబిత్, డిసెంబరు 9:** ఉత్తరప్రదేశ్‌లో దారుణ ఘటన వెలుగుచూసింది. కట్టుకున్న భర్తే ఓ మహిళా కానిస్టేబుల్ పాలిట కాలయముడయ్యాడు. అదనపు కట్నం కింద ఎస్‌యూవీ కారు తీసుకురాలేదన్న కారణంతో భర్త, అతడి కుటుంబ సభ్యులు ఏడుగురు కలిసి ఆమెను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేశారు. ఈ క్రమంలో బలవంతంగా శానిటైజర్ తాగించి, లైంగికంగా వేధించారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పిలిభిత్‌లో పనిచేస్తున్న 27 ఏళ్ల మహిళా కానిస్టేబుల్‌కు, గౌతమ్ బుద్ధ నగర్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్‌తో 2023 జనవరి 26న వివాహం జరిగింది. పెళ్లి సమయంలో బాధితురాలి తండ్రి రూ. 50 లక్షలు ఖర్చు చేసి కారు, నగలతో పాటు ఇతర బహుమతులు ఇచ్చారు. అయినా అత్తింటివారు ఎస్‌యూవీ కారు కోసం వేధించడం మొదలుపెట్టారు. ఈ వేధింపులు శ్రుతిమించడంతో బాధితురాలు ఆదివారం రాత్రి బిసల్‌పూర్ కొత్వాలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తన భర్త, అత్తమామలు, ఇద్దరు బావలు, వారి భార్యలపై కేసు నమోదు చేయాలని కోరింది. పోలీసులు నిందితులపై వరకట్న వేధింపులు, దాడి సహా పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఫిర్యాదులో బాధితురాలు పలు షాకింగ్ విషయాలు వెల్లడించింది. తన భర్త అన్న (బావ) అక్టోబర్ 5న తుపాకీతో బెదిరించి అత్యాచారం చేశాడని, ఈ ఘటనపై ఇప్పటికే మీరట్‌లోని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని పేర్కొంది.

## ఇకపై ఇంట్లోనుంచే ఆధార్‌తో అన్నీ!




**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆధార్ కార్డులోని వివరాలను సవరించుకోవడానికి ఇకపై సేవా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా, ఇంట్లో నుంచే మార్పులు చేసుకునేందుకు వీలుగా ఒక కొత్త మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఫేస్ అథెంటికేషన్ టెక్నాలజీతో పనిచేసే ఈ యాప్ ద్వారా కీలకమైన వివరాలను సులభంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ కొత్త యాప్‌లో మొబైల్ నంబర్‌ను మార్చుకునే సదుపాయాన్ని యూఐడీఏఐ లైవ్ చేసింది. వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌లో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని, ఫేస్ అథెంటికేషన్ ద్వారా తమ గుర్తింపును ధ్రువీకరించుకోవాలి. ఆ తర్వాత రూ. 75 ఫీజు చెల్లించి కొత్త మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ కోసం రిక్వెస్ట్ పంపవచ్చు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత సుమారు 30 రోజుల్లోగా కొత్త నంబర్ ఆధార్‌తో లింక్ అవుతుంది. ప్రభుత్వ పథకాల నుంచి బ్యాంకు సేవల వరకు ఆధార్ కార్డు అత్యంత కీలకమైన గుర్తింపు పత్రంగా మారింది. అందుకే అందులోని పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోన్ నంబర్ వంటి వివరాలు కచ్చితంగా ఉండటం తప్పనిసరి. యూఐడీఏఐ ఈ కొత్త యాప్‌ను తీసుకొచ్చింది.

## నటుడు విజయ్ సభలో తుపాకీ కలకలం



**పుదుచ్చేరి, డిసెంబరు 9:** పుదుచ్చేరిలో నటుడు విజయ్ పార్టీ ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) బహిరంగ సభ వద్ద కలకలం రేగింది. సభా ప్రాంగణంలోకి తుపాకీతో ప్రవేశించేందుకు యత్నించిన ఓ వ్యక్తిని భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అతడిని పార్టీ శివగంగై జిల్లా కార్యదర్శి ప్రభుకు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న డేవిడ్‌గా గుర్తించారు. ఈ ఘటనతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషాదం తర్వాత విజయ్ నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ ఇదే కావడంతో పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎక్స్‌పో గ్రౌండ్‌లో జరుగుతున్న

ఈ సభకు పార్టీ అభ్యర్థన మేరకు కేవలం 5,000 మందిని మాత్రమే అనుమతించినట్లు సీనియర్ ఎస్పీ ఆర్. కలైవానన్ తెలిపారు.

10-12Pg6exHMNWJQE.qxd:10-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:06 AM Page 1





పాత్రికేయ సంఘాల నుంచి వినతి పత్రం స్వీకరిస్తున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత

# హైపర్ కమిటీ త్వరలో నియమిస్తాం

## హోం మంత్రి వంగలపూడి అనిత

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: జర్నలిస్టులపై దాడుల నివారణకు వీలుగా రాష్ట్రస్థాయిలో హైపర్ కమిటీని వీలైనంత త్వరలో నియామకం చేస్తామని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పాత్రికేయ సంఘాలకు హామీ ఇచ్చారు. సచివాలయంలో డిసెంబర్ 9వ తేదీ హోం మంత్రిని కలిసిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులుతో పాటుగా ఆ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలిమి శ్రీ, ఎంబీనాథన్, ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు ఆనంద్, చిన్న పత్రికల సంఘం నాయకులు హుస్సేన్ ఖాన్ జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు రాష్ట్రస్థాయిలో హైపర్ కమిటీ, జిల్లా స్థాయిలో దాడుల నివారణ కమిటీలను నియమించాలని అందుకు వీలుగా ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని వాటిని తక్షణమే అమలు చేయాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ వెంటనే కమిటీ నియామకంపై తగిన చర్యలు తీసుకోవాలని ఓఎస్‌డి అనిల్ కుమార్‌కి ఆదేశం ఇచ్చారు.

## సర్వీస్ ఉపాధ్యాయులకు

# టెట్ పరీక్షలేల?

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: డిఎస్‌సి ద్వారా ఎంపికై ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షల ముడిపెట్టడం దారుణమని యుటిఎఫ్ ధ్వజమెత్తింది. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా కార్యదర్శి విజయశ్రీ సారథ్యంలో ఆందోళనా కార్యక్రమాలను చేపట్టారు. డియస్‌సి ద్వారా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలను నిర్వహించాలనుకోవటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూపిటిషన్ వేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేసారు. సుప్రీం కోర్టు తీర్పు కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష మంది సర్వీసు ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. ఈ ధర్నాలో జిల్లా కోశాధికారి మోహన్‌బాబు, హేమంబరధర రావు, వెంకటకృష్ణయ్య, సూర్యప్రకాష్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, దక్షిణామూర్తి, శివకుమార్, దీపిక, మునెయ్య, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

# పొలంబడిపై అవగాహన

తొట్టంబేడు, డిసెంబరు 9 ప్రభాతవార్త: రైతులు ప్రభుత్వం అందిస్తున్న వెసులుబాట్లను సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం నిర్వహించిన పొలం బడి కార్యక్రమంలో వ్యవసాయాధికారులు పిలుపు నిచ్చారు. పొలం బడి కార్యక్రమంలో ఏవో సురేంద్ర రెడ్డి సారథ్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని దాన్ని ఎలా నివారించాలో అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్ కుమార్, అయకట్టు ఛైర్మన్ దావులూరు శేఖర్ నాయుడు, ఈ సురేష్, ఏ రాజగోపాల్, ఎం మనోజ్,, పొల్లమ్మ, ఇలాగనూరు రైతులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఉచిత కంటి వైద్యశిబిరం

శ్రీకాళహస్తిరూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం ఎగువవీధిలో అంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సారథ్యంలో మంగళవారం తిరుపతిలోని అగర్వాల్ మెడికల్ ఆసుపత్రి సారథ్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. తిరుపతి రీజినల్ మేనేజర్ పి.ప్రకాశ్ రత్నబాబు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ శిబిరంలో 80 మందికి వైద్యపరీక్షలు జరిపారు. ఉచితంగా మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమాలు ఎగువవీధి బ్రాంచి మేనేజర్ ఎస్ బాలనరసింహం పర్యవేక్షించారు.

## ఆర్‌టిసికి ఫస్ట్ ఎయిడ్ కిట్లు

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోలోని ఎర్రబస్సులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లును ఓ దాత అందించారు. ప్రయాణీకుల భద్రత దృష్ట్యా శ్రీకాళ హస్తి మండలం తొండమనాడుకు చెందిన తిరపతిలో డిబిఆర్, ఎస్‌కె కార్పొరేట్ ఆసుపత్రిల నిర్వాహకులు ప్రయాణీకుల భద్రత దృష్ట్యా శ్రీకాళహస్తి డిపోలో ఉన్న 108 బస్సులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకాళహస్తి డిపో మేనేజర్ రేవతి మాట్లాడుతూ డిబిఆర్ ఆసుపత్రి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ మేనేజర్ చిట్టెమ్మ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ చక్రవర్తి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో మంగళవారం మాజీ ఎఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే నిరుపేదలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకుడు దామోదర్‌రెడ్డితో పాటు సురేంద్రరెడ్డి, రాహుల్, గోపాల్‌రావు, నవీన్, నాగరాజు, మహేష్, సాయి, సారధి, బాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంలో సేవలు మెరుగుపడాలి

- నిరక్ష్య దోరణి సరికాదు... జవాబుదారీతనం పెరగాలి
- పాడేరు వైద్య కళాశాలకు 100 ఎంబిబియస్ సీట్లు మంజూరు
- పిడుగురాళ్ల, మరో 4 కళాశాలల్లో ప్రవేశాలకు సిద్ధం కావాలి
- వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజా వైద్య రంగంలో సేవలు విస్తృతంగా జరగాలని ఏపీ హెల్త్ మినిస్టర్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి 18 నెలలు పూర్తయిన సందర్భంగా వైద్యారోగ్య శాఖ పనితీరు, ఫలితాలపై మంత్రి సుదీర్ఘంగా 3గంటల పాటు సమీక్షి ంచారు. 10మంది విభా గాధిపతులు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొ న్నారు. ప్రజారోగ్య రంగంలో గత ఏడాదిన్నర కాలంలో కొంత మేరకు మార్పు తీసుకురాగలిగామని, చేయా ల్సింది ఇంకా చాలా ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. లక్ష మందికి పైగా ఉన్న వైద్యులు, ఇతర సిబ్బందిలో బాధ్యతతో కూడిన విధుల నిర్వహణ, జవాబుదారీతనాలను పెంచి ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని, దీనికి విభాగాధిపతులే బాధ్యత వహించాలని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చర్యలతో ఈ ఏడాదిన్నర కాలంలో సిబ్బంది హాజరు, ఓపీ మరియు ఐపీ సేవలు, రోగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ మెరుగుపడి, సేవల నాణ్యత పెరగడంతో స్పష్టమైన మార్పును తేగలిగామని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షల మేరకు ఇంకా సాధించాల్సింది చాలా ఉందని మంత్రి అన్నారు. ఈ లక్ష్య సాధనకు వివిధ స్థాయిల్లో అధికారులు, వైద్యులు, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ హితవు పలికారు. కూటమి ప్రభుత్వం సాధించిన మార్పు నేపథ్యంలో ఇటీవలి కాలంలో కొందరు ప్రభుత్వ వైద్యుల నిరక్ష్య ధోరణులపై వచ్చిన వార్తల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. పాడేరులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వచ్చే విద్యా సంవ త్సరానికి (2026-27) పూర్తి స్థాయిలో 100 ఎంబిబియస్ ప్రవేశాలకు ముందస్తుగానే జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) అనుమతించిందని సమీక్ష సందర్భంగా మంత్రి వెల్లడించారు. పిడుగురాళ్లలో కేంద్ర ప్రాయోజిత పథకం (సియస్‌యస్) కింద చేపట్టిన వైద్య కళాశాలల్లో 2026-27లో ఎంబిబియస్ ప్రవేశాలు కల్పించేందుకు తగుచర్యల్ని చేపట్టా లని మంత్రి డిఎంఇని ఆదేశిం చారు. ఆ మేరకు అవసరమైన సిబ్బంది నియామకం, మౌలిక సదు పాయాల కల్పనను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం పిపిపి పద్ధతిలో చేపడు తున్న ఆదోని, మార్కాపురం, మదన పల్లి, పులివెందుల వైద్య కళాశాలల్లో 2026-27లో ఎంబిబియస్ ప్రవే శాలకు అవసరమైన చర్యల్ని ప్రణా ళికా బద్ధంగా చేపట్టాలని మంత్రి డిఎంఇ అధికారులను ఆదేశించారు.



### ప్రతి పనికీ లెక్క ఉండాలి

ఇప్పటి వరకు ఏమి చేశామో, ఇకముందు ఏమి సాధించాలో అన్న అంశాల పట్ల కొలమానం ఉండాలని, ఫలితాలను నిర్దిష్టంగా బేరీజు వేసుకోవాలని, అప్పుడే అనుకున్న మార్పును సాధించగలమని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులకు వివరించారు. నిర్దిష్టంగా కొలవలేని ఏ అంశంలో కూడా మార్పును తేలేమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా స్థాయి అధికారులైన డిఎంహెచ్ఓలు, డిసి హెచ్‌యస్‌ల పనితీరును మంత్రి ఆక్షేపించారు. తమ బాధ్యతలు, వాటి నిర్వహణపట్ల అవగాహన లేనట్లు వీరు వ్యవహరిస్తున్నారని, దీనికి అడ్డుకట్ట వేయాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌ను మంత్రి ఆదేశించారు. ప్రాథమిక, సెకండరీ, బోధానాసుపత్రుల సూపరింటెండెంట్ల పనితీరు కూడా బాగా మెరుగుపడాలని, వీరి పనితీరును ఆయా విభాగాధిపతులు నిరంతరం సమీక్షి ంచి ప్రణాళికా బద్ధంగా సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలందించాలని మంత్రి స్పష్టం చేశారు. జీజీహెచ్‌ల సూప రింటెండెంట్లు, అడ్మినిస్ట్రేటర్ల మధ్య సమన్వయ లోపం ఉండకూడ దన్నారు

### స్క్రబ్ టైఫస్‌పై చర్చ

వివిధ జిల్లాల్లో బయటపడుతున్న స్క్రబ్ టైఫస్ గురించి మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరంగా ఆరా తీశారు. ఈ విషయంలో ఎటు వంటి ప్రయత్న లోపం ఉండకూ డదని, ఈ సమస్య గురించి ప్రజల్లో నివారణ మరియు చికిత్సా మార్గాల పట్ల సమగ్ర అవగాహన కల్పించా లని మంత్రి ఆదేశించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి సూచనలు వెల్లడై దాని నిర్ధారణ జరగడానికి సమయం పడుతున్నందున, వ్యాధి సూచనలు కనిపించిన వెంటనే డాక్సిసైక్లిన్ మందు వాడడం ద్వారా దానిని అరికట్ట వచ్చని ఒక అభిప్రాయం సమీక్షలో వ్యక్తమైంది. ఈ విషయా నికి సంబంధించి నిపుణులతో సమగ్రంగా చర్చించి తగు ప్రతిపాదనలను ప్రభుత్వ పరిశీలన కోసం అందజేయాలని మంత్రి సూచించారు. అయితే, 12 ఏళ్ల లోపువారికి ఈ మందు వాడరాదని డిఎంఇ తెలిపారు. మంగళగిరిలోని ఎపిఐఐసి టవర్స్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్, ఎపిఎం ఎస్‌డిసి ఎండి గిరీషా, డియస్‌హెచ్ చక్రధర్ బాబు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సిఇఓ దినేష్ కుమార్, ఏపిశాక్స్ పిడి నీలకంఠారెడ్డి, డిఎంఇ డాక్టర్ రఘునందన్, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# 66వేల సంతకాలు



శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: ఆంధ్ర రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని ఇందుకు నిదర్శనం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 66వేల సంతకాలు సేకరించామని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. ప్రతి పేదవాడు మెడిసిన్ చదవాలని తమ ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలకు శ్రీకారం చుడితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు పెత్తందారులకు కట్టబెట్టడానికి ప్రయత్నించటం దారుణమన్నారు. కళాశాలలకు చంద్రబాబు బిడ్డల పేర్లు పెట్టుకోమనండి అంతేకాని పేద వారి చదువులకు చరమ గీతం పాడవద్ద న్నారు. దేవస్థానం మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వయ్యాల కృష్ణారెడ్డి, పఠాన్ ఫరీద్‌ఖాన్, షేక్ సిరాజ్‌బాషా, కోగిల సుబ్ర మణ్యం, ఉత్తరాజి శరవణ్ కుమార్, కంఠా ఉదయ్ కుమార్ బుల్లెట్ జయశ్యాంరాయల్, సాగిరాబీ, సుమతి, హరినాయుడు, పులి రామచంద్రయ్య, చంద్ర, పసల కృష్ణయ్య, మునికృష్ణారెడ్డి, జుంలేషా, రవిబాబు, అస్లాం, నారాయణ, చెంగల్‌రాయులు, జివికే రెడ్డి, షరీఫ్, సాధిక్ మహాదేవ, సాయి, యుగంధర్, దినేష్, వాసు సురేష్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి- సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలు






తిరుపతి, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: పుణ్యక్షేత్రం తిరుపతి నుండి మహారాష్ట్ర షిర్డీకి సాయినగర్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమైంది. ఈ రైలును మంగళవారం ఉదయం తిరుపతి రైల్వేస్టేషన్‌లో రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ, టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి, ఎమ్మెల్యే శ్రీనివాసులు, రాష్ట్రపచ్చదనం సుందరీకరణ ఛైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ, విజయవాడ ఆర్‌అండ్‌బి ఇఎన్‌సి ఎంవిఆర్ వివేకానందరెడ్డి, తిరుపతి రైల్వే మేనేజన్ సత్యనారాయణ కలసి జెండా ఊపి ప్రారంభించారు. తిరుపతి నుండి షిర్డీకి వెళ్ళే ప్రయాణీకులు, యాత్రికుల సౌలభ్యం కోసం ఈ రైలు నడపడం శుభపరిణా మమన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ ప్రత్యక్ష అనుసంధానమైన రైలును నడపడం యాత్రికులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కాగా ఈ రైలు ప్రారంభోత్సవంలో కేంద్ర రైల్వే శాఖ సహాయమంత్రి వి,సోమన్న, రాజ్యసభ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి వర్చువల్‌గా పాల్గొన్నారు.

# సక్రమమైన వ్యాపారాలు చేసుకోండి

## - షాపింగ్ కాంప్లెక్స్‌లో బోర్డు సభ్యురాలు అనుగోలు రంగశ్రీ



తిరుమల, డిసెంబరు 9 ప్రభాత వార్త ప్రతినిధి: యాత్రికులకు సేవలందించేందుకు టిటిడి ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణాలు నడుపుకుంటున్న వాళ్ళు సక్రమంగా వ్యాపారాలు చేసుకోవాలని బోర్డు సభ్యురాలు అనుగోలు రంగశ్రీ తెలిపారు. మంగళవారం సాయంత్రం షాపింగ్ కాంప్లెక్స్‌లో రెవెన్యూ అధికారులతో కలసి షాపులను తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్స్‌లు, లైసెన్స్‌ల మేరకు వ్యాపారం సాగిస్తున్నారా, హాకర్ లైసెన్స్‌తోనా, సక్రమంగా వ్యాపారాలు ఉన్నాయని తనిఖీ చేశారు.




# ఓబిసి రిజర్వేషన్ల కోసం 15న పార్లమెంటు ముట్టడి

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త: ఈనెల 15,16 తేదీలలో ఢిల్లీలో జరుగు మహా ధర్నా, పార్లమెంటు ముట్టడి పోరాట కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని, అన్ని ఓబీసీ సంఘాల నాయకులకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలుచట్టసభలలో ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కేటాయించే బిల్లులను ఉభయ పాలకప్రతిపక్ష జాతీయ కూటములు ఈ శీతాకాల సమావేశాలలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా చట్టాలు చేయాలని, ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం "హలో బిసి... చలో ఢిల్లీ" గోడపత్రికను పలువురు బీసీ నాయకులతో కలసి ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు పరిమితి అసంబద్ధమైనదని, దాన్ని అధిగమించేందుకు పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈనెల 15న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాతో పాటు పార్లమెంటు ముట్టడి కార్యక్రమం, ఆపై 16న ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రాజకీయ రిజర్వేషన్లతో పాటు మహిళా రిజర్వేషన్ చట్టసవరణ చేసి ఓబీసీ మహిళలకు సబ్‌కోటా కేటాయించాలని డిమాండ్ చేస్తూ, విజ్ఞాపన పత్రాలను ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలకు, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతోపాటు పార్లమెంటు సభ్యులందరికీ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర కార్యదర్శి కోలా అశోక్, రాష్ట్ర నాయకులు మేకా వెంకటేశ్వరరావు, వాకా వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా నాయకులు జన్జనం వరప్రసాద్, ఆలా శివాజీ, ధనుంజయరావు, అడపా శ్రీనివాసరావు, సైదా పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# కరాటేకప్ పోటీల్లో విజయవాణి విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: తిరుపతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో శ్రీకాళహస్తికి చెందిన విజయవాణి టెక్నోస్కూల్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను విజేతల య్యారు. రాష్ట్ర స్థాయిలో తల్లిదండ్రులు, పాఠశాల, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం పేరు ప్రతిష్టలను ఇనుమడింప జేసారని కరస్పాండెంట్ ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఆ విద్యార్థులను సత్కరించారు. పాఠశాలలో 3వ తరగతి చదివే హితిక, తొమ్మిదవ తరగతి చదివే ఎం.చంద్రమౌళి అత్యుత్తమ ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారని వివరించారు. చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యయులకు అభినందించారు. చిన్నారులు రాబోవు రోజుల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

# బాడీ బిల్డర్ జావిద్‌బాషాకు ఘనసన్మానం

## జమీయత్ ఉలమ నిర్వహణ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తికి చెందిన బాడీ బిల్డర్ జావిద్ బాషాను మంగళవారం తిరుపతి జమీయత్ ఉలమ సారథ్యంలో సన్మానం నిర్వహిం చారు. జిల్లా అధ్యక్షుడు ముఫ్తి నయిం సాహెబ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో జావిద్ ఇటీవల జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో విజేతగా బంగారు పతకాన్ని సాధించారు. ఆతని ప్రతిభకు సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో నెల్లూరు జిల్లాకు చెందిన మౌలాన ఇలియాస్ సాహెబ్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు లాలు, ముస్లిం నాయకులు మీర్జాన్ సాహెబ్ దివ్య ఖుర్‌ఆన్ హాఫీజ్ రేహాన్ సాహెబ్, మౌలాన అంజద్ సాహెబ్, హాఫీజే ఖుర్ ఆన్ అషరఫ్ అలి ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# వైభవంగా ఏడు గంగమ్మలకు సారె!

## ఇంటింటా పసుపు నీళ్ళు సమర్పణ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం ఐదు గంటలకు అంగరంగ వైభవంగా సారె బహూకరణ నిర్వహించారు. శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ ఆయన సతీమణి కోలా విశాలాక్షి, ఛైర్మన్ కొట్టె సాయిప్రసాద్ దంపతులు, ఇఓ డి.బాపిరెడ్డి హాజరు కాగా ఏర్పాట్లను ఆలయాధికారులు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పూజలు నిర్వహించారు. ఆలయ పారోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలు పఠిస్తుండగా శాస్త్రోక్తంగా సారె ఊరేగింపు ప్రారంభించారు. శివయ్య గోపురం నుంచి రాజగోపురం ద్వారా తేరువీధిలోకి ప్రవేశించింది. సారె తీసుకెళుతున్న అతిథుల కాళ్ళకు ఇంటింటా భక్తులు పసుపు నీళ్ళను సమర్పించారు. ఓ వైపు భక్తులు మొక్కులు తీర్చుకుంటుండగా భక్తి శ్రద్దలతో అతిథులు సారెను ఆయా గంగమ్మలను సమర్పించు కుంటూ ముత్యాలమ్మగుడి వీధిలోని ఏడు గంగమ్మలు నిల్చు స్థలంలో సారెను సమర్పించారు. అక్కడ అతిధితులకు కాసరం రమేష్ సారథ్యంలో స్వాగతం పలికారు. సారెకు ముందు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా డిఎస్పీ నరసింహామూర్తి, సిఐ ప్రకాష్ కుమార్, సిబ్బంది పర్యవేక్షించారు. బోర్డు సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, దండి రాఘవయ్య, పగడాల మురళి, కౌసల్య పాల్గొన్నారు. ఆలయాధికారులు ఇఓ డి.బాపిరెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

# డప్పుల మోతతో దద్దరిల్లిన శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల జాతర దేవస్థానం పాలకమండలి, జారత కమిటి నిర్వాహకుల సమన్వయంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొట్టె సాయిప్రసాద్‌ల పిలుపుతో మంగళవారం మధ్యాహ్నం జాతర పిలుపు అన్నట్లు ఒక్కసారిగా వంద డప్పులు మోగుతుండగా కళాకారులు ఆడుతూ పాడుతూ సాగగా చూడటానికి వేయి కళ్లు చాలవన్నట్లు మారింది. ఊరేగింపును ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. పెండ్లి మండపం గంగమ్మ కమిటి నిర్వాహకులు కాసరం రమేష్, బేరివారి మండపం నిర్వాహకులు వజ్రం కిషోర్ సారథ్యంలో మండపాలను విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా తీర్చి దిద్దారు. కాగా పెండ్లి మండపం వద్ద కాషాయ రంగుల జెండాలతో రిబ్బన్లతో ముస్తాబు చేసారు. నాలుగుమాడ వీధుల్లో విద్యుత్ దీపాల కాంతితో దేదీప్యమానంగా మారింది. కాగా ఊరంతా దేవస్థానం అరటి చెట్లతో ముస్తాబు చేసారు. అలాగే గంగమ్మకు ఇష్టమైన వేపాకు తోరణాలతో ముస్తాబు చేసారు. ఇక జాతర కమిటీల నిర్వాహకులు ఎవరికి వారు ప్రత్యేకతను చాటుకొనుటకు పోటీలు పడ్డారు. దాంతో జాతరకు ప్రత్యేకత సంతరించుకుంది.

## నూతన కౌంటర్లను పరిశీలించిన ఇఓ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నూతనంగా నిర్మిస్తున్న కౌంటర్లను మంగళవారం ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో అన్నిసేవలను ఆన్‌లైన్‌లో పొందు పరచటమే కాకుండా ఆలయం నాలుగు గోడల మధ్య ఎలాంటి కౌంటర్లు ఉండకూడదనే లక్ష్యంతో రూ.1.3కోట్లతో ఆలయ ప్రహారీ గోడల పక్కనే ఒకటవ గోపురం, రెండవ గోపురం మధ్య వివిధ సేవలతో పాటు రాహుకేతుదోష నివారణ టిక్కెట్లును అందించేందుకు 8 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇఓ బాపిరెడ్డి మాట్లాడుతూ భక్తులు నిరీక్షించకుండా సత్వర దర్శనం కోసం చర్యలు తీసుకుంటు న్నామన్నారు. కొత్త కౌంటర్లలో రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లుతో పాటు ప్రత్యేక ప్రవేశ దర్శనం, అంతరాలయ దర్శనం టిక్కెట్లు జారీ చేయబడుతుందని ఇఓ తెలిపారు.

## వందరోజుల ప్రణాళికను అమలు చేయాలి!

తొట్టంబేడు, డిసెంబరు 9 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో నూరు శాతం ఫలితాల సాధనకు వంద రోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఎఓ డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు పిలుపు నిచ్చారు. సమగ్ర శిక్ష తిరుపతి జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సారథ్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వందరోజుల ప్రణాళిక కార్యక్రమం పాఠశాలలో అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ధేశించుకొని నూరు రోజుల ప్రణాళికను క్రమశిక్షణతో పాటిస్తే వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తారనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మండల విద్యాశాఖాధికారి బాలయ్య, సమగ్ర శిక్ష ఎపిఓ డాక్టర్ సుధాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




మంత్రి అనితకు దుర్గమ్మ ప్రసాదం అందిస్తున్న దృశ్యం

# భవానీ దీక్షల ఏర్పాట్లు పరిశీలించిన హోంమంత్రి

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 9 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుండి 15 వరకు జరగబోయే శ్రీ భవానీ దీక్షల విరమణలకోసం జరుగుతున్న ఏర్పాట్లను హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం పరిశీలించారు. లడ్డూ ప్రసాదం పోటును, అన్నదాన కేంద్రం, హోమగుండాలు, కేశఖండనశాల తదితర ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం కమాండ్ కంట్రోల్‌రూంలో అధికారులతో సమీక్ష, సమావేశం నిర్వహించి పలు ఆదేశాలిచ్చారు. ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి, అన్ని శాఖల అధికారులతో సమావేశంలో హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పలు సూచనలందించి భవానీ దీక్షల విరమణలకు సమన్వయంతో అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసి దీక్షల విరమణలు విజయవంతం చేయాలన్నారు.

### ఆర్‌జెసి పరిశీలన

శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ భవానీ దీక్షల విరమణల కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆర్‌జెసి వెంద్ర త్రినాథ రావ్‌కు మంగళవారం పరిశీలించారు. లడ్డూ ప్రసాదం పోటును, అన్నదాన కేంద్రం, హోమగుండాలు, కేశఖండన శాల తదితర ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయనకు ఇఓ, ఛైర్మన్‌లు ఏర్పాట్ల వివరాలు తెలిపారు.

# వాడపల్లి వెంకన్న ఆలయ ట్రస్ట్‌బోర్డు నియామకం

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 9 ప్రభాతవార్త: కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిల్లా వాడపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి 17మంది పాలకమండలి సభ్యులను ప్రభుత్వం నియమించింది. ముదునూరి వెంకటరాజు, చలుమూరి రాంబాబు, గంగవరపు పద్మావతి, కాసా ఛాముండేశ్వరి, కొల్లుబోయిన శ్రీనివాసరావు, పెండెం కుమారి, పెంద్యాల భవాని, సలాది నాగేశ్వరావు, సారెల్ల సరిత, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యన్నారాయణ, తమ్మన సాయిప్రసాద్, ఎల్లమిల్లి చంద్రకుమారి, కొండపల్లి రామచంద్రరావు, శిష్టా సూర్యకుటుంబరావు, దాలిపర్తి శ్రీలక్ష్మీ, గోసాల అప్పలనరసలను సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీరు రెండేళ్ళపాటు పదవిలో ఉంటారని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా పాలకమండలి సభ్యులు 17మందిలో తొమ్మిది మంది మహిళలకు చోటు కల్పించారు.

# గోదావరి డెల్టాకు పూర్వవైభవం

### జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు

సచివాలయం, డిసెంబరు 9 ప్రభాతవార్త: గోదావరి డెల్టా ముంపు సమస్యల పరిష్కరించడంతోపాటు, ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, దీనికోసం డెల్టా ప్రాంతంలో లైడార్ సర్వే కోసం రూ.13.4కోట్లు మంజూరు చేశామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై సంబంధిత ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ డిసెంబర్‌కు గోదావరి జిల్లాల్లో ముంపు సమస్య, లాకులు, గేట్ల మరమ్మతు_లకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీని ఆదేశించారు. గత ప్రభుత్వంలో నిధులు ఉన్నా కూడా కాల్వలు, డ్రైన్లలో మట్టి తీయకపోగా, లాకులు షట్టర్లకు కనీసం గ్రీజు పెట్టడానికి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఇప్పటికే ధవళేశ్వరం బ్యారేజికి కొట్ట గేట్లను ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.150 కోట్లు మంజూరు చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, గోదావరి డెల్టా సిస్టమ్ సిఈ, ఎస్ఈ, ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.




# స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనానికి వైద్యనిపుణులతో టాస్క్‌ఫోర్స్

- అపరిశుభ్రతే అసలు జబ్బు... ప్రజల్లో చైతన్యం పెంచాలి
- ప్రభుత్వ చర్యలతో 48 శాతం తగ్గిన అంటువ్యాధులు
- డెంగ్యూ 56 శాతం, మలేరియా 11 శాతం, చికున్ గున్యా 46 శాతం తగ్గుదల
- సీజనల్ వ్యాధులను పూర్తిగా కట్టడి చేయాలి
- వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనం చేసేందుకు, భవిష్యత్‌లో దీన్ని పూర్తిగా నివారించేందుకు జాతీయ స్థాయి వైద్య నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేశించారు. సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షి ంచారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ తీవ్రత, దాని బారిన పడినవారికి అందుతోన్న వైద్య సాయంపై సమీక్ష చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,592 మంది స్క్రబ్ టైఫస్ బారిన పడ్డారని సీఎంకు అధికారులు వివరించారు. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 420 కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ వ్యాధి కారణంగానే ప్రాణాలు పోతున్నట్లు ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదని చెప్పారు. చనిపోయిన 9 కేసుల్లోనూ కాజ్ ఆఫ్ డెత్‌పై పరిశీలన జరిపామని... స్క్రబ్ టైఫస్ వల్లనే చనిపోయారని ఎక్కడా నిర్ధారణ కాలేదని అధికారులు వివరించారు. ఇతర ఆరోగ్య సమస్యలు, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా ఆ 9 మంది చనిపోయినట్లు అధికారులు సీఎంకు తెలియజేశారు. ప్రజలు స్క్రబ్ టైఫస్ భారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని... వ్యాధి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో స్క్రబ్ టైఫస్ ప్రభావం ఉందని... ఈ వ్యాధికి సంబంధించిన కేసుల్లో ఏపీ 8వ స్థానంలో ఉందని తెలిపారు. తమిళనాడు, ఒడిస్సాలలో 7 వేలు చొప్పున కేసులు ఉన్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్‌ను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇదే సమయంలో జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ టాస్క్ ఫోర్స్ క్షేత్రస్థాయిలో పర్యటన ద్వారా ఇచ్చే నివేదికను అమలు చేయడంతో వ్యాధిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**48శాతం తగ్గిన సీజనల్ వ్యాధులు**

సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడాది కాలంగా తీసుకున్న ముందస్తు చర్యలతో సీజనల్ వ్యాధులు 48 శాతం మేర తగ్గినట్లు తెలిపారు. 2024 సంవత్సరంలో 5,555 డెంగ్యూ కేసులు రాగా... ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 2,452 కేసులు మాత్రమే వచ్చా యన్నారు. ఈ మేరకు డెంగ్యూ కేసులు 56 శాతం తగ్గాయని తెలిపారు. గత ఏడాది 7,871 మంది మలేరియా బారినపడగా... ఈ ఏడాది 7,010కి మలేరియా సోకిందన్నారు. మలేరియా కేసుల్లో 11 శాతం తగ్గుదల కనిపించదని వివరించారు. చికున్ గున్యా గత ఏడాది 266 కేసులు రాగా... ఈ ఏడాది 142 వచ్చాయని, చికున్ గున్యా కేసులు 46.5 శాతం తగ్గినట్లు అధికారులు వివరించారు. జపనీస్ ఎన్సెఫాలిటిస్ కేసులు 11 నుంచి 2కు తగ్గినట్లు తెలిపారు. పరిశుభ్రత పెంపు, సీజనల్ వ్యాధులపై నిరంతర ప్రచారం, విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించడం జరిగింద న్నారు. ముందు జాగ్రత్తలు కారణంగా సీజనల్ వ్యాధులు 48 శాతం మేరకు తగ్గినట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**అపరిశుభ్రతే అసలు జబ్బు....**

**ప్రజల్లో చైతన్యం పెంచాలి**

అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులను సున్నా స్థాయికి తీసుకురావాలన్నారు. అంతా కలిసి పనిచేస్తే ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చని సీఎం తెలిపారు. సమాజంలో అతిపెద్ద జబ్బు అపరిశుభ్రతే అని, దీన్ని మార్చగలిగితే అనేక వ్యాధులను దూరం చేయవచ్చని సీఎం అన్నారు. అనేక వ్యాధులకు కారణమైన అపరిశుభ్రతను దూరం చేయాలని, ప్రజల్లో నిరంతరం చైతన్యం నింపాలన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల నివారణకు మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమీక్షలో వైద్యారోగ్య శాఖ సెక్రటరీ సౌరబ్ గౌర్, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్, ఎన్టీఆర్ వైద్యసేవ సీఈవో దినేష్ కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ గిరీశా పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో రూ.84 కోట్ల నిధులతో మంచినీటి పైపులైన్ల విస్తరణ

### - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట, డిసెంబరు 9 ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో రూ.84 కోట్ల నిధులతో మంచినీటి పైపులైన్ల విస్తరణ పనులకు శ్రీకారం చుడుతూ అమృత్ 2.0 అండ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యుఐడిఎఫ్)తో చేపడుతున్న ప్రాజెక్టు అమలుకు శ్రీకారం చుడుతూ సోమవారం ఇంజనీరింగ్ అధికారులు సర్వే పనులు ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కూటమి కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు హెడ్ వాటర్‌వర్క్స్‌లో సమీక్షించారు. పట్టణ ప్రజలకు భవిష్యత్తులో కూడా ఎలాంటి మంచినీటి ఎద్దడి లేకుండా శుద్ధమైన కృష్ణా జలాల సరఫరాను మరింత మెరుగుపర్చేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక పనులు వచ్చే సంవత్సరం జనవరి రెండో వారం సంక్రాంతి పండుగ నుండి యుద్ధప్రాతిపదికన మొదలవుతాయని చెప్పారు. దాదాపు 60 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసివున్న పాత పైపులైన్లను మార్చాల్సిన మార్గాలు, కొత్త రిజర్వాయర్లు ధనంబోడు కాలనీ, చెరువుబజార్, శాంతి నగర్, గురుకులపాఠశాల ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. రాబోవు 50 సంవత్సరాల వరకు పట్టణవాసులకు సరిపడ మంచినీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలనే లక్ష్యంతో ఈ చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామన్నారు. ఈ క్రమంలో మంచినీటి పంపింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన 100 హెచ్‌పి సామర్థ్యం కలిగిన మూడుకొత్త మోటార్లను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాలుగు కొత్త రిజర్వాయర్లు, కొత్త పైపులైన్లు, ఆధునాతన మోటార్లతో వేసవిలో కూడా నీటి సమస్యలు తలెత్తకుండా సరఫరా కొనసాగించే పరిస్థితులను తీసుకువస్తున్నామన్నారు. యుఐడిఎఫ్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు పనుల నాణ్యత విషయంలో రాజీపడకుండా, పారదర్శకతతో నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తిచేయాలని ఆదేశించినట్లు చెప్పారు. పనులు జరిగేప్పుడు రోడ్లు తవ్వాల్సి ఉంటుందని ఈ అసౌకర్యాన్ని భరించాల్సి ఉంటుందని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈప్రాజెక్టు ద్వారా 95 కిలోమీటర్ల పైపులైన్లు, కొత్తగా 6,000 మంచినీటి కుళాయిలు మంజూరు చేస్తామన్నారు. 2058వ సంవత్సరం వరకు పెరిగే జనాభాను కూడా దృష్టిలోపెట్టుకుని పైపులైన్లు విస్తరిస్తున్నామన్నారు. నేడు 6 మిలియన్ లీటర్ల నీటి ప్రతిరోజూ సరఫరా చేస్తున్నామని ఈప్రాజెక్టు ద్వారా 12 మిలియన్ లీటర్లకు సామర్థ్యం పెంచుతున్నామని, ఈ పనులను 7 సంవత్సరాలపాటు మేఘా సంస్థ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని వివరించారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు, ఇఇ వెంకటేశ్వం`రెడ్డి, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు, ఏఇ హనుమంత రావు, మున్సిపల్ అధికార యంత్రాంగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### హస్తకళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు

# వినూత్న కార్యక్రమాలు

### - ఎపిహెచ్‌డిసి ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: హస్తకళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు, సాధికారత సాధించేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని ఏపీ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ (ఎపిహెచ్‌డిసి) ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. ఈ క్రమంలో వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ హస్తకళా వారోత్సవాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజయవాడ గాంధీనగర్ లేపాక్షి ఎంపోరియంలో జాతీయ హస్తకళా వారోత్సవాల్లో భాగంగా మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల పదిన వైఎస్ఆర్ కడప జిల్లా ఒనిపెంటలో గురుశిష్య హస్త్‌శిల్ప్ ప్రశిక్షణ్ ప్రోగ్రామ్ (జిఎస్‌హెచ్‌పిపి) ద్వారా 30 మంది హస్తకళాకారులకు ఇత్తడి, కంచులోహపు వస్తువుల తయారీలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 12న పల్నాడు జిల్లా దుర్గిలో 30 మంది కళాకారులకు డిజైన్ వర్క్‌షాప్, 13న తిరుపతి జిల్లా మాధవమాల, శ్రీకాళహస్తిలో కలప చెక్క కళాకారులకు, 14న అనకాపల్లి జిల్లా కెడిపేటలో 50 మంది కళాకారులకు టూల్‌కిట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 15 నుంచి 21 వరకు రాజమహేంద్రవరంలో 40 మంది కళాకారులతో ఏడు రోజుల గాంధీ శిల్ప్ బజార్, 17న నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 50 మంది శిలా శిల్పకళాకారులకు టూల్‌కిట్ల పంపిణీ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ విసి అండ్ ఎమ్‌డి ఎం.విశ్వ, లేపాక్షి ఒఎస్‌డి ఐవి లక్ష్మీ మ్రనాథ్, ఎంపోరియం మేనేజర్ ఎం.సురేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల జీతాల బకాయిలు త్వరలో చెల్లింపు

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అనేక మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల జీతాల బకాయిలను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని ఆ శాఖ మంత్రి పి నారాయణ హామీ ఇచ్చారు. అమరావతిలోని సిఆర్‌డిఏ కార్యాలయంలో మంత్రిని, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమా మహేశ్వరరావు కలిసి ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గత 3 నుంచి 4 నెలలుగా మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గూడూరు, బేతంచర్ల, నాయుడు పేట మున్సిపాల్టీల్లో 4 నెలలుగా, ధర్మవరంలో 3 నెలలుగా జీతాల బకాయిలు ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా వైఎస్ఆర్ కడప, హిందూపురం, పుట్టపర్తి, తాడేపల్లిగూడెం, తణుకు, సూళ్లూరుపేట మున్సిపాల్టీల్లో నవంబరు నెల జీతాలు నేటికీ చెల్లించలేదని మంత్రికి వివరించారు. జులై సమ్మె కాలం జీతం చెల్లింపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పిల్లలకు ఉద్యోగాలు, రిటైర్మెంట్ వయోపరిమితి 62 ఏళ్లకు పెంపు, సంక్షేమ పథకాలు తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యలన్నింటి పరిష్కరిస్తామని, వారి ప్రయోజనాలను పరిరక్షిస్తామని మంత్రి నారాయణ హామీనిచ్చారు.

# వెబ్‌సైట్‌లో లైబ్రరీ, సమాచార సైన్స్ పరీక్ష హాల్ టిక్కెట్లు

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: గంథాలయ, సమాచార సైన్స్ (సిఎల్ఎస్‌సి) పరీక్ష హాల్ టిక్కెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కెవి శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు. అభ్యర్థులు ప్రభుత్వ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నుంచి 20 వరకు జరగనున్న ఈ పరీక్ష గుంటూరు, కడప కేంద్రాల్లో మాత్రమే నిర్వహిస్తామని వెల్లడించారు.




# కలువాయిలో రిలే నిరాహారదీక్షలు

కలువాయి (నెల్లూరు), డిసెంబరు 9 ప్రభాతవార్త: ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఉండే కలువాయి మండలాన్ని గూడూరు డివిజన్ తిరుపతి జిల్లాలో కలిపేందుకు ప్రభుత్వ గెజిట్ విడుదల చేసినప్పటి నుండి కలువాయి ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈక్రమంలో మంగళవారం నుండి రిలే నిరాహారదీక్షను ప్రారంభించారు. వ్యాపారస్తులు, ఉద్యోగ సంఘాల నాయకులు రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొని సేవ్ కలువాయి అంటు నినాదాలు చేశారు.

**సిఎం దృష్టికి తీసుకొని వెళ్తా : కురుగొండ్ల**

కలువాయి సేవ్ నినాదంతో జరుగుతున్న ఆందోళనలను వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ దృష్టికి తీసుకొని వెళ్ళేందుకు మంగళవారం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు చల్లా రఘురామిరెడ్డి ఆద్వర్యంలో టిడిపినాయకులు జెఏసి నాయకులు గ్రామ ప్రజలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా శాసనసభ్యులను కలిసి ప్రభుత్వం నుండి విడుదలైన గెజిట్ ప్రజలకు అసౌకర్యంగా ఇబ్బంది కరంగా ఉండడంతో ఇందుకు వ్యతిరేకంగా మండలంలో చేస్తున్న నిరసనలను ప్రజా వ్యతిరేక సంతకాలను, వినతి పత్రాలను కురుగొండ్లకు అందజేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని వెళతానని న్యాయం చేకూరే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపినట్లు అధికార పార్టీ నాయకులు తెలిపారు.



# కాకుటూరు వద్ద రోడ్డు ప్రమాదం

వలేటివారిపాలెం (నెల్లూరు), డిసెంబరు 9 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా వలేటివారిపాలెం మండలం కాకుటూరు హెరిటేజ్ సమీపాన నేషనల్ హైవే 167బి వద్ద మంగళవారం రెండు కార్లు డీకొన్నాయి. తీవ్ర ప్రమాదం తృటిలో తప్పిపోయింది. రెండు కార్లు తిరగబడ్డాయి. అయినా కారులోని ప్రయాణికులు స్వల్పగాయాలతో బ్రతికి బయటపడ్డారు. క్షతగాత్రులు కందుకూరు, ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. కందుకూరు నుంచి వలేటివారిపాలెం హైస్కూలు హెచ్‌ఎం కమలకుమార్, ఉపాధ్యాయులు ఐజాక్, బ్రహ్మయ్య, కుమార్, రామారావులు కారులో వలేటివారిపాలెం వైపు వెళ్తున్నారు. అదే సమయాన నూకవరం నుంచి కందుకూరువైపుకు వెళ్తున్న మరో కారుతో ప్రమాదం జరిగింది. దీంతో రెండు కార్లు తలకిందులయ్యాయి. ఈ ప్రమాదంలో ఉపాధ్యాయులందరికి స్వల్పగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను కందుకూరు ఏరియా వైద్యశాలలో చేర్పించారు. డాక్టర్ కళ్యాణ్ వైద్యసేవలు అందించారు. అయినా మెరుగైన వైద్యం కావాలని క్షతగాత్రులను పలువురు ప్రైవేటు వైద్యశాలలకి తరలించారు. గుడ్లూరు సీఐ మంగారావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 11న విజయవాడలో బిసి మహా సదస్సు

### భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్


విజయవాడ, డిసెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాజకీయ భవిష్యత్తును, బీసీల తలరాతను మార్చే చారిత్రాత్మక ఏపీ బీసీ మహా సదస్సు చర్చకు సర్వం సిద్ధమైందని భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ప్రకటించారు. డిసెంబర్ 11న విజయవాడలో జరగనున్న ఈ సదస్సు, బీసీల హక్కుల సాధనలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యాలను, లక్ష్యాలను వివరిస్తూ ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మహా సదస్సు ఏ ఒక్క పార్టీకో, ఏ ఒక్క వర్గానికో సంబంధించింది కాదని, ఇది యావత్ ఆంధ్రప్రదేశ్‌లోని బీసీలందరిదీ అని రామచంద్ర యాదవ్ స్పష్టం చేశారు. అందుకే, రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులకు, బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న నాయకులకు, బీసీ సంఘాలు, కుల సంఘాల నాయకులకు, మేధావులకు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు రాజకీయాలకు అతీతంగా ఆహ్వానించామని ఆయన తెలిపారు. బీసీల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# వికసిత్ భారత్‌కు 'వందేమాతరం' మార్గదర్శనం

### బెంగాల్ ఎన్నికలతో అనుసంధానం సరికాదు

### జాతీయ స్ఫూర్తిని పెంపొందించే అమరగీతం

### రాజ్యసభలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా



న్యూఢిల్లీ, డిసెంబరు 9: వందే మాతరం భారతీయుల దేశభక్తి భావనకు ప్రతీక అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన అని వందేమాతరం గీతాన్ని అభివర్ణించారు. రాజ్యసభలో వందేమాతరంపై చర్చను ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి అమిత్ సా 'బానిసత్వ కాలంలో అనేక దేవాలయాలు, విశ్వవిద్యాలయాలు, కళా కేంనరదాలు, మన వ్యవసాయ వ్యవస్థలు, మన విద్యా వ్యవస్థలు, అనేక గ్రంథాలయాలు ధ్వంసమయ్యాయి. కూల్చివేయ బడ్డాయి. ఈ భౌతిక సంస్థలు నాశనమైనప్ప టికీ మన సంస్కృతి, దాని స్ఫూర్తిని ఈ దేశ ప్రజల హృదయాల నుండి తొలగించలేకపోయాయి. ఆ స్ఫూర్తిని తిరిగి మేల్కొల్పడం, దానిని పునర్వ్యవస్థీకరించడం, బలోపేతం చేయడం అవసరం' అని అమిత్ షా అభిప్రా యపడ్డారు. వందే మాతరంపై ప్రత్యేక చర్చను బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలతో అనుసంధానం చేయడం తప్పని మండిపడాడ్డరు.

బంకిం చంద్ర చట్టోపాధ్యాయ బెం గాల్‌కు చెందినవారు అయినా, వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాలేదని చెప్పారు. మొత్తం దేశాన్ని, విదేశాల్లోని స్వాతంత్ర్య సమరయోధులను కూడా ప్రేరేపించిందని పేర్కొన్నారు. "ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే" అని అమిత్ షా అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవం పెంపొందేలా యువతకు, రాబోయే తరాలకు దీని చరిత్రను, భావజాలాన్ని అవగాహన చేయడం కీలకమని తెలిపారు. వందే మాతరం స్ఫూర్తి 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గదర్శకం అవుతుందని అన్నారు.

ప్రతిపక్ష విమర్శలకు సమాధానం: ఈ చర్చను బెంగాల్ ఎన్నికలతో అనుసంధానిస్తున్న ప్రతిపక్షాలపై స్పందిస్తూ, "ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు తమ ఆలోచనను మరోసారి పునరాలోచించాలి. దేశభక్తిని రాజకీయ కళ్లజోడుతో చూడకూడదు" అని షా తీవ్రంగా విమర్శించారు. వందే మాతరం గీతం స్ఫూర్తి గతంలో అందించిన శక్తి భవిష్యత్తులో కూడా భారత అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు.

షా వర్సెస్ ఖర్గే: వందేమాతరంపై ప్రత్యేక చర్చలో వందే మాతరం గీతం ప్రాముఖ్యాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా వివరిస్తూ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ గీతం 150ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని జరిగిన చర్చపై కొన్ని పార్టీలు వ్యక్తం చేసిన అనుమానాలకు సమాధానాలిచ్చారు. అప్పట్లో వందేమాతరం పాడిన వారిని ఇందిరా గాంధీ జైలులో పెట్టారని అమిత్ షా ఆరోపించారు. దీనిపై ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు. '1921లో మహాత్మా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగా, వేలాది మంది కాంగ్రెస్ స్వాతంత్ర్య సమర వీరులు వందే మాతరం నినాదాలు చేస్తూ జైళ్లకు వెళ్లారు. కానీ అప్పటి మీ సిద్ధాంత పూర్వీకులు ఎక్కడ ఉన్నారు? వారు బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు. మీ చరిత్ర అదే' అనిఖర్గే విమర్శించారు. ప్రధాని మోడీ తరచూ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని, అమిత్ షా కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

# రహదారుల అభివృద్ధికి రూ.2,123 కోట్లు విడుదల

గన్నవరం, డిసెంబరు 9 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి మొదటి విడతలో ప్రభుత్వం రూ.2,123కోట్లు విడుదల చేసింది. రాష్ట్రంలోని 26 జిల్లాల పరిధిలో మొత్తం 1,299 రహదారుల అభివృద్ధికి ఈనిధులు వెచ్చించనున్నారు. 4,007కిలోమీటర్ల మేర రహదారుల మరమత్తులు, కొత్తరోడ్ల నిర్మాణాలకు సంబంధించి నిధులు విడుదల చేసారు.

10-12pg10.qxdo/p:10-12pg10.qxd 1/1/02 6:08 AM Page 1



## ఫిడే సర్క్యూట్‌లో..
# అగ్రస్థానంలో ప్రజ్ఞా



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన ప్రజ్ఞానంద రమేష్‌బాబు ఫిడే సర్క్యూట్ 2025లో విజేతగా ప్రకటించబడ్డాడు. తద్వారా వచ్చే ఏడాది జరిగే క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో పాల్గొనే ఏకైక భారతీయుడిగా అర్హత సాధించాడు. ఈ సంవత్సరం భారత్ నుండి అత్యంత విజయవంతమైన పురుష ఆటగాడిగా చెన్నైకి చెందిన యువ గ్రాండ్‌మాస్టర్ నిలిచాడు. టాటా స్టీల్ మాస్టర్స్, సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ రొమేనియా, ఉజ్‌చెస్ కప్ మాస్టర్స్, లండన్ చెస్ క్లాసిక్ ఓపెన్‌లలో టైటిళ్లను గెలుచుకున్నాడని తెలియజేస్తూ, క్రీడల ప్రపంచ పాలక సంస్థ ఫిడే ప్రకటించింది. మరియు స్టెపాన్ అవగ్యాన్ మెమోరియల్ మరియు 12వ సింక్‌ఫీల్డ్ కప్‌లో రెండవ స్థానంలో నిలిచాడు. కాగా ఫిడే సర్క్యూట్ 2025లో, ప్రజ్ఞ 115.17 స్కోరుతో ముగించగా, నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరి 81.18 స్కోరుతో రెండవ స్థానంలో, నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్ 71.61 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. ఫాబియానో కరునా 65.55 స్కోరుతో, మాథియాస్ బ్లూబామ్ 83.94 స్కోరుతో ఐదవ స్థానంలో నిలిచారు. ఇదే సమయంలో ముగ్గురు భారతీయ మహిళలు దివ్య దేశ్‌ముఖ్, కోనేరు హంపి, ఆర్. వైశాలి వచ్చే ఏడాది మహిళా అభ్యర్థులకు అర్హత సాధించారు

# అర్జున్ చేతిలో కార్ల్‌సెన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌లో ఎరిగైసి అర్జున్ మాగ్నస్ కార్ల్‌సెన్‌ను ఓడించి, రౌండ్‌రాబిన్ దశలో మూడో స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికాలోని గ్రూట్‌బోస్ ప్రైవేట్ నేచర్ రిజర్వ్‌లో జరుగుతున్న ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్ రౌండ్‌రాబిన్ దశలో అర్జున్ మాగ్నస్ కార్ల్‌సెన్‌ను ఓడించాడు. ఫిడే ప్రపంచ కప్ విజేత జావోఖిర్ సిందరోవ్, లెవాన్ అరోనియన్ వరుసగా 5.5 మరియు 5 పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. ఏడు రౌండ్ల తర్వాత అర్జున్ 4.5 పాయింట్లను సాధించాడు. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన ముగ్గురు ఆటగాళ్ల క్వార్టర్ ఫైనల్స్‌లో తమ ప్రత్యర్థులను ఎంచుకునే అవకాశం లభిస్తుంది. మొదటి ఎంపిక సిందరోవ్‌కు ఉంటుంది. భారత గ్రాండ్‌మాస్టర్ నాకౌట్‌లలో విన్సెంట్ కీమర్‌తో తలపడనుండగా, కార్ల్‌సెన్ ఫాబియానో కరువానాతో తలపడనున్నాడు. ఏడాది పొడవునా సాగే ఈ పర్యటనలో ఇది ఐదవ ఈవెంట్. గతంలో జర్మనీ, ఫ్రాన్స్, యుఎస్‌లలో ఈ పోటీలు జరిగాయి. ఫైనల్స్‌లో విజేత 2025 ఫ్రీస్టైల్ చెస్ ఛాంపియన్‌గా నిలిచిపోతారు.

## ప్రపంచ కప్ ఫైనల్స్..
# రెండు స్వర్ణాలు సహా ఆరు పతకాలు
### ముగిసిన భారత్ ప్రచారం

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత జోరావర్ సింగ్ సంధు పురుషుల ట్రాప్ ఫైనల్‌లో మొదటి 10 లక్ష్యాలలో ఏడు హిట్‌లతో ఏడవ స్థానంలో నిలిచాడు. దీంతో భారత్ అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్, ప్రపంచ కప్-2025 ఫైనల్స్‌లో రెండు బంగారు పతకాలతో సహా మొత్తం ఆరు పతకాలతో తమ రెండవ అత్యుత్తమ ప్రచారాన్ని ముగించింది. దోహాలోని లుసైల్ షూటింగ్ కాంప్లెక్స్‌లో జరిగిన నాలుగు




వ్యక్తిగత షాట్‌గన్ ఫైనల్స్‌కు హాజరైన ముగింపు షాట్‌గన్ డేలో జోరావర్ 30షాట్‌ల ఫైనల్‌లో, అతను తన పేలవ ప్రదర్శనతో నిష్క్రమించాడు. ఈ పోటీలో మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో భారత్ సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ అద్భుతమైన స్వర్ణం సాధించడం, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో సురుచి ఫోగట్ పోడియం చేరుకోవడం ఉన్నాయి. ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ తొలిసారిగా డబుల్ పోడియం ఫినిషింగ్‌ను నమోదు చేసింది. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, పురుషుల 25 మీటర్ల రాపిడ్‌ఫైర్ పిస్టల్‌లో అనిష్ భన్వాలా ఇతర రజత విజేతలు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ సామ్రాట్ రాణా ఏకైక కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. సీజన్ ముగింపు పోటీల ప్రారంభ పోటీ రోజున దోహాలోని లుసైల్ షూటింగ్ కాంప్లెక్స్‌లో జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల ఈవెంట్‌లో వరుసగా స్వర్ణం, రజతం గెలుచుకున్న భారత అరంగేట్ర క్రీడాకారులు సురుచి ఫోగట్, సైన్యమ్ అతిపెద్ద సంచలనం సృష్టించారు.

## డబ్ల్యూటిటి ఫైనల్స్..
# చైనీస్ జంటతో మనుష్, దియా డ్రా

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి ఫైనల్స్ 2025, గ్రూప్ ఎలోని చైనీస్ జంటలతో జరిగిన కఠినమైన పోరులో భారత్ మ్యాచ్ డ్రా గా ముగిసింది. ఫైనల్స్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్ షా-దియా చిటాలే ఇద్దరు చైనీస్, హాంకాంగ్ జోడీలతో తలపడ్డారు. ఈ ఈవెంట్‌కు అర్హత సాధించిన ఏకైక భారతీయులు వీరే. చైనాకు చెందిన అనుభవజ్ఞులు మాన్ కుయ్/లిన్ షిడాంగ్-వాంగ్ చుకిన్/సన్ యింగ్షా ఒకే గ్రూప్‌లో ఉన్నారు. 2025 టేబుల్ టెన్నిస్ సీజన్ ముగింపునకు సంబంధించి ఈ నెల 10 నుండి 14 వరకు హాంకాంగ్‌లో టైటిల్



కోసం పోటీ జరగనుంది. ఇందులో టాప్ 8 జతల మధ్య గట్టి పోటీ ఉంటుంది. డబ్ల్యూటిటి కంటెండర్ ట్యూనిస్‌లో రెండు ఫైనల్స్, ఒక టైటిల్‌తో మనుష్-దియా విజయం తర్వాత, భారత్ ఫైనల్స్‌లో ప్రాతినిధ్యం వహించడం ఇదే మొదటిసారి. ఇప్పుడు గ్రూప్ ఎ లో టాప్ సీడ్ కువాన్/లిన్‌తో సహా మూడు ఉన్నత ర్యాంక్ జంటలతో భారత్ ద్వయం పోటీ పడనుంది. సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాలంటే టాప్2లో స్థానం సంపాదించాల్సి ఉంది.



## భారత్, సౌతాఫ్రికా టి-20ల్లో..
# అత్యధిక సిక్సర్ల హీరోస్
### టాప్ 5లో సూర్య, సంజు, తిలక్

**న్యూఢిల్లీ:** భారతదేశం మరియు దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ప్రారంభమైంది. ఈ రెండు దేశాల మధ్య గత టీ20 మ్యాచ్‌ల్లో టీమిండియాదే ఆధిపత్యంగా ఉంది. ఈ రెండు దేశాలు ఇప్పటివరకు మొత్తం 31 మ్యాచ్‌లు జరిగాయి. అయితే భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన టీ20 మ్యాచ్‌లలో అత్యధిక సిక్సర్లు బాదిన ఐదుగురు ఆటగాళ్లు ఉన్నారు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ డేవిడ్ మిల్లర్ 2011 నుండి 2024 మధ్య 25 టి20 మ్యాచ్‌లు ఆడి, 34.93 సగటుతో 524 పరుగులు చేశాడు. ఈ కాలంలో, ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ 35 సిక్సర్లు మరియు 29 ఫోర్లు కొట్టాడు. టీ20 ఫార్మాట్‌లో భారతదేశంపై మిల్లర్ ఒక సెంచరీ మరియు రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. అలాగే 2018 నుండి 2024 మధ్య, దక్షిణాఫ్రికా ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ 14 టీ20 మ్యాచ్‌ల్లో 25 సిక్సర్లు కొట్టాడు, మూడు అర్థ సెంచరీలతో సహా 26.30 సగటుతో 342 పరుగులు చేశాడు. ఇక టీమిండియా విధ్వంసక బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్ 2022 మరియు 2024 మధ్య దక్షిణాఫ్రికాతో 11 టీ20 మ్యాచ్‌లు ఆడి, 41.33 సగటుతో 372 పరుగులు చేశాడు. ఈ కాలంలో సూర్య 24 సిక్సర్లు బాదాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ ఈ జట్టుపై ఒక సెంచరీ మరియు నాలుగు హాఫ్ సెంచరీలు చేశాడు. భారత ఆటగాడు తిలక్ వర్మ దక్షిణాఫ్రికాతో ఇప్పటివరకు ఆరు టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 21 సిక్సర్లు బాదాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ ఈ ఆరు మ్యాచ్‌ల్లో 77.25 సగటుతో 309 పరుగులు చేశాడు, అందులో 120 నాటౌట్‌గా నిలిచాడు. తిలక్ వర్మ ఈ జట్టుపై రెండు సెంచరీలు చేశాడు. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ సంజు సామ్సన్ ఇప్పటివరకు దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 72 సగటుతో 216 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతను 19 సిక్సర్లు మరియు 13 ఫోర్లు కొట్టాడు. దక్షిణాఫ్రికాపై సంజు రెండు సెంచరీలు చేశాడు.

# నష్టాలను వీడని సెన్సెక్స్, నిఫ్టీ




**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు పతనమయ్యాయి. దీనికితోడు, భారత బియ్యంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సుంకాలు విధించవచ్చనే వార్తలు సెంటిమెంట్‌ను మరింత బలహీనపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బిఎస్ఇ సెన్సెక్స్ 436.41 పాయింట్లు నష్టపోయి 84,666.28 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 120.90 పాయింట్లు క్షీణించి 25,839.65 వద్ద ముగిసింది. ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, టాటా స్టీల్, మారుతీ సుజుకీ, టిసిఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి హెవీవెయిట్ షేర్లు 4.6 శాతం వరకు నష్టపోయాయి. అయితే, ఎటర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్, బిఇఎల్, ఎస్బీఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసి సూచీలకు కొంత మద్దతు ఇచ్చాయి. ప్రధాన సూచీలు నష్టపోయినప్పటికీ, బ్రాడర్ మార్కెట్లు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 0.32 శాతం, స్మాల్ క్యాప్ సూచీ 1.14 శాతం లాభపడ్డాయి. నిఫ్టీ ఐటీ, ఆటో, ఫార్మా సహా చాలా రంగాల సూచీలు దాదాపు 1 శాతం మేర నష్టపోయాయి. అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, లాభాల స్వీకరణ మార్కెట్లపై ఒత్తిడి పెంచుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. సమీప భవిష్యత్తులో సెంట్రల్ బ్యాంకుల నిర్ణయాలు, కరెన్సీ కదలికలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహాలు మార్కెట్ గమనాన్ని నిర్దేశిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, డాలర్‌తో పోలిస్తే రూపాయి 23 పైసలు బలపడి 89.88 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మారెనకట్‌లో బ్రెంట్‌ముడిచమురు బ్యారెల్ ఒక్కంటికి 62.71 డాలర్లవద్ద కొనసాగుతుంటే ఔన్స్ బంగారం ధరలు 4206 డాలర్లవద్ద కొనసాగుతోంది.

# నెట్‌ఫ్లిక్స్ డీల్‌లో ట్రంప్ లిటిగేషన్!




**వాషింగ్టన్, డిసెంబరు 9:** నెట్‌ఫ్లిక్స్ వార్నర్‌బ్రదర్స్ మధ్య జరిగిన భారీ డీల్‌పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నజర్ పడింది. ఆయన కుటుంబం ఆసక్తిచూపిస్తోంది. ట్రంప్ సర్కారుతో బంధం ఉన్న పారమౌంట్ స్కైడాన్స్ వార్నర్‌బ్రదర్స్ కోసం 108.4 బిలియన్ డాలర్ల బిడ్ వేసింది. ఈ బిడ్‌వెనుక ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ ఉన్నట్లు తెలుస్తోంది. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ టివి, సినిమా స్టూడియోలు, స్ట్రీమింగ్ విభాగం కొనుగోలుచేసేందుకు నెట్‌ఫ్లిక్స్,కామ్‌కాస్ట్ కార్పొరేషన్, పారమౌంట్ సంస్థలు పోటీపడ్డాయి. ఈ బిడ్డింగ్ పోటీలో నెట్‌ఫ్లిక్స్‌వైపే డిస్కవరీ మొగ్గుచూపింది. 72 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6.48 లక్షలకోట్లతో వార్నర్‌సంస్థ కొనుగోలుకు డీల్ నడిచింది. అయితే ఈ డీల్ పరిశీలించాలని ట్రంప్‌చేస్తున్న ప్రకటనలు ఇపుడు సందిగ్ధంలో పడేశాయి. అలాగే పారామౌంట్‌కూడా ఈ డీల్‌పై ప్రశ్నలు సంధిస్తోంది. ఒక్కో షేరుకు 30 డాలర్లను చెల్లించేందుకు సిద్ధం అయింది. తాము ప్రతిపాదించిన బిడ్ నగదులో ఇస్తామని తెలిపింది. ఈ ఒప్పందంకింద వార్నర్‌బ్రదర్స్ ఇతర వ్యాపారాలుకూడా వస్తాయి. ఈ బిడ్ వెనుక కుష్నర్ నేతృత్వంలోని అఫినిటీ పార్టనర్స్ ఉందని రెగ్యులేటర్ ఫైలింగ్‌లో పారామౌంట్ వెల్లడించినట్లు అమెరికా ఆంగ్లపత్రికలు ఘోషిస్తున్నాయి. నెట్‌ఫ్లిక్స్ ఒప్పందం ప్రకారం ఒక్కోషేరుకు 28 డాలర్లు అందించాలన్నది డీల్‌లో ఉంది.




# అనిల్ తనయుడు అన్మోల్ అంబానీపై సిబిఐ కేసునమోదు

**ముంబయి,డిసెంబరు 9:** బ్యాంకులను మోసం చేసిన కేసులో ఇప్పటికే విచారణ ఎదుర్కొంటున్న ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. ఆయన కుమారుడు జై అన్మోల్ అంబానీపై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ తాజాగా క్రిమినల్ కేసునమోదు చేసింది. రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్)తో ముడిపడిఉన్న బ్యాంకింగ్ మోసం కేసులో ఈ మేరకు చర్యలు చేపట్టింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మోసం, నేరపూరిత కుట్ర కారణంగా బ్యాంకుకు రూ.228.06 కోట్ల నష్టం వాటిల్లినట్లు సిబిఐ ఆరోపించింది. ఈ కేసులో ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్ మాజీ సిఇఒ, డైరెక్టర్ రవీంద్ర సుధాల్కర్ సహా పలువురి పేర్లు కూడా ఉన్నాయి. యెస్ బ్యాంక్ రిలయన్స్ గ్రూప్ కేసుకు సంబంధించిన చార్జిషీట్‌లో రిలయన్స్ క్యాపిటల్, రిలయన్స్ నిప్పాన్ సంస్థల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో జై అంబానీ పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్లు సిబిఐపేర్కొంది. గతంలో బ్యాంకు మోసాల కేసుల్లో అనిల్ అంబానీపై సిబిఐ,ఇడిలు దర్యాప్తు చేసినప్పటికీ కుమారుడు జై అంబానీపై కేసు నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇపుడు రిలయన్స్ హోంఫైనాన్స్ రూ.450 కోట్లు రుణం తీసుకుందని, తిరిగి చెల్లింపులో విఫలం అయిందని సిబిఐ వెల్లడించింది. ఈ గ్రాంట్ థోర్న్‌టన్ ఆడిట్‌సంస్థ నిర్వహించిన ఫోరెన్సిక్ పరిశీలనలో నిధులు మళ్లించారని తేలింది. 2016 ఏప్రిల్‌నుంచి 2019 జూన్ 30వరకూ మధ్యజరిగిన లావాదేవీలనుజల్లెడ పట్టడంతో రుణంగా తీసుకునన మొత్తాన్ని ఇతర అవసరాలకు వినియోగించినట్లు గుర్తించింది. ఈ వ్యవహారంపై యూనియన్ బ్యాంకు ఫిర్యాదుచేయడంతో సిబిఐ కేసునమోదుచేసింది.

# తనకు క్రెడిట్ ఇవ్వలేదనే భారత్‌పై ట్రంప్ అక్కసు!
### ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై భారీ మొత్తంలో సుంకాలు విధించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడమే కారణమని ట్రంప్ చెప్పినప్పటికీ అసలు కారణం మాత్రం ఇది కాదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోళ్ల కేవలం ఒకసాకు మాత్రమేనని, వ్యక్తిగత వైరమే అసలు కారణమని ఆయన చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కోసం ఎంతగా పాకులాడారో అందరికీ తెలిసిందేనని ఆయన గుర్తుచేశారు. శాంతి బహుమతి పొందడానికి ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను తానే ఆపానంటూ ట్రంప్ ప్రచారం చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే భారత్, పాక్ మధ్య అణు యుద్ధాన్ని నిలువరించినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. ఇరు దేశాలనూ టారిఫ్‌లతో బెదిరించి కాల్పుల విరమణకు అంగీకరించేలా చేశానని ప్రచారంచేసుకున్నారు. ఈప్రచారానికి పాక్ వంత పాడగా భారత్‌మాత్రం ఎప్పటికప్పుడు ఖండించింది. పాకిస్థాన్ సైన్యం ప్రాధేయపడడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ప్రధాని మోడీ పలు సందర్భాల్లో స్పష్టంచేశారు. ఈవిషయంలో అమెరికాసహా మరే ఇతర దేశ ప్రమేయం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో తనకు క్రెడిట్ ఇవ్వలేదనే ఆగ్రహంతో భారత్‌పై ట్రంప్ కక్ష పెంచుకున్నారని, ఆ కోపంతోనే భారీగా టారీఫ్ లు విధించారని రఘురామ్ రాజన్ ఆరోపించారు. ఈ విషయంలో ట్రంప్ ప్రచారానికి వంత పాడడం ద్వారా పాక్ ప్రయోజనం పొందిందనిచెప్పారు. పాకిస్థాన్‌పై 19శాతం టారీఫ్‌లు విధించిన ట్రంప్.. భారత్‌పై మాత్రం 50 శాతం సుంకాలు వడ్డించడానికి ఇదే కారణమని చెప్పారు. రష్యా చమురు కొనుగోళ్లు అమెరికాకు ఎప్పుడూ ప్రధాన సమస్య కాదని రఘురామ్ రాజన్ చెప్పారు.



# భారతీయ కుటుంబాల్లో 35వేల టన్నుల పసిడి నిల్వలు!
### మోర్గాన్ స్టాన్లీ నివేదిక

**ముంబయి, డిసెంబరు 9:** ధరలు ఆకాశాన్నంటుతున్నా భారతీయులకు బంగారంపై మోజు ఏమాత్రం తగ్గడం లేదు. దేశంలోని కుటుంబాల వద్ద ఉన్న పసిడి నిల్వలపై ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ నివేదిక విడుదల చేసింది. ఈ ఏడాది జూన్ నాటికి భారతీయ కుటుంబాల దగ్గర ఏకంగా 34,600 టన్నుల బంగారంఉన్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. నగలు, కడ్డీలు, నాణేల రూపంలో ఉన్న ఈ పసిడి ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ.342 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. ఇది మన దేశ జిడిపిలో 88.8 శాతానికి సమానం కావడం గమనార్హం. గతంతో పోలిస్తే బంగారం కొనుగోళ్లలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు కేవలం ఆభరణాల రూపంలోనే పసిడిని కొనుగోలు చేసేవారు. కానీ, గడిచిన యేడాది కాలంలో బంగారం 60 శాతానికి పైగా లాభాలు అందించడంతో చాలామంది దీనిని ఒక పెట్టుబడి సాధనంగా చూస్తున్నారు. ఈ ట్రెండ్‌ను గమనించిన మ్యూచువల్ ఫండ్ సంస్థలు కూడా గోల్డ్ ఇటిఎఫ్‌లు, మల్టీ అసెట్ ఫండ్స్ వంటి పథకాలతో ముందుకొస్తున్నాయి. అయితే, పెట్టుబడి ఉద్దేశంతో బంగారం కొనాలనుకునే వారు ఆభరణాలకు దూరంగా ఉండడమే మంచిదని కోటక్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ ఒక నివేదికలో సూచించింది.

# అభివృద్ధికోసం బయటి శక్తులను ప్రతిఘటించాల్సిందే
### - గౌతమ్ అదానీ



**ధన్‌బాద్, డిసెంబరు 9:** భారత్ తన అభివృద్ధి మార్గాన్ని తానే నిర్దేశించుకోవాలని, బయటి శక్తుల నుంచి వచ్చే ఒత్తిళ్లను గట్టిగా ప్రతిఘటించాలని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఆర్థిక, వనరుల సార్వభౌమత్వం కోసం చేసే పోరాటాన్ని ఆయన రెండో స్వాతంత్ర్య సంగ్రామంగా అభివర్ణించారు. మంగళవారం ఐఐఎం(మైన్స్) ధన్‌బాద్ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 21వ శతా బ్దంలో ఒక దేశ సార్వభౌమత్వం దాని సహజ వనరులు, ఇంధన వ్యవస్థలపై ఆధారపడి ఉంటుందని అదానీ స్పష్టం చేశారు. మన కాళ్ల కింద ఉన్న వనరులను, మన ఎదుగుదలకు ఇంధనమైన శక్తిని మనం నియంత్రించాలని ఆయన పిలుపునిచ్చారు. చారిత్రకంగా కర్బన ఉద్గారాలకు కారణమైన దేశాలే ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాధాన్యతలను నిర్దేశించే ప్రయత్నం చేస్తున్నాయని, దీన్నే కథన వలసవాదం అని ఆయన విమర్శించారు.

మన అభివృద్ధి ప్రయాణాన్ని మనం నియంత్రించక పోతే, మన ఆకాంక్షలను అణచివేస్తారని హెచ్చరించారు. ప్రపంచ గణాంకాలను ఉటంకిస్తూ, భారత్ నిర్దేశిత గడువు కంటే ముందే 50 శాతం శిలాజయేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించిందని, అయినా తలసరి ఉద్గారాల్లో ప్రపంచంలోనే అత్యంత తక్కువ స్థాయిలో ఉందని గుర్తుచేశారు. తలసరి కొలమానాలు, చారిత్రక బాధ్యతలను పరిగణనలోకి తీసుకోకుండా భారత్ పనితీరును తక్కువ చేసే ప్రయత్నాలు పక్షపాతంతో కూడిన అంతర్జాతీయ ఇఎస్‌జి ఫ్రేమ్‌వర్క్‌లను ప్రతిబింబిస్తాయని అన్నారు. మైనింగ్‌ను పాత ఆర్థిక వ్యవస్థ అని కొందరు అనొచ్చని, కానీ అది లేకుండా కొత్త ఆర్థిక వ్యవస్థ లేదని అదానీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐఐటీ ధన్‌బాద్ విద్యార్థుల కోసం రెండు కీలక కార్యక్రమాలను ప్రకటించారు. ఏటా 50 మందికి ప్రీప్లేస్‌మెంట్ అవకాశాలతో కూడిన పెయిడ్ ఇంటర్న్‌షిప్‌లు, టెక్స్‌మిన్‌తో కలిసి మెటావర్స్ ల్యాబ్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి అత్యాధునిక సౌకర్యాలతో అదానీ 3ఎస్ మైనింగ్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భయపడకుండా కలలు కనాలని, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

# ప్రతి కార్యకర్త నా సొంత అన్నదమ్ముడితో సమానం..

**18 నెలల పాలనలో అనేక అభివృద్ధి పనులు -టీడీపీ, బీజేపీతో కలిసి పనిచేస్తున్నాం : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**





# 14న విశాఖలో పదో ఎడిషన్ నేవీ మారథాన్

**17 దేశాల నుంచి భాగస్వామ్యం కానున్న 17,500 మంది ఔత్సాహికులు -పక్కా ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశాలు**



విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

నేవీ డే వేడుకల్లో భాగంగా ఈస్ట్రన్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన 10వ ఎడిషన్ వైజాగ్ నేవీ మారథాన్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. దీనిలో 17 దేశాల నుంచి 17,500 ఔత్సాహికులు భాగస్వామ్యం కానున్నారని, ఈ మేరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పేర్కొన్నారు. వెయ్యి మంది సిబ్బంది, రెండు వేల మంది వాలంటీర్లు సేవల్లో నిమగ్నమవుతారన్నారు. 42 కి.మీ, 21 కి.మీ, 10 కి.మీ, 5 కి.మీ విభాగాల్లో పోటీలు జరగనున్నాయని, మారథాన్ ఆర్‌కే బీచ్ వద్ద ప్రారంభమై, విశాఖ తీరప్రాంతం వెంబడి కొనసాగుతుందని వెల్లడించారు. పాల్గొనే వారికి అవసరమైన పార్కింగ్, హైడ్రేషన్ పాయింట్లు, వైద్య సేవలు తదితర ఏర్పాట్ల విషయంలో జిల్లా అధికారులు, నేవీ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి రన్నర్‌కు డ్రై-ఫిట్ టీషర్ట్, నేవీ థీమ్ మెడల్, గూడీ బ్యాగ్, అల్పాహారం అందజేయాలని చెప్పారు. ఇతర ఏర్పాట్లు పక్కాగా చేయాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. శారీరక దృఢత్వం, సముద్ర 10వ పేజీలో

# అరకులోయ గజగజ..

**ఏ 3.6 డిగ్రీల ఉష్ణోగ్రత - వణుకుతున్న గిరిజనం - వాతావరణాన్ని ఆస్వాదిస్తున్న పర్యాటకులు**





అరకులోయ, డిసెంబర్ 9, ప్రభాత వార్త :-

పర్యాటక కేంద్రమైన అరకులోయలో ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో గజ గజలాడుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో గిరిజనులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బలమైన చల్లటి గాలులతో ఓవైపు గిరిజనులు ఇబ్బందులు పడుతుంటే , మరోవైపు వణికించే వాతావరణాన్ని పర్యాటకులు ఆస్వాదిస్తున్నారు . రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు అరకులోయ లో నమోదయ్యాయి. 3.6 డిగ్రీ ల కనిష్ట ఉష్ణోగ్రత అరకులోయ లో నమోదు కావడంతో గిరిజనులు గజగజ వణుకుతున్నారు. ఉదయం 10 గంటల వరకు దట్టమైన పొగ మంచు కు తోడు ఉనికించే వాతావరణం ఉండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండే చల్లటి శీతల గాలులు వేస్తుండడంతో చిన్నపిల్లల వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో అరకలోయిలో 3.6 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా , దుంబ్రిగుడ లో 3.9, జి మాడుగుల లో 3.9 కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే పాడేరు, ముంచిగ్ పుట్టు, హుకుంపేట లలో ఐదు డిగ్రీల లోపు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా చలి గాలులు బలంగా వీస్తుండడంతో అరకు లోయలో జనజీవనం స్తంభించిపోయింది. తప్పనిసరి పరిస్థితుల్లో వాహన ప్రయాణం చేస్తున్న వాహనదారులు పగటి సమయంలో కూడా లైట్లు వేసుకొని తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. చలి నుండి ఉపశమనం పొందేందుకు ఉన్న దుస్తులను , చలి మంటలను ఆశ్రయిస్తున్నారు. అరకలోయలో విపరీతమైన చలి ఉండడంతో ఉన్ని దుస్తుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయల్లా సాగుతుంది. ఎక్కడ చూసినా చలి మంటలే దర్శనమిస్తున్నాయి. పొలం పనులు చేసుకునే గిరిజన రైతులు గతంలో ఎన్నడూ ఇటువంటి చలిని చూడలేదని, చలి తీవ్రత వలన తాము పనులు కూడా చేసుకోలేకపోతున్నామని పేర్కొంటున్నారు.

# ఎయూలో 'జెన్-జెడ్' థీమ్ పోస్టాఫీస్ ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

విద్యార్థులు, పరిశోధకులు, క్యాంపస్ సమాజానికి ఆధునిక తపాలా సేవలను మరింత చేరువ చేసేందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిసరాల్లో అత్యాధునిక 'జెన్-జెడ్' థీమ్ పోస్టాఫీస్ ను మంగళవారం ప్రారంభించారు. రాష్ట్రంలో మొదటి 'జెన్-జెడ్' థీమ్ పోస్టాఫీస్ కావడం విశేషం. ఈ కార్యక్రమానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. జీ.పీ. రాజశేఖర్ ముఖ్య అతిథిగా, తపాలా పోస్ట్ మాస్టర్ జనరల్ వి.ఎస్.జయశంకర్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. యువత అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ సదుపాయాన్ని ఎయూ వైస్ ఛాన్సలర్ ఆవిష్కరించారు. జెన్-జెడ్ పోస్టాఫీస్ లో ఆధునిక సాంకేతికతను సాంప్రదాయ తపాలా సేవలతో సమన్వయం చేస్తూ, డిజిటల్-ఫ్రెండ్లీ కౌంటర్లు, వేగవంతమైన పార్సిల్ సేవలు, విద్యార్థి కేంద్రిత పరిష్కారాలు, మెరుగైన కస్టమర్ అనుభవాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంలో ఎయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.జీ.పీ.రాజశేఖర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్లో తొలి జెన్-జెడ్ పోస్టాఫీస్ ఆంధ్ర విశ్వవిద్యాలయం క్యాంపస్ లో ఉండటం పట్ల గర్వంగా, ఆనందంగా ఉందని పేర్కొన్నారు. థీసిస్, ప్రాజెక్టులు సిద్ధం చేసే విద్యార్థులకు, కెరీర్ అభివృద్ధి కోసం ఆలోచనలను పంచుకునే వారికి ఇది ఎంతో మేలు చేస్తుందన్నారు. తపాలా పోస్టు మాస్టర్ జనరల్ వి.ఎస్.జయశంకర్ మాట్లాడుతూ, భారత తపాలా వ్యవస్థ ఆవిష్కరణ, అందుబాటును పెంపొందించేందుకు కట్టుబడి ఉందని, విద్యార్థులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. కొత్తగా ప్రారంభించిన ఈ కేంద్రం వేలాది విద్యార్థులు, సిబ్బందికి సేవలు అందిస్తూ, క్యాంపస్లో కమ్యూనికేషన్, లాజిస్టిక్స్కు ఒక సజీవ కేంద్రంగా మారనుందన్నారు.



# మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్**


10లో

# టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



అనకాపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

జిల్లాలో పదవతరగతి, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఉన్న అన్ని వసతి గృహాలలో విద్యార్థుల హాజరు, పరీక్షల ముందస్తు ప్రణాళిక, మౌళిక సదుపాయాలు, విద్యాప్రమాణాల మెరుగు పరచుటకు తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై గిరిజిన, సాంఘిక, బి.సి సంక్షేమ, రెసిడెన్సీయల్ స్కూల్స్, కెజిబివి, ఇంటర్మీడియట్, పాఠశాల విద్యాశాఖ అధికారులతో కలిసి జిల్లా అన్ని రెసిడెన్సియల్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు అన్ని సంక్షేమ వసతి గృహాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో వసతిగృహాలలో గల విద్యార్థులు అందరూ పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చదివించాలన్నారు. పది, ఇంటర్‌లో 10వ పేజీలో

# ఉత్సాహంగా గీతంలో 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్'

**పర్యవేక్షణకు ఎన్‌డిఆర్ఎఫ్, ఎఐసిటిఇ అధికారులు**





విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఎఐసిటిఇ) జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్" ఫైనల్ పోటీలు గీతంలో ఉత్సాహ పూరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. కాగా పోటీలను పర్యవేక్షించడానికి ఎఐసిటిఇ అధికారులు, సిద్దార్థ శర్మ, రంగనాథ్‌ఓజా పాటు ఎన్‌డిఆర్ఎఫ్ అధికారులు సుకేందు దత్తా, రిషిమహజన్, రంజిత్ కుమార్ మిశ్ర, అరవిందు కుమార్, ఇండోటిబిటెన్ బోర్డర్ పోలీస్ డిఐజి పవన్ మాలిక్, డిప్యూటీ కమాండెంట్ గౌతమ్‌కుమార్, ట్రైనీటెక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ వి.సత్యేంద్ర, కృత్రిమ మేధ నిపుణుడు సూరజ్ వంక, గీతం ప్రొఫెసర్‌లు ఆర్.రాజేశ్వరరెడ్డి, క్రాంతికిరణ్ మంగళవారం హాజరయ్యారు. స్మార్ట్‌ఇండియా 10వ పేజీలో

# పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**


10లో

# సంపూర్ణ ఆరోగ్యంతో ఆర్థిక అభివృద్ధి

**వర్చువల్‌లో ఔషధ నియంత్రణ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ -హాజరైన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**


10లో

# 'గ్రేటర్'లో అవినీతిపై కమిషనర్ కేతన్‌గార్గ్ ఉక్కుపాదం


10లో

## గీతంలో దక్షిణాది రాష్ట్రాల టి.టి పోటీలు ప్రారంభం



విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వ విద్యాలయాల మహిళల టేబుల్‌టెన్నిస్(టి.టి) పోటీలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. మహిళల విభాగంలో నిర్వహిస్తున్న ఈ సౌత్ జోన్ టిటి పోటీలకు దక్షిణ భారత దేశంలోని 84 విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది టిటి క్రీడాకారిణులు పాల్గొన్నారు. గీతం కేంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తీక్, గీతం సెక్యూరిటీ విభాగం అధిపతి కె.మధు, సీనియర్ అధికారి హేమంత్‌బగ్గా, గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరక్టర్ ఎన్. శ్రీనివాస్, గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపస్య హజ్రా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పోటీలలో కర్నాటక నుంచి 28 జట్లు, తమిళనాడు నుంచి 22 జట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి 18 జట్లు, తెలంగాణా నుంచి కేరళ నుంచి 7 జట్లు చొప్పున, పాండిచ్చేరి నుంచి 2 జట్లు పాల్గొన్నాయి. ఈ నెల 11వ తేదీ వరకు నాకౌట్ పద్ధతిలో జరిగే పోటీలలో విజేతలను తెలంగాణా లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే ఫైనల్ పోటీలకు ఎంపిక చేస్తారు. విశాఖ పట్నం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సాంకేతిక సహకారంతో ఏఐయు నిబంధనలకు అనుగుణంగా పోటీలను నిర్వహిస్తున్నారు.

### జేఎన్‌టియు జట్టుపై గీతం జట్టు విజయం

మొదటి రోజు జరిగిన పోటీలలో ఆతిథ్య గీతం మహిళా జట్టు జేఎన్‌టీయు జట్టుపై 3-0 విజయం సాధించింది. అలాగే మరో 15 జట్లు 3-0 స్కోరుతో విజయం సాధించాయి. గీతం క్రీడాకారిణిలు బి.హాసిని, మోహిత్ గాయత్రి, అనన్య పాండే, బి.హాసిని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. జట్టు కోచ్‌గా దినేష్ కుమార్ వ్యవహరించారు. కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం,అన్నామలై విశ్వవిద్యాలయం మధ్య, విజ్ఞాన విశ్వ విద్యాలయం ఎమిటీ విశ్వవిద్యాలయం మధ్య జరిగిన పోటీలు ఏ విధమైన ఫలితం తేలకుండా 0-0తో ముగిసాయి.


## ఆంజనేయస్వామికి సింధూర అర్చన



విశాఖపట్నం, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):

జాతీయ రహదారి సూర్యా నగర్ 2లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాం జనేయ స్వామివారికి శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ఆలయ అర్చకులు ఏ శ్రీకాంత్ ఆచార్యులు సింధూర అర్చన, ప్రత్యేక పూజలు, ఘనంగా నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఆలయ సన్నిధానంలో భక్తులచే సామూహికంగా సుందర కాండ పారాయణం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములు అందజేశారు.

## అనంతపద్మనాభస్వామి ఆలయంలో ఈ నెల 16 నుండి ధనుర్మాస ఉత్సవాలు



పద్మనాభం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

పద్మనాభం పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయంలో ఈ నెల 16 నుండి 2026వ సంవత్సరం జనవరి 14 వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ ఈఓ .పి.ఎల్ ఎన్ రాజు చెప్పారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు సీతా రామానుజాచార్యులు ఆచార్యులు పెట్టిన ముహూర్తం ప్రకారం 16 మధ్యాహ్నం 12 గంటల 55 నిమిషాలకు ఆలయంలో నెల గంట కూడా పెడతారని చెప్పారు. ఇంతకు గతంలో జరిగినట్లు ఈ సంవత్సరం కూడా నెల రోజుల పాటు ప్రతి రోజు వేకువజామున స్వామివారి ఉత్సవమూర్తులతో గ్రామ సంకీర్తన నిర్వహిస్తారన్నారు. ఈ ధనుర్మాస ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను సమకూర్చుస్తున్నట్లు చెప్పారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్, ఆరోగ్య రక్షణపై అవగాహన కార్యక్రమం



ఆరిలోవ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మహిళల ఆరోగ్య రక్షణ, క్యాన్సర్ అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంఘం, వాల్తేరు డివిజన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ అండ్ హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ డివిజనల్ రైల్వే హాస్పిటల్, వాల్తేరు ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించారు. మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, ఆరిలోవ వైద్య బృందం సాంకేతిక సహకారంతో ఈ కార్యక్రమం పూర్తి స్థాయిలో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా, గెస్ట్ ఆఫ్ హానర్‌గా జ్యోత్స్నా బోహ్రా, మెడికవర్ రీజినల్ డైరెక్టర్ నిమ్మగడ్డ పద్మజ పాల్గొన్నారు. చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డా.డి.శరత్‌బాబు మాట్లాడుతూ బ్రెస్ట్, సర్వికల్ క్యాన్సర్లను ముందస్తుగా గుర్తించడంలో స్క్రీనింగ్ పరీక్షలు కీలకమని, మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ క్యాంప్‌లో పాల్గొన్న మహిళలకు బీపీ పరీక్షలు, ఈసీజీ, బీఎండీ, పాప్ స్మెర్, బ్రెస్ట్ ఎగ్జామినేషన్, బ్లడ్ చెక్స్, ఉచిత స్పెషలిస్ట్ కన్సల్టేషన్లు నిర్వహించారు. మెడికవర్ నిపుణులు క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు, నిర్ధారణ చేయగాని ఆరోగ్య సూచనలు, మహిళల ఆరోగ్యకర జీవనశైలి గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు.

## జిల్లా వైసిపి వాణిజ్య విభాగం కార్యదర్శిగా దుగ్గపు దానప్పలు

గాజువాక,డిసెంబర్ 9,ప్రభాతవార్త



జిల్లా వైసిపి వాణిజ్య విభాగం కార్యదర్శిగా జీవీఎంసీ 87వ వార్డ్ సీనియర్ నాయకులు దుగ్గపు దానప్పలు నూతనంగా నియమితులయ్యారు. మంగళవారం 87వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. దేవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు తగిన ప్రాధాన్యత ఉంటుందని,వైకాపా పూర్వ వైభవానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. దానప్పలు మాట్లాడుతూ తనను గుర్తించి ఈ పదవిలో నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కణితి గ్రామ దేవత కమిటీ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దైనందిన అవసరాలు తీరాలంటే మానవ హక్కులు అవసరం

గాజువాక,డిసెంబర్ 09,ప్రభాతవార్త



మన దైనందిన అవసరాలైన ఆహారం, నీరు, విద్య, స్వేచ్ఛ, అభివృద్ధి, అవకాశాలు, న్యాయం, భద్రత, ఆత్మగౌరవం వంటి వాటిని పొందాలంటే మానవ హక్కులు ఎంతో అవసరమని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన మానవ హక్కుల సదస్సులో ఆమె ప్రసంగిస్తూ - మానవ హక్కుల వల్ల వ్యక్తిత్వం వికసిస్తుందని, సమాజం అభివృద్ధిని సాధిస్తుందని, ప్రజాస్వామ్య విజయవంతమవుతుందని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయ దేవి మాట్లాడుతూ- సమాజంలోని అస్థిరత, అసమానత్వం, అసమర్థత, వివక్షత, బెదిరింపులు, పేదరికం మొదలైన అంశాలు మానవ హక్కులకు అడ్డంకులుగా ఉన్నాయని, వీటిని పరిష్కరించడానికి అంతా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా మానవ హక్కుల పై సేవా పథక కార్యకర్తలు బృందాలుగా విడిపడి, చర్చలు జరిపి, హక్కులను ఎలా కాపాడుకోవాలో తెలిపారు. నిర్వాహకులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు.

## శోభాయమానంగా సహస్రనామార్చన

గోపాలపట్నం, డిసెంబర్ 9,ప్రభాతవార్త



?ప్రముఖ పుణ్యక్షేత్రంగా, దివ్యమైన క్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామి వారి సహస్రనామార్చన అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా జరిగింది. ఈ సహస్రనామార్చన సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ??దేవస్థానం యొక్క రోజువారీ ఆర్జిత సేవల్లో భాగంగా ఈ సహస్రనామార్చనను నిర్వహించారు. ముందుగా, దివ్యమైన ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజస్వామిని వారి ఉభయ దేవేరుల సమేతంగా ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో అత్యంత శోభాయమానంగా అధిష్ఠింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న ప్రతి ఒక్క భక్తుడి గోత్రనామాలను పఠిస్తూ వేద పండితులు సంకల్పాన్ని పలికారు. ఈ కార్యక్రమాన్ని పాంచరాత్రాగమశాస్త్ర పద్ధతిని అనుసరించి నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్యంగా విశ్వక్సేనారాధన మరియు పుణ్యాహవచనం వంటి పవిత్ర క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించి, కార్యక్రమానికి కమనీయమైన ఆరంభాన్ని ఇచ్చారు. అనంతరం, వేద మంత్రోచ్చారణల మధ్య వేయి దివ్య నామాలతో స్వామివారికి సహస్రనామార్చన సేవను అద్భుతంగా నిర్వహించారు. సహస్రనామార్చన పూర్తయిన తర్వాత వేద పండితులు మంత్రపుష్పం, మంగళాశాసనాలు పఠించి, స్వామివారికి నివేదనసమర్పించారు.భక్తులకు వేదాశీర్వచనాలను అందించి, వారికి ప్రత్యేకంగా శేషవస్త్రాలను, స్వామివారి పవిత్ర ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సేవలో పాల్గొన్న భక్తులను తదుపరి స్వామివారి మూలమూర్తి అంతరాలయ దర్శనంకోసం అనుమతించారు. శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దివ్యకృపకు పాత్రులయ్యేందుకు భక్తులందరూ ఈ పవిత్రమైన ఆర్జిత సేవల్లో పాల్గొని తరించాలని దేవస్థానం అధికారులు కోరారు.

## ప్రజాతీర్పుకు కూటమి ప్రభుత్వం తలవంచక తప్పదు!

### పశ్చిమ వైకాపా సమన్వయకర్త డా.మళ్ళ విజయప్రసాద్

గాజువాక,డిసెంబర్ 09,ప్రభాతవార్త



ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ యత్నాలపై ప్రజలు తిరుగు బాటు స్వరం వినిపించారు. "ప్రయివేటీకరణ వద్దు" అంటూ విశాఖ పశ్చిమ నియోజకవర్గం 14 వార్డుల ప్రజల నుంచి సేకరించిన కోటి సంతకాల పత్రాలను మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త డా. మళ్ళ విజయప్రసాద్ ఆధ్వర్యంలో మీడియా సమక్షంలో బహిరంగీకరించారు. మిందీలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరమణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మళ్ళ విజయప్రసాద్ తీవ్రంగా స్పందిస్తూ "ప్రభుత్వ వైద్యంపై వ్యాపారం చేసే ప్రయత్నాలను ప్రజలు తిరస్కరించారు. పేదల ప్రాణాలతో ప్రయోగాలు చేయనివ్వం. కూటమి ప్రభుత్వం ప్రజాతీర్పుకు తలవంచక తప్పదు!" అని హెచ్చరించారు. 14 వార్డులలో సేకరించిన సంతకాలను రేపు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కేకే రాజుకు అందజేసి, అక్కడి నుంచి అధిష్ఠానానికి పంపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా గీతంలో 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్'

9వ పేజీ తరువాయి ..

హ్యాకథాన్ పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 25 విద్యార్థి బృందాలు, 171 యువతీ యువకులు పాల్గొన్నారు. విశాఖ పర్యవేక్షకుడిగా వ్యవహరిస్తున్న గీతం విడిసి కోచ్ బి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ గీతం పోటీలలో పాల్గొనే జట్లు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) మరియు ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) కి సంబంధించిన 5 అంశాలపై పరిష్కార మార్గాలు తెలసాల్సిందిగా కోరామన్నారు. దేశ వ్యాప్తంగా 60 విద్యాలయాలలో జరుగుతున్న స్మార్ట్ఇండియా హ్యాకథాన్ పోటీలలో పాల్గొంటున్న యవతను ఉద్దేశించి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డా.సుకంతా మజుందర్ మంగళవారం విద్యార్థులతో వర్చ్యువల్‌గా ప్రసంగించారు. న్యాయ నిర్ణేతల సమక్షంలో స్మార్ట్ఇండియా హ్యాకథాన్ జట్ల ఆలోచనలను పరిశీలించి 12న విజేతలను ప్రకటిస్తారు.

## ప్రతి కార్యకర్త నా సొంత అన్న తమ్ముడితో ..

ఎలమంచిలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని లైన్ కొత్తూరు సమీపంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు వెంకట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కూటమి కుటుంబ సభ్యులకు వన సమారాధన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను నా సొంత అన్న తమ్ముడితో సమానంగా చూసుకుంటున్నానని, 18 నెలల పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, త్వరలోనే ఈ.ఎస్.ఐ ఆసుపత్రి ప్రారంభోత్సవం జరుగుతుందని, ఆరు నెలల్లో అచ్యుతాపురం అనకాపల్లి రోడ్డు పూర్తి అవుతుందని అన్నారు. నా ఆకాంక్ష అంతా అవకాశాలు ఉన్నచోట అభివృద్ధి జరగాలన్నదేని గూగుల్ సెంటర్ కి మొట్టమొదటిసారిగా భూములు ఇచ్చామని మన నియోజకవర్గంలో ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఎక్కువగా ఉన్నప్పటికీ అన్నింటిని అధిగమించుకొని పరిశ్రమలు ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తున్నామని అన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని అవాకులు చవాకులు మాట్లాడిన నేను పట్టించుకోనని, నేను పుట్టిన ఈ నియోజకవర్గ అభివృద్ధికి సేవ చేసుకునే అవకాశాన్ని 2024 సార్వత్రిక ఎన్నికల్లో మీరందరూ అఖండ విజయాన్ని ఇచ్చారని అన్నారు. మీ ప్రతినిధిగా నేను పని చేసుకుంటూ వెళ్తానని పరిశ్రమలు రావాలన్నా, నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న రహదారులు బాగుండాలని దానితో పాటు అనుసంధానంగా జరిగే ఉండాలని అందుకే నియోజకవర్గంలో తొలి ప్రాధాన్యత రహదారుల నిర్మాణం ముఖ్యంగా అచ్యుతాపురం కూడలి విస్తరణ, ఫ్లై ఓవర్ పనులు అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిషన్ ,డ్రైనేజీలపై దృష్టి పెట్టామన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలను అభివృద్ధి చెందేందుకు అత్యుత్తమ ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో ఎన్డీఏ నేతలు అధికారులు చర్చించుకుని అర్హతలు ఉన్నవారికి వచ్చేటట్లు కార్యక్రమాన్ని రూపొందిస్తారు అన్నారు. జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో ఎన్టీఆర్ ఆసుపత్రిలో డెలివరీల కోసం మహిళలు వేచి ఉండటం చూసి చలించిపోయి మానవతాధిక్వతంతో సిఎస్ఆర్ నిధులతో ఎన్టీఆర్ ఆసుపత్రిలో అదనపు డెలివరీ గదులు నిర్మాణాన్ని చేపట్టామన్నారు. నా దగ్గరికి వచ్చిన ప్రతీ కార్యకర్తకు వారికి కావలసిన పనులు చేస్తున్నామని ప్రతి ఒక్కరు నాకు సమానమని అన్నారు. మున్సిపాలిటీలో ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకోని యానాద్రి కాలువ అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, ఇంచార్జ్ ఎంపీపీ రాజాన శేషు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఇత్తం శెట్టి సన్యాసినాయుడు, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ, కరణం రవికుమార్, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు జనప రెడ్డి శ్రీనివాసరావు, శ్రీరామదాసు, ఊట కూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, చిట్టిబాబు, రాజు, బిజెపి నాయకులు చిన్నారావు, నాలుగు మండలాలకు చెందిన కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

9వ పేజీ తరువాయి ..

శతశాతం ఉత్తీర్ణత సాధించుటకు 100 రోజులు కార్యాచరణ ప్రణాళిక అమలుచేయాలని, మ్నొదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణులు అయ్యేలా సాధన చేయించాలని సూచించారు. సెలవులకు ఇంటికి వెళ్లిన విద్యార్థులు వెంటనే వసతిగృహాలకు తీసుకురావాలని, అందుకు వసతిగృహ అధికారులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులు అందరూ వసతి గృహలలోనే ఉండాలని, పరీక్షలకు సన్నద్దంకావాలని, పరీక్షలు పూర్తయిన పిదపమాత్రమే ఇంటికి పంపించాలన్నారు. విద్యార్థుల రక్షణ, సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వసతిగృహం నుండి పాఠశాలలకు వెళ్లు విద్యార్థులు పాఠశాలలలకు క్షేమంగా వెళ్లిన విషయం ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని, నిత్యం పర్యవేక్షణ చేసుకోవాలని తెలిపారు. బాలికల హాస్టలులోనికి సిబ్బంది తప్ప ఇతరులకు ప్రవేశం అనుమతించకూడదన్నారు. విద్యార్థులకు రక్షిత మంచినీరు, నాణ్యమైన బోజనం, నిరంతర వైద్యపరీక్షలు అందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శద్ధ తీసుకొని సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణ అందించాలన్నారు. ప్రతి రోజు చదవటం వ్రాయటం తర్ఫీదు చేయాలని, మోడల్ పేపర్లతో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా పరీక్షలకు హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వసతిగృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షంనీరు, మురుగునీరు నిల్వలేకుండా చూడాలని, తుప్పలు లేకుండా శుభ్రంచేయాలని, కుక్కలు, కోతులు వసతి గృహం లోనికి రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు షెడ్యూలు ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. తుఫానుకు భవనాలు మరమత్తులకు గురైతే వెంటనే బాగుచేయించాలని తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి జి. అప్పారావు నాయుడు, జిల్లా ఇంటర్ విద్యా శాఖ అధికారి జి వినోద్ బాబు, జిల్లా బి.సి.,సాంఘ్నిక, గిరిజన సంక్షేమ అధికారులు కె. శ్రీదేవి, బి.రామనాథం, జి.మంగవేణి. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెసిడెన్సియల్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు అన్ని సంక్షేమ వసతి గృహాల అధికారులు, పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

(నక్కపల్లి, ప్రభాతవార్త)

నక్కపల్లి, సర్కిల్ పరిధిలో పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారానికి చర్యలు చేపట్టాలిజిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా సూచించారు. ఎస్పీ తుహిన్ సిన్హా మంగళవారం ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్ నక్కపల్లి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌కు వచ్చిన ఆయనకు డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఐ లడ్డు రామకృష్ణ, ఎస్సై విభేషణరావులతోపాటు సిబ్బంది స్వాగతం పలికారు. స్టేషన్‌కు వచ్చిన ఆయన పరిసరాలను పరిశీలించారు. పలు కేసులకు సంబంధించిన రికార్డులు, సిబ్బంది పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్ళను పరిశీలించిన ఆయన దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. సిసి టిఎన్ఎస్ వ్యవస్థలో ఎప్పటి కప్పుడు ఎఫ్.ఐ.ఆర్ నుండి కోర్టు తీర్పు వరకు పూర్తి వివరాలను నమోదు చేస్తూ పారదర్శకత పాటించాలన్నారు. డిసెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ దృష్ట్యా రాజీపడదగిన కేసులను గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి అండ్ మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేం దుకు ఆకస్మిక తనిఖీలు ముమ్మరం చేయాలని ఎస్పీ అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంచాలని హెచ్చరించారు.

### సైబర్ నేరాలు - ప్రజా చైతన్యం

పెరుగుతున్న సైబర్ నేరాల (ఫిషింగ్, ఆన్‌లైన్ మోసాలు) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా గ్రామ, పట్టణ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. మహిళా భద్రత- శక్తి యాప్ విషయంలో మాట్లాడుతూ ?మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం సచివాలయ మహిళా పోలీసుల ద్వారా చట్టాలపై (పోక్సో, ఈవ్ టీజింగ్) అవగాహన కల్పించాలని మాట్లాడారు. ప్రతి విద్యార్థిని, మహిళ తమ ఫోన్లలో 'శక్తి యాప్' డౌన్లోడ్ చేసుకునేలా ప్రోత్సహించి, వారికి పోలీసులు అండగా ఉన్నారనే భరోసా కల్పించాలని అన్నారు.

### రోడ్డు భద్రత, నిఘా నేత్రాలు సీసీటీవీ

గ్రామాలు, ప్రధాన కూడళ్లలో కెమెరాల ఏర్పాటును సరించాలని నేరాల ఛేదనలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించేలా ఎన్ఫోర్స్మెంట్ కఠినతరం చేయాలని, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నక్కపల్లి సర్కిల్ రికార్డులను తనిఖీ చేసిన ఎస్పీ గ్రేవ్ క్రైమ్స్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. సిబ్బంది సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ను పరిశీలించిన ఆయన సీఐ ,ఎస్ఐ పనితీరుతో పాటు సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## సంపూర్ణ ఆరోగ్యంతో ఆర్థిక అభివృద్ధి

ఆరిలోవ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

సంపూర్ణ ఆరోగ్యం ఉంటేనే మనవాళికి ఆర్థిక అభివృద్ధి సాధించడానికి వీలు పడుతుందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య పి.కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్రంలో 11 ప్రాంతాల్లో ఔషధ నియంత్రణ కార్యాలయ నూతన భవనాలను 11 కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మాణం జరిపామన్నారు. ఓపెన్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సత్య కుమార్ యాదవ్, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు స్వయంగా హాజరై విమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన ఔషధ నియంత్రణ సంయుక్త సంచాలకుల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టెలి కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీకాకుళం, విశాఖపట్నం, చిత్తూరు, నరసరావుపేట, ఒంగోలు, నెల్లూరు, తిరపతి, కర్నూలు, అనంతపురం, మదనపల్లి, పల్నాడు, కావలి ప్రాంతాల్లో ఒకేసారిఈ భవనాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో అద్ది భవనంలో ఈ కార్యాలయాల్లో ఉండడం వలన నెలకు 15 లక్షల రూపాయలు అద్ది చెల్లించవలసి వచ్చేదన్నారు. ఔషధ మందులు 16,500 శాంపిలు నెలకు పరీక్షించవలసి ఉండగా కేవలం 4000 శాంపులు మాత్రమే పరీక్షించడం జరుగుతుందన్నారు. దీనికి కారణం సరైన వసతి, సిబ్బంది కొరతని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీలు పూర్తి చేస్తే నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. కేంద్ర ప్రభుత్వం 20 వేల జనరిక్ ఔషధ దుకాణాలు ఏర్పాటు చేయగా, దీని ద్వారా 30 నుండి 70 శాతం తక్కువ ధరకు రొగులు జనరిక్ మందులు కొని 40 కోట్ల రూపాయల ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించగా, ఔషధ నియంత్రణ మండలి విశాఖ డిప్యూటీ డైరెక్టర్ కే రజిత, అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ విజయ్ కుమార్ కార్యాలయం లోపల జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు జరిపారు. డైరెక్టర్ ఎం పాండురంగారావు మంగళగిరిలో మంత్రి కుమార్ యాదవ్ తో పాటు టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొని తన సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ కే రాంబాబు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్స్ శ్రీనివాసరావు, కోన కళ్యాణి, అభిప్రియ, వార్డు కార్పొరేటర్లు మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, కెల్ల సునీత సత్యనారాయణ, 9వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్, కాకి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో అనధికార నిర్మాణ భవనాలు తొలగింపు

### జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ. ప్రభాకర్ రావు

విశాఖపట్నం డిసెంబర్ 9, ప్రభాతవార్త:

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఈ ఏడాది ఆగస్టు 31 తర్వాత నిర్మించిన అనధికార భవన నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ. ప్రభాకర్ రావు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నగరంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బిపిఎస్ పథకంలో నమోదు కొరకై పలు భవన నిర్మాణ దారులు నూతనంగా భవనాలను, అదనపు అంతస్తులను అనధికారంగా నిర్మాణం జరుపుతున్నారని అటువంటి వాటిని గుర్తించి పట్టణ ప్రణాళిక విభాగం నిరంతరం నిఘా ఏర్పాటు చేసి అనధికారంగా నిర్మిస్తున్న భవనాలను కూల్చివేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 8, 9 తేదీలలో పలు జోన్ ల యందు సంబంధిత జోనల్ కమిషనర్లు, సహాయ ప్రణాళిక అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో పలు అనధికార భవనాలను తొలగించడం జరిగిందని తెలిపారు. 2 వ జోన్ లో 5, 6 వార్డుల పరిధిలో చినగదిలి, పీఎం పాలెం తదితర ప్రాంతాలలో 3 నిర్మాణాలు, 3వ జోన్ లో 22, 25 వార్డులలో శివాజీ పాలెం సీతమ్మధార తదితర ప్రాంతాలలో 2 నిర్మాణాలు, 4వ జోన్ లో 28, 37 వార్డుల పరిధిలోని అల్లిపురం, మహారాణిపేట తదితర ప్రాంతాలలో 3 నిర్మాణాలు, 5వ జోన్ లో 42, 49 వార్డులలో దొండపర్తి పరిసర ప్రాంతాలలో 4 నిర్మాణాలు, 6వ జోన్ 70, 88 వార్డుల పరిధిలోని గాజువాక, జగ్గరాజుపేట ప్రాంతాలలో 3 నిర్మాణాలు, 8వ జోన్ 57వ వార్డు బుచ్చిరాజుపాలెం లో 1 నిర్మాణంతో కలిపి మొత్తం 16 అనధికార నిర్మాణాలను గత రెండు రోజుల నుండి తొలగించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఎల్ ఆర్ ఎస్ , బిపిఎస్ పథకాల సదవకాశాన్ని సద్వినియోగపరుచుకునేందుకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం టౌన్ ప్లానింగ్ విభాగం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసిందని హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్లు 9154282649, 9154282654 లకు ఫోన్ చేయడం గాని లేదా గుర్తింపు పొందిన లైసెన్స్ టెక్నికల్ పర్సన్ ద్వారా ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ లోపు నిర్మించిన అనధికార భవనాల కట్టడాలను క్రమబట్టించుకునేందుకు భవన యజమానులు ముందుకు రావాలని ఆయన తెలిపారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత

గాజువాక,డిసెంబర్ 09,ప్రభాతవార్త

మెగా జాబ్ మేళాను ప్రతి నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. దీనికి సంబందించి మంగళవారం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సంధర్భంగా పల్లా మాట్లాడుతూ ఈ నెల 12న శ్రీనగర్ యాపిల్ స్కూల్ (టీ ఎస్ ఆర్ అండ్ టీబీ కే ) కళాశాలలో నిర్వహించే ఈ జాబ్ మేళా లో కాగ్నిజెంట్, డాక్టర్ రెడ్డి ల్యాబ్, హేట్రో ఫార్మా, దివిస్, మీరాకిల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ వంటి ప్రముఖ కంపెనీ లతోపాటు సుమారు 50 ఇతర కంపెనీల వరకు పాల్గొంటాయని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 10 వ తరగతి నుండి పీజీ వరకు అలాగే ఐటిఐ, డిప్లమో పాలిటెక్నిక్ చదివిన వారుతో పాటు ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నవారు కూడా అర్హులే నని కాబట్టి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్, వివిధ వార్డుల అధ్యక్షులు గోమాడ వాసు, దసేంద్ర,సింగూరి అనంత్, నాయకులు సత్యారావు, బాషా, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## 14న విశాఖలో పదో ఎడిషన్ నేవీ మారథాన్

9వ పేజీ తరువాయి ..

అవగాహనతో పాటు నేవీ డే వేడుకల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ మారథాన్ ప్రధాన లక్ష్యమని ఈస్టర్న్ నేవల్ కమాండ్ అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో కెప్టెన్లు టీఆర్ఎస్ కుమార్, వినోత్ తివారీ, కమాండర్ కిశోర్, లెఫ్టినెంట్ కమాండర్లు పి. మెహంత్ నాయుడు, నరేశ్, ఏడీసీ రమణమూర్తి, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 'గ్రేటర్'లో అవినీతిపై కమిషనర్ కేతన్‌గార్గ్ ఉక్కుపాదం

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

జీవీఎంసీలో అవినీతికి తావు లేకుండా, అవినీతి రహిత విధానం అమలు దిశగా కఠిన చర్యలు చేపట్టడం జరుగుచున్నదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళ వారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీలో అవినీతి నిర్మూలన దిశగా కఠినమైన విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని, జీవీఎంసీలో ఎవరైనా అవినీతికి పాల్పడినట్లయితే కఠిన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవడం జరుగునని కమిషనర్ తెలిపారు. ఇప్పటికే పలు ఆరోపణలపై ఒక ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ సేవలను సరెండర్ చేశామని, ఒక సహాయక ఇంజనీర్‌పై విచారణకు ఆదేశాలు జారీ చేసామని, ఒక టీపీవో (టౌన్ ప్లానింగ్ ఆఫీసర్) సేవలను కూడా సరెండర్ చేసినట్టు ఆయన తెలిపారు. పౌర సేవల్లో పారదర్శకత, నిష్పాక్షికత కోసం జీవీఎంసీ ఎటువంటి అవినీతి చర్యలను ఉపేక్షించదని కమిషనర్ స్పష్టం చేశారు. అవినీతిలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హితవు పలికారు. జీవీఎంసీ అధికారులు, ఇంజనీర్లు, ఉద్యోగులు, సిబ్బంది అవినీతి రహితంగా, విశాఖ నగర అభివృద్ధి దిశగా చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేయడమైనదని కమిషనర్ తెలిపారు.

## ప్రతిష్టాత్మక ఆంధ్రా మెడికల్ కళాశాల వార్షిక క్రీడలు

విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త




ప్రతిష్టాత్మక ఆంధ్రా మెడికల్ కళాశాల వార్షిక క్రీడలు, క్రీడోత్సవం "లక్ష్య-25"ను 2021 బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ క్రీడా వేడుకకు ముఖ్య అతిథిగా డా.పి.సతీష్‌కుమార్, మేనేజింగ్ డైరెక్టర్, కిమ్స్ ఐకాన్ హాస్పిటల్స్, డా.కె.వి.ఎస్.ఎం.సంధ్యాదేవి, ప్రిన్సిపాల్, ఆంధ్రా మెడికల్ కళాశాల, అదనపు డి.ఎం.ఇ. విశిష్ట అతిథులుగా డా.ఐ.వాణీ, సూపరింటెండెంట్, అదనపు డి.ఎం.ఇ. (కేజీహెచ్), డా.ఏ. కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ (జనరల్), డా.వి.మన్మధరావు, వైస్ ప్రిన్సిపాల్ (అకాడెమిక్), డా.ఆర్.సునీల్ కుమార్, స్పోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్ హాజరయ్యారు. ముఖ్య అతిథి డా.పి.సతీష్‌కుమార్ విజేతలను అభినందించి, విద్యార్థులు క్రీడా సదుపాయాలను వినియోగించుకొని శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.ఎం.ఎస్.ఎన్. పత్రుడు, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.భానుసతీష్ (స్పోర్ట్స్ సెక్రటరీ - 2021 బ్యాచ్) సంవత్సరాంత క్రీడా నివేదికను సమర్పించారు. ఐ.శ్యామల (అసోసియేట్ స్పోర్ట్స్ సెక్రటరీ - 2021 బ్యాచ్) ధన్యవాదాలు తెలిపారు.

## క్రిస్మస్ ఉజ్జీవ వేడుకలు పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త



యునైటెడ్ ఇన్ క్రైస్ట్ వారు నిర్వహించు ది ప్రామిస్ ఫుల్ ఫిల్డ్ అనే క్రిస్మస్ ఉజ్జీవ వేడుకలు పోస్టర్‌ను ఏపీ వైయస్సార్సీపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ లలితా నగర్‌లోని తన కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమ నిర్వాహకుడు యునైటెడ్ ఇన్ క్రైస్ట్ అధినేత మండపాక ఐజాక్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 15వ తారీఖున సాయంత్రం 5 గంటలకు సిరిపురంలోని ఉడాచిల్డ్రన్ ఎరీనాలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నదని తెలియజేస్తూ, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బల్లవరపు జాన్ వెస్లీ, ముఖ్యప్రసంగీకుడిగా అంతర్జాతీయ సువార్తికుడు బ్రదర్ జోసెఫ్ ప్రకాష్ పాల్ హాజరవుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముందు యునైటెడ్ ఇన్ క్రైస్ట్ వారు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త క్రైస్తవ గీతాల పోటీలలో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన గాయకులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. యునైటెడ్ ఇన్ క్రైస్ట్ మెంబర్స్ ప్రసాద్ కుమార్, కరుణాకర్ ఎడ్వర్డ్, గుడివాడ సునీల్, శిరోమణి రావు, దయానా స్మిత్ తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MANGA VIJAYA BHANU W/O MANGA APPA RAO, previously called MANGALA VIJAYA BHANU R/O 12-5-45, FNO. 504, PUSARLA GEETHANJALI APTS., NEW COLONY, ANAKAPALLI, now changed my name from MANGALA VIJAYA BHANU to MANGA VIJAYA BHANU. Henceforth I will be called as MANGA VIJAYA BHANU for all purposes. (Ro.No.33663)

★ I, BHIRAVABHOTLA SUBRAHMANYA SASTRY S/O BHIRAVABHOTLA SATYANARAYANA SARMA , previously called BHIRAVABHOTLA SUBRAHMANYAM SASTRY R/O 9-142-217, PLOT NO. 396, BESIDE ASHTHA LAKSHMI TEMPLE, KOMMADI, VIZAG now changed my name from BHIRAVABHOTLA SUBRAHMANYAM SASTRY to BHIRAVABHOTLA SUBRAHMANYA SASTRY Henceforth I will be called as BHIRAVABHOTLA SUBRAHMANYA SASTRY for all purposes. (Ro.No. 33645)

★ I, BHIRAVABHOTLA JYOTHI W/O BHIRAVABHOTLA SUBRAHMANYA SASTRY, previously called BHIRAVABHOTLA JYOTHY R/O 9-142-217, PLOT NO. 396, BESIDE ASHTHA LAKSHMI TEMPLE, KOMMADI, VIZAG now changed my name from BHIRAVABHOTLA JYOTHY to BHIRAVABHOTLA JYOTHI Henceforth I will be called as BHIRAVABHOTLA JYOTHI for all purposes. (Ro.No.33643)

★ I, MANGA APPA RAO S/O MANGA ESWARA RAO, previously called MANGALA APPA RAO R/O 12-5-45, FNO. 504, PUSARLA GEETHANJALI APTS., NEW COLONY, ANAKAPALLI, now changed my name from MANGALA APPA RAO to MANGA APPA RAO Henceforth I will be called as MANGA APPA RAO for all purposes. (Ro.No. 33651)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

vsp - 11_vsp - 11.qxd 12/9/2025 11:05 PM Page 1






## పాఠశాల ఆవరణలోనే తరగతి గదుల సమీపంలో ఐరన్ గ్రిల్స్..

**ఎలమంచిలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలోని అదనపు తరగతుల నిర్మాణం కోసం ఈ మధ్యకాలంలోనే పనులను మొదలుపెట్టారు. దీనిలో భాగంగా ఒక పక్కన విద్యార్థులు తరగతి గదుల్లో వెళ్లే దగ్గరలోనే ఐరన్ గ్రిల్స్ ను అక్కడే ఉంచారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గత కొద్ది రోజుల క్రితమే పాఠశాలలోనే భవన నిర్మాణం పనులను పరిశీలించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. కానీ ఇక్కడ నిర్మాణం తలపెట్టిన కాంట్రాక్టర్లు గానీ అధికారులు గానీ భద్రత చర్యలు గాలికి వదిలేసి ఐరన్ గిలిసిన తరగతి గదులు పక్కనే ఉంచడంతో అనుకోని సంఘటనలో విద్యార్థులకు ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. స్కూల్ ఆవరణలో భవన నిర్మాణం పనులను జరిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది కదా.

## విద్యార్థులకు భూసార సంరక్షణ మీద అవగాహన

**ఎలమంచిలి డిసెంబర్ 9 ప్రభాతవార్త**



పట్టణములోనే బాలికో ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు ఆధ్వర్యంలో జిల్లా భూసార పరీక్ష వ్యవసాయ అధికారి ఎం విజయలక్ష్మి, జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి మాధురి శరణ్య ప్రధానమంత్రి భూసార సంరక్షణ కార్యక్రమం లో పాల్గొని ఉపాధ్యాయులు 8, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికలకు భూసార సంరక్షణ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులోని మట్టి నమూనా సేకరణ డెమో పద్ధతిలో భాగం లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. బాలిక ఉన్నత పాఠశాల నుంచి పిల్లలు వారి యొక్క పొలములలో లేదా తెలిసిన రైతుల నుంచి 50 వరకు మట్టి నమూనాలు సేకరించాలని సేకరించిన మట్టి నమూనాలను ఆన్లైన్లో పొందపరిచి తద్వారా స్కూలు పరిధిలో పరీక్షా కిట్టుల ద్వారా నమూనాలను పరీక్షలు చేసుకోవాలని తద్వారా భూమిని కెమికల్ ఎరువులు నుంచి కాపాడుకోవాలని వాటి ఆవశ్యకత గురించి తెలుసుకోవాలని ప్రతి ఒక్క విద్యార్థినితో మాట్లాడే భూసార సంరక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, అరుణకుమారి, ఉపాధ్యాయులు, వ్యవసాయ సహాయకులు అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలోని టౌన్ ప్లానింగ్‌లో ఎల్‌టిపిలదే హవా..

- ప్లాన్ అప్రూవల్ కాకుండానే భవన నిర్మాణాలు..
చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..

**ఎలమంచిలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని టౌన్ ప్లానింగ్ లోనే ఎల్ టి పీ లేదే హవా సాగుతుంది. ఎవరైనా భవన నిర్మాణాన్ని కొత్తగా చేపట్టాలంటే ముందుగా మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులను సంప్రదించి ప్లానింగ్ అప్రూవల్ పొందాలి కానీ ఎల్టిపీలు కు ఈ మధ్యకాలంలో ప్రభుత్వం నూతనంగా జీవో తీసుకువచ్చి ఎల్టిపిలకు ప్లానింగ్ ఇచ్చే అధికారం ఇవ్వడంతో ఎల్టిపిలదే ఆవాగా సాగుతుంది. సచివాలయంలోని టౌన్ ప్లానింగ్ సెక్రటరీ గాని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి గాని చూసి చూడనట్లు వ్యవహరించవలసిన పరిస్థితి ఏర్పడింది. ఎల్టిపీలు ఏ ప్లాన్ పెడతారో ఏ ప్లాన్ పెట్టరో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. నూతనంగా నిర్మించే గృహాలకు ప్లాన్ పెట్టకుండానే నిర్మాణాలు ప్రారంభిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ప్లాన్ అప్రూవల్ కాకముందే ఎల్టిపిలు భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నారు. రాజకీయ నాయకులు అండదండలు ఉంటే ప్లాన్ తో పని లేకుండా నిర్మాణాలు సాగిస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్న టౌన్ ప్లానింగ్ లోని ఎల్టీపీలు చెప్పిందే పాటగా వారు ఎంత చెప్తే అంత అన్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఈ మధ్యకాలంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు లేవంటూ ఒక షెడ్డును గోడను కూడా కూల్చివేశారు. కానీ పట్టణంలోనే ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్న ఎందుకు చర్యలు చేపట్టడం లేదు ప్లానింగ్ అధికారులకే తెలియాలి. క్రొత్తగా నిర్మించే భవనాలు ప్లాన్ ఒకటి నిర్మాణాలు మరో విధంగా జరుగుతున్నాయి. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు తక్షణం స్పందించి మున్సిపాలిటీలోని టౌన్ ప్లానింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## స్క్రబ్ టైపాస్ వ్యాధిపై అవగాహన సదస్సు

**చోడవరం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



హైదరాబాదు నగరంలో విస్తరిస్తున్న స్క్రబ్ టైపాస్ వ్యాధి, ఇటీవల ఏజెన్సీ ఏరియా చింతూరు గ్రామంలో కేసు నమోదు అయినది వాటి గురించి మంగళవారం చోడవరం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ వ్యాధి ఎలా సంక్రమిస్తాది, వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు ఏంటి వంటి వాటి గురించి డా భారతి వివరించారు. కాబట్టి ప్రతి ఒక్కరు అప్రమత్తమయ్యే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో సంతారావు, ఎంఈఓ సింహాచలం, జి ఎస్ డబ్ల్యూ ఎస్‌అధికారి సత్యనారాణ ఆర్ ఇ డబ్ల్యూ ఎస్ జిల్లా కన్సల్టెంట్ లోవరాజు, ఏంపిహెచ్‌ఈఓ పి రవి కుమార్, హెల్త్ సూపర్వైజర్, హెల్త్ స్టాఫ్, ఐసిడిఎస్ సిబ్బంది పంచాయితీ కార్యదర్శిలు హాజరు అయ్యారు

## సర్వసభ్య సమావేశంలో వాడివేడిగా చర్చ

**గొలుగొండ డిసెంబర్ 9, ప్రభాతవార్త**




మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రసవత్తరంగా సాగింది. ఎంపీపీ గజ్జలపు మణికుమారి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడి వేడిగా చర్చి జరిగింది. మట్టి తవ్వకాలపై మైనింగ్ అధికారులు దాడి అమానుషమని పేదవాడి అవసరాల కోసం మట్టి తరలిస్తే మైనింగ్ శాఖ అధికారులు కేసులు నమోదు చేసి దోపిడీ చేస్తున్నారని వైసీపీ సభ్యులు ఆరోపించారు. పింఛన్లు గడచిన 18 ఏళ్ల కాలంలో ఒకటి కూడా ఇవ్వలేదని, గృహ నిర్మాణాలు ఇంతవరకు ఒక్కటి కూడా మంజూరు కాలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ పాల్గొని సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. మట్టి తవ్వకాల్లో మైనింగ్ శాఖను నిద్రావస్థలోకి పంపించిందని మైనింగ్ ఆదాయానికి గండి కొట్టి గత ప్రభుత్వం ఎగ్గొట్టిందని, కూటమి ప్రభుత్వం అవసరాలు అనుగుణంగా దరఖాస్తులు చేసుకొని, రైతులు గృహ నిర్మాణదారులు మట్టిని తరలించుకోవచ్చు అన్నారు, పెన్షన్ల విషయంలో అత్త చనిపోతే 2019 నుంచి 24 వరకు గత ప్రభుత్వం పెండింగ్లో పెట్టి వివిధ కారణాలతో పెన్షన్ రాకుండా చేశారని ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అప్పటి అర్హులకు కూడా పెన్షన్లు ఇస్తూ, భర్త నుండి పెన్షన్ భార్యకి తక్షణమే అందజేస్తున్నామన్నారు. ఇల్లు నిర్మాణంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తూ అప్పటి నిర్మాణాలకు కూడా ప్రస్తుతం పెంచిన నగదును లబ్ధిదారులకు వివిధ స్థాయిని బట్టి అందజేస్తున్నారు అన్నారు. దీనిపై సంతృప్తి చెందని వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలు సాంకేతిక లోపంతో ఆగి ఉండొచ్చు కానీ ప్రతి ఆరు నెలలకు కొత్త పెన్షన్లు ఇచ్చామని చెప్పుకొచ్చారు.

# హెటిరో సేవలకు వెలకట్టలేము..!

- అట్టహాసంగా పదో తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ..మెరిట్ విద్యార్థులకు బహుమతులు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**







హెటిరో సంస్థ గత కొంతకాలంగా చేస్తున్న సేవలు ఎనలేనివని మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు ఎంపీటీసీ కుంచె మధు డిసిబి కార్యదర్శి సత్యనారాయణ సీనియర్ ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు మండల విద్యాశాఖాధికారి కే.నరేష్‌లు అన్నారు. మంగళవారం మండలంలో వేంపాడు ఉన్నతపాఠశాలలో హెటిరో సంస్థ చైర్మన్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి ఆదేశాలమేరకు సేఫ్టీ జీఎం ఫ్యాక్టరీ వైస్ చైర్మన్ కుఝాయిరెడ్డి, ఫైనాన్స్ డైరెక్టర్ ఎం సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో మండల స్థాయిలో వారి ఆర్థికసహకారంతో నిర్వహించిన పదవతరగతి విద్యార్థుల స్టడీమెటీరియల్‌ను పంపిణీ కార్యక్రమం సి ఎస్ ఆర్ అధినేత ఎన్ సుధాకర్ నేతృత్వంలో ప్రతినిధులు అరుణ్ కుమార్ శ్రీనివాస్‌ల పర్యవేక్షణలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం పాఠశాలల పరిస్థితి వేరు ఈనాడు చైర్మన్ డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి ముందు చూపుతో పాఠశాల అభివృద్ధి విద్యార్థుల సంక్షేమం చూడగలుగుతున్నామని దానికి ప్రభుత్వ ప్రోత్సాహం అందించడంతో మరింతగా ముందుకు తీసుకెళ్లగలుగుతున్నామని ఇటువంటి సహకారం వల్ల పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లేందుకు ఉపయోగపడుతుందని ఇప్పటికే ఎంతోమంది విద్యార్థులు ఆ స్థాయికి చేరుకున్నారని అన్నారు. కార్యక్రమంలో సి ఎస్ ఆర్ హెట్రో అధినేత ఎన్.సుధాకర్ మాట్లాడుతూ ఒత్తిడి లేని చదువు చదవాలని ముందుగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు ఈ ప్రాంతంలో విద్యా సంస్థల అభివృద్ధితోపాటు విద్యార్థులను ఉన్నత చదువులకు చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, కుమారుడు వంశీ రెడ్డి నిత్యం ఆలోచిస్తూనే ఉంటున్నారని ఇంకా ఏదో చేయాలని తపనతో ముందడుగు వేస్తున్నారని అన్నారు. ఈ ఏడాది మండలంలో క్రీడా అభివృద్ధితోపాటు పదో తరగతిలో 600 మార్కులు సాధిస్తే ఒక మంచి బహుమతి అందించేందుకు కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు ఎంఈఓ నరేష్‌తోపాటు పలువురు తీసుకొచ్చిన పలు సమస్యలపై స్పందించిన ఆయన చైర్మన్ దృష్టిలో పెట్టి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు మండలంలోని పెద్ద బోధిగలం ఉన్నత పాఠశాల అభివృద్ధి విషయంపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు. ఆడపిల్లలు జీవితాల విషయంలో మంచి నిర్ణయం తీసుకుని ముందడుగులు వేయాలని సూచించారు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో మాట్లాడి మరింతగా పాఠశాలలకు ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు మండలం లో ఉన్న ఉన్నతపాఠశాలల్లో పదవతరగతిచదువుతున్న 1300 మందికి రూ.4లక్షల విలువచేసే పదోతరగతి స్టడీ మెటీరియల్ ను సుధాకర్, అరుణ్ కుమార్ రెడ్డిల చేతులమీదుగా పంపిణీచేశారు. పాఠశాల హెచ్‌యం వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద నూకరత్నం పాఠశాల చైర్మన్ బాబురావు అదనపు ఎంఈఓ నాగన్న దొర డాక్టర్ రఘు లతోపాటు ప్రధానోపాధ్యాయులు విజయ బాలాజీ పెద్ద బోధిగలం పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు సగర ఫల్గుణ రావు, నాయక్ పలు ఉపాధ్యాయులు ఉన్నారు.

## దేశసేవలో భాగస్వామ్యమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

**చోడవరం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



చోడవరం మండలం అంకుపాలెంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా మంగళవారం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2 క్యాంపులో అంకుపాలెంలో స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా జరిగిన సమావేశంలో విద్యార్థులను దేశసేవలో భాగ స్వామ్యం చేయడమే జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఏర్పాటు లక్ష్యమని అంకుపాలెం గ్రామ సర్పంచ్ ఎన్. పరమేశ్వరి అన్నారు. డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ బి పిచ్చమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అంకుపాలె సర్పంచ్ మాట్లాడుతు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ద్వారా ఎన్నో ఉచిత సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం అంకుపాలెం గ్రామ ప్రెసిడెంట్ పరమేశ్వరి దోమల నివారణ మొక్క లెమన్ గ్రాస్ మొక్కలు నాటారు. అలాగే మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సీపట్నం శాఖా గ్రంథాలయం డిప్యూటీ గ్రంథ పాలకులు దమయంతి పాల్గొని ఈ డిజిటల్ లైబ్రరీ గ్రంథాలయాల ప్రాముఖ్యతను గురించి, రాష్ట్రీయ ఈ పుస్తకాలు యాప్ లో ఎలా నమోదు చేసుకోవాలి అనే విషయాన్ని విద్యార్థిని విద్యార్థులచే నమోదు చేయించి చూపించారు.

## జాతీయ అవార్డు గ్రహీత సంతోష్‌కు ఎమ్మెల్యే సుందరపు అభినందనలు

**ఎలమంచిలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



ఏటికొప్పాక లక్క బొమ్మల కలను దేశవ్యాప్తంగా గర్వకారణంగా నిలబెట్టిన సంతోష్ కుమార్ జాతీయ అవార్డు అందుకోవడం పట్ల అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. న్యూఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో జరిగిన నేషనల్ హ్యాండీక్రాఫ్ట్ అవార్డు కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సంతోష్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడం అనేది అనకాపల్లి జిల్లా ప్రతిభకు ముఖ్యంగా మన ఏటుకప్పాక లక్క బొమ్మల కళా రూపానికి వచ్చిన విశిష్ట గౌరవమని అన్నారు. ఎటుకొప్పాక బొమ్మల ఖ్యాతిని ఆధునీకత తో మేలవించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చి పెడుతున్న సంతోష్ లాంటి ఇవ్వ కళాకారులు భవిష్యత్ తరాలకు ప్రేరణ అని అభినందించారు. ఏటికొప్పాక కలను ప్రపంచ స్థాయిలో ప్రోత్సహించేందుకు స్థానిక కళాకారులు జీవనోపాధిని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో 582 ఎకరాలలో గ్లోబల్ టాయ్ పార్క్ ఏర్పాటుకు తో ఏటికొప్పాక కళకు మరిన్ని కొత్త అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు.

## శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

**నర్సీపట్నం,డిసెంబర్ 9,ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ శారదా నగర్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో వంద మంది గర్భిణీలు, బాలింతలకు స్వామివారి మహా ప్రసాదం, పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవాసమితి కన్వీనర్ రామకృష్ణ మాట్లాడుతూ సత్యసాయి బాబా ఆశీస్సులతో వివిధ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందజేసే కార్యక్రమాన్ని గత ఏడాది నవంబర్ నెలలో ప్రారంభించామన్నారు. ప్రతీ నెల 9వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ నెల నిర్వహించిన గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీకి ముందుకు వచ్చిన దాతలు గొలుగొండ మండలం, చోద్యం గ్రామానికి చెందిన ఆదపురెడ్డి సత్యనారాయణ (నాయుడుబాబు) కుందన కమలశ్రీ దంపతులు విరాళంగా అందజేశారని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు గంగాభవాని, వరలక్ష్మి పలువురు మహిళలు, ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది, ఫార్మసీ సూపరిండెంటెంట్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లతో అవగాహన కార్యక్రమం

**నర్సీపట్నం,డిసెంబర్ 9,ప్రభాతవార్త**




నర్సీపట్నం టౌన్ సీఐ గఫూర్ మంగళవారం నర్సీపట్నం టౌన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రయాణికులను ఎక్కించే, దించే సమయంలో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్ణయించిన ఆటో స్టాండ్ల వద్దే ఆటోలను నిలపాలన్నారు. రోడ్ల మధ్య, జంక్షన్ వద్ద లేదా ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో వాహనాలను నిలుపరాదన్నారు. భద్రత నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారుల సూచనలకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. డ్రైవర్లు ఖచ్చితంగా యూనిఫారం ధరించాలని, పరిమితికి మించి ప్రయాణికులను, ముఖ్యంగా ఫ్రంట్ సీట్లో ఎట్టి పరిస్థితుల్లోనూ కూర్చోబెట్టరాదన్నారు. ప్రతీ వాహనానికి అవసరమైన రికార్డులు ఉండాలని, డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఆటో స్టాండ్లో సీరియల్ విషయంలో ఎటువంటి గొడవలు పెట్టరాదన్నారు. ఏమైనా విభేదాలు ఉంటే యూనియన్ అధ్యక్షుడు సమక్షంలో సమర్పరం చర్చించి పరిష్కరించుకోవాలని చెప్పారు. ఈ నిబంధనలను ఎవరు అతిక్రమించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డిగ్రీ కళాశాలకు స్థల పరిశీలన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి డిగ్రీ కళాశాల నిర్మాణానికి అవసరమైన స్థల విషయమై జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన వారపు సంత సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వచ్చిన విషయం తెలుసుకున్న టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ కలసి ఏపీఐఐసీ భూసేకరణ లో భాగంగా నిర్వాసితులకు మండలం లోని పెద్ద బోధిగలం వద్ద కేటాయించిన లేఔట్లు లబ్ధిదారులకు వారు నివాసం ఉన్న ఇల్లు ఖాళీ చేసే విషయమై కొంత సమయం ఇవ్వాలని కోరారు. ఆయనతోపాటు కలెక్టర్ ను కలిసిన వారిలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, నెల్లిపూడి సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మలు ఉన్నారు. చందనాడ, పెద్ద బోధిగలం వద్ద ఉన్న లేఔట్‌ను పరిశీలించారు. ఆర్డీవో వివిరమణ, తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి,ఆర్‌ఐ రవి, సర్వేరు పొడగట్ల సత్తిబాబు ఉన్నారు.

## మండలంలో జపాన్ ప్రతినిధులు బృందం పర్యటన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఆర్సిల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన పనులు విషయమై జపాన్ బృందం మండలంలోని అమలాపురం ప్రాంతాల్లో ఏపీఐఐసీ కేటాయించిన భూములను మంగళవారం జపాన్ ప్రతినిధులు బంధం పరిశీలించింది. స్టీల్ ప్లాంట్ కు సంబంధించి చేపడుతున్న పనులు సంబంధిత బాధ్యుల్ని అడిగి తెలుసుకున్నారు.

## అంధుల టి 20 క్రీడాకారిణి కరుణకుమారి విజయం స్ఫూర్తిదాయకం

**అరకులోయ, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



టి 20 అంధుల మహిళా క్రికెట్ టోర్నీ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అల్లూరి జిల్లా, వంతల మామిడి గ్రామానికి చెందిన గిరిజన క్రీడాకారిని కరుణ కుమారి ప్రతి ఒక్కరికి ఆదర్శనీయంగా నిలుస్తారని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం అన్నారు. మంగళవారం క్రీడాకారిణి పాంగి కరుణ కుమారి నిని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టి కమిషన్ సభ్యుడు సాయిరాం మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికపై ఆదివాసీ మహిళల ప్రతిభ ప్రతిభావహధ్వని పాంగి కరుణ కుమారి అన్నారు. ఆమె విజయం గిరిజనుల గౌరవం, దేశానికి గర్వమని కొనియాడారు. అంధుల మహిళల టి 20 ప్రపంచ కప్ ను గెలిపించిన భారత జట్టులో దేశం నలుమూలల నుండి వచ్చిన ఆదివాసీ యువతులు కీలకపాత్ర పోషించడం సంతోషదాయకమన్నారు. పాంగి కరుణ కుమారి దేశ జెండాను ప్రపంచ వేదికపై ఎగురవేస్తూ అపూర్వ ప్రతిభను చాటిందని ప్రశంసించారు. మాజీ సర్పంచ్ వంతల పూర్ణ మాట్లాడుతూ దేశం గర్వించే ఆదివాసీ మహిళలు, కొత్త తరానికి దీప స్తంభాలని, వారి విజయాలు కేవలం వ్యక్తిగత విజయాలు కాదని, ఆదివాసీ సమాజం ఎదుగుదల, గిరిజన మహిళల ప్రతిభ, ధైర్యానికి ప్రపంచానికి ఇచ్చిన సమాధానమని చెప్పారు. ఈ కార్యక్రమం లో ధారెల సర్పంచ్ పాండు రంగస్వామి, తెలుగు యూత్ అసెంబ్లీ అధ్యక్షులు ధనైకి రమేష్, మోహన దాస్, కర్ణ, అచ్చేబాబు తదితరులు పాల్గొన్నారు.

## బందపల్లి సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బుజ్జి రెడ్డి

**రంపచోడవరం డిసెంబర్ 9 ప్రభాతవార్త**



రంపచోడవరం మండలం బందపల్లి సచివాలయాన్ని మంగళవారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ళ బుచ్చిరెడ్డి ఆకస్మిక తనిఖీచేశారు. పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సచివాలయ సేవలు అందించాలని తెలిపారు. నూతన సచివాలయ బిల్డింగ్ సందర్శించి త్వరగా ప్రారంభించాలని అన్నారు. సిబ్బందితో మాట్లాడి ప్రజలకి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని అన్నారు.

## గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

**హుకుంపేట, డిసెంబర్ 9,ప్రభాతవార్త**



గ్రంథాలయాల్లో చదువుల సంఖ్యను పెంచి పరిశుభ్రంగా ఉంచాలని గ్రంథాలయ అధికారి కుమార్ రాజా ఆదేశించారు. మండల కేంద్రంలో గల గ్రంథాలయాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంథాలయంలో రికార్డులను తనిఖీ చేసిన ఆయన చదువుల సంఖ్య తక్కువ ఉండడంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయాల్లో పాఠకులకు కావలసిన పుస్తకాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేటట్టు చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి గ్రంథాలయంలో చదువుల సంఖ్య పెంచేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే పరిసరాలు ఎప్పటికప్పుడు పరి శుభ్రంగా ఉంచాల న్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ఆనంద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్వి రమణ గ్రంథాల అధికారి సత్యావతి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ సారథ్యంతో పంచాయతీల అభివృద్ధి వేగవంతం

**గూడెం కొత్త వీధి,డిసెంబర్ 9 (ప్రభాతవార్త):**



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కోణిదల పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీల అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఆరుకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్ తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ ఆయన పలు కీలక అంశాలను వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారని చెప్పారు. గత 17 నెలల్లో పంచాయతీ రాజ్ శాఖలో ఎన్నో సంస్కరణలు అమలయ్యాయని, ఎంపీడీవో నుండి కార్యదర్శుల వరకు పెద్ద ఎత్తున పదోన్నతులు ఇచ్చి ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారని తెలిపారు. ఈ ఉత్సాహంతో మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు. గిరిజనుల జీవనోపాధి కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పకడ్బందీ ప్రణాళికలతో పనిచేస్తున్నారని వీరవెంకట్ తెలిపారు. గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్‌పై అవగాహన కల్పించ దం,ఎకో టూరిజాన్ని ప్రోత్సహించి ఆదాయవృద్ధికి దోహదం చేసే చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. యువతలో నిరుద్యోగం తగ్గించే దిశగా, గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి మార్గాల విస్తరణకు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిపాలనలో గ్రామాల అభివృద్ధి సుసాధ్యం అవుతుందని గొర్లె వీరవెంకట్ నమ్మకం వ్యక్తం చేశారు.

## బీసీటి స్కూలులో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆరుగురు అదృశ్యం

**ఎలమంచిలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

నియోజకవర్గం రాంబిల్లి మండలం లోని భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటన్నర సమయం నుండి కనిపించడం లేదని స్కూల్ ప్రిన్సిపల్ ఇచ్చిన సమాచారం మేరకు రాంబిల్లి సీఐ నర్సింగరావు తక్షణమే గాలింపు చర్యలు మొదలుపెట్టారు. ఎస్పీ ఆదేశాలతో మూడో బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టినట్లు సిఐ తెలిపారు.

vsp - 12_vsp - 12.qxd 12/9/2025 11:05 PM Page 1






## ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనుదారులు తప్పనిసరిగా జీవన ప్రమాణ ధృవపత్రం సమర్పించాలి

- 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 మధ్య సమర్పించాలి
- జిల్లా ఖజానా అధికారి ఆర్ ప్రసాద్ బాబు



**పాడేరు,డిసెంబర్9, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షను దారులు తమ జీవన ప్రమాణ ధృవపత్రాలు (లైఫ్ సర్టిఫికెట్)ను 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు తప్ప నిసరిగా సమర్పించవలసి ఉంటుందని జిల్లా ఖజానా అధికారి ఆర్ ప్రసాద్ బాబు పేర్కొన్నారు. అందువల్ల పెన్షన్ దారులు కొత్త సంవత్సరానికి సంబంధించిన తాజా ధృవపత్రాలను నిర్దిష్ట గడువులోపే సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. జీవన ప్రమాణ ధృవపత్రాల్ని కార్యాలయాలు, మీసేవా కేంద్రాలు, పోస్టాఫీసులు, బ్యాంకులు లేదా జీవన ప్రమాణ యాప్ ద్వారా కూడా సమర్పించవచ్చని ప్రసాద్ బాబుతెలిపారు. ధృవీకరణ ప్రక్రియలో ఆధార్ కార్డు, పెన్షన్ ఐడి లేదా పి పిఓ సంఖ్య, ఓటిపి కోసం మొబైల్ నెంబర్, బ్యాంక్ పాస్ పుస్తకం తమ దగ్గర ఉండాలన్నారు. పెన్షనర్దారుల సౌకర్యం కోసం అన్ని ఖజానా కార్యాలయాలలో అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నట్లు అయన తెలిపారు. పెన్షను దారులు ఎవరైనా విదేశాలలో వున్నా యెడల వారు తమరాయబారి చేత తమ జీవన ప్రమాణ ధృవపత్రాలు సమర్పించాలి. ఎవరైనా అనారోగ్య ముతో ఉన్న యెడల ఖజానా కార్యాలయంకు హాజరు కానీ పక్షములో క్రింది వున్నా ఖజానా కార్యాలయం సిబ్బందిని సంప్రదించగలరు. ఎ.టి.ఓ చింతూరు (994865878) ఎ.టి.ఓ రంపచోడవరం (9182935313) ఎస్.టి.ఓ అడ్డతీగల (8074239606) ఎటిఓ పాడేరు (9440974236) ఎస్టిఓ చింతపల్లి (9440307050) ఎస్టిఓ అరకు(9652372507).అయన సూచించారు.

## పాంగి కరుణకుమారిని ఘనంగా సత్కరించిన జిసిసి డైరెక్టర్



**పాడేరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
మహిళ అంధుల టి20 క్రికెట్ కప్ సాధించడంలో కీలక భూమిక పోషించిన గిరిజన యువతి క్రికెటర్ పాంగి కరుణ కుమారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు క్రికెటర్ పంగ కరుణ కుమారి నివాసం వంటలమామిడి గ్రామానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా క్రికెటర్ కరుణ కుమారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే కరుణ కుమారికి కొంత ఆర్థిక సహాయాన్ని జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు అందజేశారు . ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు బొర్రా మణికంఠ, స్తానిక సర్పంచ్ రాంబాబు, మాజీ సర్పంచ్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన శ్రీహరికి రూ.10 వేలు ఆర్థిక చేయుత



**వి.ఆర్.పురం,డిసెంబర్ 9,ప్రభాతవార్త**
మండలంలోని వడ్డిగూడెం గ్రామానికి చెందిన బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న టువంటి ముంజపు.శ్రీహరికి, వైసిపి నాయకులు ముత్యాల.గౌతమ్ ప్రభాకర్, వారి సతీమణి ఎంపిటిసి భవానిలు రూ 10 వేలు ఆర్థిక చేయుతను అందించారు. బాధితుడు శ్రీహరికి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగ్రామం వడ్డిగూడెం గ్రామానికి చేరుకున్నాడు. బాధిత కుటుంబం శ్రీహరి వైద్య చికిత్సల కోసం స్తోమతకు మించి ఖర్చు చేసింది. కుటుంబ పరిస్తితి తెలుసుకున్న ముత్యాల.గౌతమ్ ప్రభాకర్ దంపతులు తమ వంతుగా, బాధితుడి వైద్య ఖర్చుల కోసం పది వేల రూపాయలు అందించి,తమలోని మానవత్వాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో బాగుల.రామచంద్రం, రేవు.శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## 14 ప్రాథమిక పాఠశాలకు జాదూపి తారా కిట్లు పంపిణీ




**రాజవొమ్మంగి, ప్రభాతవార్త**
మండలంలో ఎంపిక చేసిన 14 ప్రాథమిక పాఠశాలలకు జాదూ పిటా రా కిట్లు ఎం. ఇ. ఓ. కార్యాలయానికి రావడంతో వాటిని మంగళవారం పంపిణీ చేయడం జరిగిందని ఎం.ఇ.ఓ. కె.వి.వి.సత్యనారాయణదొర తెలిపారు. సులభతరంగా వస్తువులు ద్వారా విద్యాబోధనకు ఈ కిట్లు దోహదపడ తాయని ఎం.ఈ.ఓ అన్నారు. 52 రకాల వస్తువులు కిట్లులో ఉన్నాయన్నారు. కింద్ర, కరుదేవ పాలెం, బలిజిపాడు, మర్రిపాలెం, చిన్నయ్యపాలెం, ఊర్లకులపాడు, చెరుకుంపాలెం, లాగరాయి, దూసరపాము, లోదొడ్డి, వాతంగి, దోనెలపాలెం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కిట్లు అందించామన్నారు. మండలంలో 85 ప్రాథమిక పాఠశాలల్లో ప్రాథమిక విద్య 75 రోజుల్లో మెరుగుదలకు మాడ్యూల్స్ పుస్తకాలు వచ్చాయన్నారు. వాటిని పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎం.ఇ.ఓలు కె.వివి. సత్యనారాయణదొర, టి. సూరయ్యరెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, ఏసుబాబు పాల్గొన్నారు.

## వీధి దీపాలను పునరుద్ధరణ



**డుంబ్రిగుడ:డిసెంబర్ 9: ప్రభాతవార్త**
మండలంలో కంద్రుమ్ పంచాయతీ సర్రాయి గ్రామంలో పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులతో వీధి దీపాలను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీ సర్పంచ్ ,సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు కె.హరి మాట్లాడుతూ తమ పంచాయతీ పరిధిలోనున్న అన్ని గ్రామాల్లో వీధి దీపాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్,వార్డు సభ్యులు ఎం.ముద్దుల కృష్ణ,గ్రామస్తులు ఎం దొబ్బ, కె రాంబాబు, ఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మూడు పి.హెచ్.సిల్లో గర్భిణీలకు వైద్యపరీక్షలు



**రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త**
మండలంలో గల మూడు పి. హెచ్. సి ల్లో మంగళవారం ప్రధానమంత్రి సురక్షి త్ మాతృత్వ అభియాన్ పథకంలో 163 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలను చేశారు. వారిలో 77 మంది హైరిస్క్ వారున్నారు. జడ్డంగి పి. హెచ్. సి లో 85 మందికి డా. పావని వైద్య పరీక్షలను చేశారు. వీరిలో 37 మంది హైరిస్క్ కేసులున్నాయి. ఈకార్యక్రమంలో డా. పావని, ఎం. పి. హెచ్. ఇ. ఓ నాగవాసు, హెచ్. విలు భూముల రమణ, నీలాద్రి లక్ష్మీ, ఎం. ఏల్. హెచ్. పి. లు, ఏ. ఎన్. ఎం. లు, ఆశలు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు. రాజవొమ్మంగి పి. హెచ్. సి లో డా. సుష్మ, డా. శరత్ చంద్ర 58 మందికి వైద్య పరీక్షలను చేశారు. 33 మంది హైరిస్క్ ఉన్నారు. సి. హెచ్. ఓ పద్మావతి, హెచ్. వి. అప్పలనర్స, సిబ్బంది పాల్గొన్నారు. లాగరాయి పి. హెచ్ సి లో డా. సతీష్ 20 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలను చేశారు. ఏడుగురు హైరిస్క్ ఉన్నారు. డా. సతీష్, హెచ్. వి. రమాబాయి, ఎం. ఎల్. హెచ్. పి. బాగ్యలక్ష్మి, ఏ. ఎన్. ఎం. లు నూకాలమ్మ, రాజులమ్మ, ఆశలు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

# మ్యూజియం పనులు వేగవంతం చేయండి

- అదనపు లక్ష ఎకరాల కాఫీ తోటలకు 222 కోట్ల మంజూరు
- ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏం. ఏం. నాయక్





**పాడేరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
జనవరి 15 నాటికి మ్యూజియం నిర్మాణం పూర్తి చేయాలి. జనవరి నుంచి మ్యూజియం లోపల చేయవలసిన పన్నులు అని సరవేగంగా పూర్తి చేయాలి, మ్యూజియంలో ఆదివాసీల జీవన విధానం, వారి సంస్కృతి ఉట్టిపడేలా ఉండాలి, అదేవిధంగా ఆదివాసీలు ఈ దేశ స్వాతంత్ర్యం కోసం వారి చేసిన కృషి కూడా భావితరాలకు అర్థం అయ్యేవిధంగా తీర్చి దిద్దాలి, మ్యూజియం లో పెట్టె ప్రతి అంశం పూర్తిగా సమీక్షించి వివాదాలకు తావులేకుండా చేయాలి, మ్యూజియంలో ఎక్కువగా రంగులను తక్కువగా ఉపయోగించి ఎక్కువ నమూనాల రూపంలో పెట్టాలి. ఈ మ్యూజియం మన రాష్ట్రంలోనే తొలి ఆదివాసీల మ్యూజియం దీని నిర్మాణం లోను మరియు అక్కడ నిక్షేపించే సమాచారంలోనూ చాల జాగ్రత్తగా పరిశీలించి పూర్తిచేయాలి. మ్యూజియం నిర్మాణం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నాయని తెలిపారు. అనంతరం చింతపల్లి ఎక్కువ పల్పింగ్ యూనిట్ని సందర్శించారు. అల్లూరి జిల్లాలో రాగల ఐదు ఏళ్లలో లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు పెంపొందించేందుకు 222 కోట్లు నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది.75 ఎకరాల్లో కాఫీతోటల పునరుద్ధరణ చర్యలు చేపడుతాం. గిరిజన కాఫీ రైతులకు లాభాలు అర్జించేందుకు గిరిజన సంక్షేమ శాఖ పనిచేస్తుంది. చింతపల్లి ఎకోపాల్పింగ్ యూనిట్లో 1600 మెట్రిక్ టన్నుల కాఫీ పండ్ల సేకరణ లక్ష్యంగా చేసుకోవడం జరిగింది. కాఫీ పండ్ల ధరలు పెంచాం, కిలో రూమ్ 70 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ చీఫ్ వసంత, టీ.సి.ఆర్.అండ్ టి. ఎమ్. ఇడి. మందరాణి, ఐ టీ డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి ఎం.వెంకటేశ్వరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ రాజు చింతపల్లి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జేఈ యదా కిషోర్ పాల్గొన్నారు.

## అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు

- పరిమితి మించి సర్వీసులు చేస్తే చర్యలు: జీపు డ్రైవర్లకు డీఎస్పీ హెచ్చరిక

**పాడేరు,డిసెంబర్ 9, ప్రభాతవార్త**



జీపు డ్రైవర్ల అందరూ అన్ని పత్రాలను కచ్చితంగా ఉంచుకోవాలని, అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, అదే విధంగా ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పాడేరు డిఎస్పీ సహబాజ్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం పాడేరు పోలీస్ స్టేషన్ వద్ద జీపు డ్రైవర్లతో డీఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని.. అదే విధంగా ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రయాణికుల వద్ద అధిక చార్జీలు వసూలు చేయరాదన్నారు. ఎవరైనా అధిక చార్జీలు వసూలు చేసిన అధికంగా ప్రయాణికులను ఎక్కించుకున్న చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు సిఐ దీనబంధు,ఎస్ఐ సురేష్,జీపు డ్రైవర్లు పాల్గొన్నారు..

## జాతీయ రహదారిపై దాన్యం ఆరబెడితే చర్యలు: ఎస్. ఐ చినబాబు

**రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త**



వరిదాన్యం జాతీయ రహదారి పై ఆరబెట్టే రైతులకు జడ్డంగి ఎస్. ఐ చినబాబు మంగళవారం హెచ్చరికలు జారీ చేశారు. జాతీయ రహదారిపై దాన్యం ఆరబెట్టడం రహదారి నియ మాల ఉల్లంఘనగా పరిగణించబడు తుందన్నారు. ఈపద్ధతి వల్ల రహదారి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి రహదారిపై దాన్యం ఆరబెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని నిబంధనలను పాటించాలని రైతులకు అవగాహన కల్పిస్తూ సూచించారు. ఈకార్యక్రమంలో రైతులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీలు

- ఘనంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక ముగింపు శిబిరం

**పాడేరు,డిసెంబర్ 9, ప్రభాతవార్త**
పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ 2 ప్రత్యేక శిబిరంలో భాగంగా 7వ రోజు ప్రత్యేక శిబిరంలో ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. టూరిస్ట్ ప్రదేశాలలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని వంజంగి పలు రిసార్ట్ లో పాల్గొని ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. రోడ్డు కు ఇరువైపులా ఉన్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ని సేకరించి క్లీన్ అండ్ గ్రీన్ లో చేసారు. సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ముగింపు సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎన్ రసూల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వలంటీరు ఈ వారం రోజులు ప్రత్యేక శిబ్నిరలో పాల్గొనడం వలన వివిధ రకాల నైపుణ్యాల పై అవగాహన పెరుగు




తోందన్నారు. గ్రామ సర్పంచ్ ఎల్ పార్వతమ్మ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంలో అనేక రంగాలలో సేవలు చేయడానికి ముందుకు రావాలని, మరియు సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఎంపీటీసీ ఎల్. రామకృష్ణ పాత్రుడు మాట్లాడుతూ వలంటీర్లు అందరూ జాతీయ నాయకులను ప్రేరణగా తీసుకొని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు. సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి. రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాలంటీరు అంకితభావంతో పనిచేసి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ ఏడు రోజులు వివిధ పోటీలలో ప్రతిభ కనపరిచిన వారికి ఎంపీటీసీ చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.సునీత,ఏం. రాధాకుమారి, ఈ.వి. జయలక్ష్మి యు.వారిజ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సచివాలయ సెక్రటరీ విజయ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి, అంబేద్కర్‌లకు ఘన నివాళి

**పాడేరు,డిసెంబర్9, ప్రభాతవార్త**



గిరిజన హక్కులు చట్టాల పరిరక్షణకు అందరూ ఉద్యమించాలి, ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవ సంఘం అధ్యక్షులు తాంగుల మహేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికల్లో భాగంగా అధ్యక్షుడు తాంగుల మహేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నూతన కార్యవర్గం సభ్యులతోపాటు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, భారత నిర్మాత డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ఏర్పాటు ఆదివాసీలందరకు ఎంతో ఉపయోగమన్నారు, ఆదివాసి హక్కులు చట్టాల పరిరక్షణకు మేము సైతం ముందుంటామని ఆయన చెప్పారు, గిరిజన ప్రాంతంలో అన్ని రంగాలకు మాదిరిగానే పాత్రికేయ రంగంలో కూడా ఆదివాసీలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు, గిరిజన ప్రాంతంలో ఆదివాసీల హక్కులు చట్టాలు ఉన్నప్పటికీ వీటిని పటిష్టంగా అమలు చేయడంలో సంబంధిత శాఖ అధికారులు ప్రజాపాలకులు పూర్తిగావిఫలమయ్యారన్నారు నేటి పోరాటాలే భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఆదివాసులు అన్ని వర్గాల ప్రజలు ఏకమై మన హక్కులు చట్టాలపై ఉద్యమించాల్సినా సమయం ఆసన్నమైందన్నారు, మన్యంలో ఆదివాసుల అమాయకత్వాన్ని చూసుకొని ఆసరాగా చేసుకుని బినామీ వ్యవస్థని నేటి పాలకులు పెంచి పోషిస్తున్నారు అన్నారు, భవిష్యత్తులో ఆదివాసి పాత్రికా రంగాలను బలోపేతం చేసేందుకు అన్ని ప్రాంతాలు పర్యటించనున్న మన్నారు, భవిష్యత్తులో అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలు ఏర్పాటు చేసి ఆదివాసి ఉద్యమాలకు రూపకల్పన చేపడుతున్నామన్నారు, అన్ని వర్గాల ప్రజలు కూడా మన హక్కులు చట్టాలు పరిరక్షించేందుకు కృషి చేయాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో గండేరు పారిజాతం, గౌరవ అధ్యక్షులు,కొర్ర కృష్ణారావు కార్యదర్శి, పాంగి రాంబాబు ట్రెజరీ, శ్రీహర్ష జనపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పంచాయితీ కార్యదర్శులకు ప్రమోషన్లు



**రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త**
రాజవొమ్మంగి మండలంలో ఇద్దరు పంచాయితీ కార్యదర్శులకు గ్రేడ్.. 4 నుండి గ్రేడ్. 3 గా ప్రమోషన్లు వచ్చాయని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు మంగళవారం తెలిపారు. దూసరపాము కార్యదర్శి కొటాన శిరీష ప్రమోషన్ పై తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం కోటపాడు, లోదొడ్డి, కొండపల్లి పంచాయితీల కార్యదర్శి లంకా హేమశ్రీ పెద్దాపురం మండలం మర్లావుకు బదిలీలు అయ్యారు. 15 రోజుల్లో నూతన ప్రాంతాల్లో విధుల్లోకి చేరాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( ప్రస్తుత కాకినాడ జిల్లా) కలెక్టర్ షన్ మోహన్ ఉత్వర్వులను జారీ చేశారు.

## కంప్యూటర్ సౌకర్యం గల గ్రంథాలయల నివేదిక సేకరణ

- ఉమ్మడి జిల్లా విశాఖ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్రాజు



**డుంబ్రిగుడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త**
అల్లూరి జిల్లాలోని పూరిస్థాయి భవనాలు ఉన్న గ్రంథాలయలకు డిజిటల్ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వానికి నివేదిక అందించనున్నామని ఉమ్మడి జిల్లా విశాఖ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజు చెప్పారు. మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆయన మంగళవారం సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. గ్రంథాలయ సేవల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన యువత, విద్యార్థుల పోటీ ప్రపంచానికి తీర్చిదిద్దేల పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రంథాలయలను విధిగా వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఆయన వెంట గ్రంథాలయ అసోసియేషన్ యూనియన్ నాయకులు ఆనందరావు, రమణ, గ్రంథాలయ అధికారిణి సునీత సిబ్బంది సుబ్బారావు పాల్గొన్నారు.

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులకు పోలీసులు నోటీసులు



**రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త**
ఏలేశ్వరం మండలం జె. అన్నవరం నుండి రమణయ్యపేట ఆర్ అండ్ బి రహదారి సమస్యను పరిస్కారం కోసం అక్టోబర్ 8 తేదీన చేసిన అడ్డతీగల మండలం గొంటు వానిపాలెం సమీపంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు,ప్రజలతో కలిసి రాస్తారోకో చేయడం జరిగింది. ఈ రాస్తారోకో పై అడ్డతీగల పోలీస్‌స్టేషన్‌లో బి. ఎన్. ఎస్ 126, 265, 292, 190 క్రింద కేసు నమోదు కావడం జరిగింది. ఈ సమస్య పరిస్కారానికి నాయకత్వం వహించిన గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు కిడ్నీ సమస్యతో వైద్యం పొందుతున్నారు. మంగళవారం లోతా రామారావుకు అడ్డతీగలలో అడ్డతీగల పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ రాస్తారోకోలో ఇప్పటికే 37 మంది నోటీసులు ఇవ్వడం జరిగింది.

## ఆశ్రమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ బుజ్జిరెడ్డి



**రంపచోడవరం డిసెంబర్ 9 ప్రభాతవార్త**
రంపచోడవరం స్థానిక గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల ను, బందపల్లి పాఠశాలను మరియు కస్తూరిబా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ళ బుజ్జి రెడ్డి. విద్యార్థులకు పెట్టె మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని మెనూ ప్రకారం ఆహారం పెట్టాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్య పట్ల టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థుల వసతి గృహాలు సందర్శించి అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం



పిల్లలతో కలిసి భోజనం చేశారు. బందపల్లి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించడం కోసం సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీడబ్ల్యు శంభుడు, పాఠశాల హెచ్ఎం, వార్డెన్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- యుటిఎఫ్ డిమాండ్



**రాజవొమ్మంగి, ప్రభాతవార్త**
రాజవొమ్మంగి మండల విద్యా వనరుల కేంద్రం వద్ద మంగళ వారం యు.టి.ఎఫ్ మండల శాఖ అత్యవసర కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు గొలగాని శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా మండల అధ్యక్షులు గొలగాని శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఉద్యోగులకు ఐ.ఆర్ ప్రకటించాలని. పి.అర్. సి కమిషను వెంటనే వేయాలని. డి. ఏలు, ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను మాట్లాడుతూ బోధనేతర కార్యక్రమాలను రద్దు చేయాలని, ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ని ప్రకటించాలన్నారు. ఇప్పటికీ కొన్ని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు జీతాలు అందలేదని. ఉద్యోగులందరికీ ఒకటవ తారీఖున జీతాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రెండవ శనివారం,ఆదివారం కూడా పనిచేయడానికి యుటిఎఫ్‌గా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. యూ.టీ.ఎఫ్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఈనెల 18వ తారీఖున అల్లూరి జిల్లా కేంద్రంగా నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొలగని శ్రీను, కానెం శ్రీను, సహఅధ్యక్షులు జంపా రాంబాబు, సహాధ్యక్షురాలు కోడూరి లోవరాజు, జిల్లా కార్యదర్శి మిరియాల రమేష్ బాబు, మండల మహిళా కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, మహిళా కమిటీ కన్వీనర్ విజయ కుమారి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు వెంకటలక్ష్మి, జిల్లా కౌన్సిలర్స్ పి రమణ, ఎం సత్యవతి, సిపిఎస్ కన్వీనర్ దొండ్ల అప్పన్న, మండల కార్యదర్శిలు, నీలాద్రి రాజబాబు, చెన్నంశెట్టి చిట్టిబాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణపై వైకాపా చేపట్టే ఉద్యమం ఆగదు..

**చీపురుపల్లి నియోజకవర్గంలో 50 వేలు సంతకాలతో ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న కూటమి సర్కారు : జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి ధ్వజం**

గరివిడి డిసెంబర్,9 ప్రభాతవార్త



కూటమి సర్కారు 17 ప్రభుత్వ మెడికల్ కళాశాల లు ప్రైవేటీకరిం చే ప్రతిపాదనను ఉపసంహరించే వరకు వైకాపా ప్రజా ఉద్యమం ఆపే ప్రసక్తే లేదని జిల్లా వైకాపా అధ్యక్షుడు, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు.కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను, పేద రోగులకు వైద్యాన్ని అందించకుండా కళాశాలలు ప్రైవేటీకరణ చేయడం దారుణమని ఆయన ఆక్షేపించారు. వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు నిరశనగా చేపట్టిన కోటి సంతకాలు సేకరణ చీపురుపల్లి నియోజకవర్గ ములో 50 వేలు పై చిలుకు సంతకాలు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. సంతకాలు ప్రతులను ఈ నెల 17న గవర్నర్‌కి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అందివ్వనున్నారన్నారు. ఈ సందర్భంగా స్థానిక మాజీమంత్రి, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఇతర నియోజకవర్గ వైకాపా నాయకులతో కలసి చిన్న శ్రీను పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. విమానయాన రంగం రెండు ప్రైవేటు సంస్థల చేతుల్లో ఉండటం వలన జరిగిన పరిస్థితులను ఆయన ఉదహరిస్తూ భవిష్యత్తులో కూడా ప్రైవేటు వైద్య కళాశాలలు గుత్తాధిపత్యం చేలాయించే పరిస్థితికి కూటమి సర్కారు బీజం వేస్తుందని ఆయన మండిపడ్డారు. వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, బొత్స సత్యనారాయణ సూచనలు మేరకు చేపట్టిన కోటిసంతకాలు కార్యక్రమంలో ప్రజా స్పందన ఆమోఘమని ఆయన అన్నారు. సమావేశంలో మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్, నియోజకవర్గ వైకాపా నాయకులు కెవి సూర్యనారాయణ రాజు, సిరువూరి వెంకట రమణ రాజు, బొత్స అనూష, కోట్ల విశ్వేశ్వరరావు, మీసాల విశ్వేశ్వర రావు, వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, ఇప్పిలి అనంత్, మీసాల వరహాల నాయుడు, పొట్నూరు నాయుడు, లెంక శ్రీరాములు నాయుడు, తోట తిరుపతి రావు, బమ్మిడి కార్తీక్, బెల్లాన వంశీకృష్ణ, వలిరెడ్డి లక్ష్మణ్, పొన్నాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కోటి సంతకాల ప్రతులను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

## ట్రక్ షీట్లు జాప్యం లేకుండా పరిశీలన

మెరకముడిదాం, డిసెంబర్ 9, ప్రభాతవార్త



రైతులకు ధాన్యం డబ్బులు వారి అకౌంట్లో తక్షణమే జమ అయ్యేందుకు జాప్యం జరక్కుండా అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా కస్టోడియల్ లాగిన్ నుండి మిల్లర్ లాగిన్ కు ట్రక్ షీట్లు జాప్యం జరక్కుండా రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మిల్లర్లను పరిశీలించడం జరిగింది. మండలంలో శ్రీ సాయి శ్రీనివాస ఆగ్రో ఫుడ్స్ మరియు లక్ష్మీ శృతి ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లులను పరిశీలించారు. అన్ని సక్రమ రీతిలో నడుస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఇళ్ల స్థలాలకు, ఇళ్ల మంజూరుకు దరఖాస్తు చేసుకోండి : ఏఎంసి డైరెక్టర్ ఎం.ఎం.నాయుడు

నెల్లిమర్ల ,డిసెంబర్ 9, ప్రభాతవార్త



ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పూసపాటిరేగ ఏఎంసి డైరెక్టర్ జనసేన పార్టీ నాయకుడు ఎం.ఎం.నాయుడు అన్నారు. సొంత ఇల్లు లేని వారికి, సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి ప్రభుత్వం ఇంటి స్థలాన్ని, ఇళ్లను మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ జనసేన పార్టీ నాయకులతో కలిసి నాయుడు నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామంలో పర్యటించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సూచనల మేరకు తనతోపాటు పార్టీ నాయకులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన వివరించారు. సొంత ఇంటి స్థలం లేని వారు, స్థలం ఉండి సొంత ఇల్లు లేని వారు ఈనెల 14వ తేదీలోగా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని నాయుడు సూచించారు. నాయుడుతో పాటు జనసేన పార్టీ నాయకులు పాంద్రంకి సత్యనారాయణ, కాళ్ళ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రసవమే లక్ష్యంగా పిహెచ్సిలో ప్రసవాలు జరగాలి..

కొమరాడ,డిసెంబర్9,ప్రభాతవార్త



గర్భిణీల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ప్రతీ నెలా నిర్వహిస్తున్న పిఎంఎస్ఎమ్ఎ కార్యక్రమం ద్వారా సురక్షిత ప్రసవమే లక్ష్యంగా గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్ మోహనరావు పేర్కొన్నారు. కె.ఆర్. బిపురం, కొమరాడ పి.హెచ్.సీ ల్లో పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని మంగళవారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. మాతా,శిశు సంరక్షణ కార్డుల్లో ఆరోగ్య తనిఖీలు, పరీక్షల వివరాలు,నివేదికలు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా గిరిశిఖర,మారుమూల నివాసిత గర్భిణీలకు వైద్య సేవలు అందజేయడంలో జాప్యం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందిని ఆదేశించారు. పిహెచ్సి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎంఎం పరీక్షల్లో కౌముది విద్యార్థుల ప్రతిభ..

శృంగవరపుకోట,డిసెంబర్9,ప్రభాతవార్త




ఎస్.కోటలోని ప్రముఖ మోహంతి కౌముది గ్లోబల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు రామన్ మ్యాథ్స్ మహోత్సవ (ఆర్ఎమ్ఎమ్) పోటీ పరీక్షల్లో మంచి ప్రతిభను చాటారు.ఇటీవల హైదరాబాద్ ఈఅబ్యాక్స్ అకాడమీ నిర్వహించిన పోటీ పరీక్షల్లో కౌముది స్కూల్ విద్యార్థులు పదవ తరగతి చదువుతున్న ఎ.ఆకాంక్ష,నాలుగువ తరగతి చదువుతున్న ఎం.దనుష్ రాష్ట్ర స్థాయిలో రెండు,మూడు ర్యాంకులు సాధించారు. ఈసందర్భంగా స్కూల్ అధినేత శాంతి మహంతి మాట్లాడుతూ మామూలుగా చదువుతున్న విద్యార్థులు అన్ని విభాగాల్లో మంచి ప్రతిభను కనబరుస్తూ స్కూల్ కు పేరు ప్రఖ్యాతులు తేవడం గర్వకారణమని ఆమె కొనియాడారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

## పలగరలో జాతీయ సేవా పథకం నాలుగో రోజు

బలిజిపేట డిసెంబర్ 9 ప్రభాతవార్త



బలిజిపేట మండలం పలకరి గ్రామంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ 2, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ సహకారంతో నాలుగో రోజు కొనసాగిస్తూ స్థానిక పిడి వాసు బాబు తెలిపారు. బాల్యవివాహాలను అరికట్టాలని నినాదాలు చేశారు. గ్రామంలో స్వచ్ఛభారత్ అంటూ వాడలు ప్రజలకుండా జాగ్రత్తలు నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రతి ఒక్కరు సేవా భావంతో పనిచేయాలని కోరుయారు ప్రేమ గ్రామ పరిశుభ్రత ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని మా వంతు సహాయక చర్యలు చేపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవి సీతారాం గోపి రామారావు శ్రీనివాసు విద్యార్థులు పాల్గొన్నారు.

## మన్యం జిల్లాలో క్రీడాకారుల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమం : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :



జిల్లాలోని పాఠశాల నుంచి కళాశాల స్థాయిలో గల క్రీడాకారులను, ప్రతిభావంతులను గుర్తించి, వారికి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి ప్రోత్సాహం చేలా ఒక ప్రత్యేక క్రీడా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మన్యం జిల్లాలో క్రీడాకారులకు, ప్రతిభ కలిగినటువంటి వాళ్ళకి కొదువలేదన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో విద్యార్థి స్థాయి నుండి కళాశాల వరకు కూడా ప్రత్యేక దృష్టి సారించి, క్రీడలపై పూర్తి స్థాయి తర్ఫీదు ఇవ్వడానికి వీలుగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించిందని అన్నారు. 13 క్రీడ విభాగాలలో జిల్లా స్థాయిలో ఎంపికలు జరుగుతాయని, జిల్లా వ్యాప్తంగా ఎంపికలను నిర్వహించి తగిన ప్రతిభ, అర్హత కలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రత్యేకమైన శిక్షణ అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్ళాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ అన్నారు. పాఠశాల స్థాయిలో ఎంపికలు ఈ నెల 12, 13వ తేదీల్లో జరగనున్నాయని, నియోజకవర్గ స్థాయిలో జరుగుతాయని అన్నారు. ఎంపికైన వారిని ఈ నెల 15,16,17వ తేదీల్లో జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## జిందాల్ భూసేకరణలో భారీ అవకతవకలు.. ఎమ్మెల్సీ రఘురాజు ఆరోపణ

శృంగవరపుకోట,డిసెంబర్9, ప్రభాతవార్త



జిందాల్ భూసేకరణలో భారీ అవకతవకలు జరిగాయని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆరోపించారు. మంగళవారం మండలంలోని ఎమ్మెల్సీ నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిందాల్ నిర్వాసితుల భూసేకరణలో అనేకరైతులకు న్యాయం జరగలేదన్నారు. కిల్తంపాలెం పంచాయతీ, ముషిడిపల్లి ప్రాంతాల్లో జిందాల్ భూముల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తామనడం తగదన్నారు. అక్కడ ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తామని భూములిచ్చిన రైతులకు న్యాయం చేయకుండా వెళతామని ఆయన ప్రభుత్వాన్ని ఆట జిందాల్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు.రైతులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటూ పోరాడతామని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.

## 49 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ.. వ్యవసాయ అధికారి సూర్య కుమారి

చీపురుపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త



చీపురుపల్లి మండలంలో ఇప్పటివరకు 49 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని చీపురుపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిని సూర్య కుమారి మంగళవారం విలేకరులకు తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అర్హులైన రైతులకు పంపిణీ చేస్తున్నమన్నారు. మంగళవారం అలజంగిలో 25 టన్నులు, ములగాంలో 12 టన్నులు, చీపురుపల్లిలో ఆరు పెదనాడిపల్లిలో ఆరు టన్నులు చొప్పున మంజూరు చేసామన్నారు. ఇంకా మండలంలోని కొన్ని గ్రామాల్లో యూరియా పంపిణీ చేయవలసి ఉందని ఈ సందర్భంగా ఆమె వివరించారు. పంపిణీ కేంద్రాల వద్ద ఇటువంటి గందరగోళం ఏర్పడకుండా పోలీసుల సహకారంతో సజావుగా యూరియా పంపిణీ జరిగిందన్నారు. చీపురుపల్లి తాసిల్దార్ డి ధర్మరాజు పర్యవేక్షణలో పంపిణీ కార్యక్రమం నిర్వహించామని ఆమె వివరించారు రైతు సేవ కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా పుట్టినరోజు వేడుకలు

పార్వతీపురం, డిసెంబర్9, ప్రభాతవార్త



కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధికి కాంగ్రెస్ పాలన అత్యవసరమని అన్నారు. బిజెపి పాలనలో దేశాభివృద్ధి కుంటుపడుతోందని, దీనికి ఉదాహరణగా ఇటీవల రూపాయి విలువ తగ్గిన సందర్భాన్ని గుర్తు చేశారు. దేశంలో కార్పొరేట్ హవా నడుస్తోందని, కార్పొరేట్ శక్తుల చేతుల్లో దేశం నలిగిపోతుందన్నారు. దేశంతో పాటు రాష్ట్రంలో ప్రజా కంఠక పాలన సాగుతోందని, దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగులు పెరిగిపోతున్నారన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్‌రావు, ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, సెల్ జిల్లా చైర్మన్ కోలాకిరణ్ కుమార్, నియోజకవర్గం చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలి... డిసిసిబి చైర్మన్ నాగార్జున

చీపురుపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



విజయనగరం జిల్లాలో వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన పంట రుణాలను రైతులకు త్వరితగతన మంజూరు చేయాలని విజయనగరం జిల్లా డిసిసిబి చైర్మన్ నాగార్జున అధికారులను కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పిఎసి ఎస్ చైర్మెన్లు అర్హత గల రైతులకు పంట రుణ మంజూరును త్వరగా పూర్తి చేయాలని కోరారు. రైతుల నుండి అవసరమైన ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, వన్ బి, అడంగల్, వంటి ధ్రుపత్రాలను తీసుకొని రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. సకాలంలో రుణాన్ని చెల్లించే రైతులకు జీరో శాతం రాయితీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. డిసిసిబి చరిత్రలో రైతులకు 100 కోట్ల పంట రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని నాగార్జున వివరించారు.

## పంట రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలి... డిసిసిబి చైర్మన్ నాగార్జున

చీపురుపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



విజయనగరం జిల్లాలో వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన పంట రుణాల ను రైతులకు త్వరితగతన మంజూరు చేయాలని విజయనగరం జిల్లా డిసిసిబి చైర్మన్ నాగార్జున అధికారులను కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పిఎసిఎస్ చైర్మెన్లు అర్హత గల రైతులకు పంట రుణ మంజూరును త్వరగా పూర్తి చేయాలని కోరారు. రైతుల నుండి అవసరమైన ఆధార్ కార్డు, రేషన్‌కార్డ్, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, వన్ బి, అడంగల్, వంటి ధ్రుపత్రాలను తీసుకొని రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. సకాలంలో రుణాన్ని చెల్లించే రైతులకు జీరో శాతం రాయితీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. డిసిసిబి చరిత్రలో రైతులకు 100 కోట్ల పంట రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా నాగార్జున వివరించారు.

## ఘనంగా తహసీల్దార్ కార్యాలయంలో దేశ నాయకుల విగ్రహావిష్కరణ పాల్గొన్న జిల్లా కలెక్టర్

లక్కవరపుకోట డిసెంబర్ 9 ప్రభాతవార్త



లక్కవరపుకోట మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉద్యోగులు దాతలు సహాయంతో ఏర్పాటు చేసిన దేశ నాయకుల విగ్రహావిష్కరణ ఉత్సవంలా మంగళవారం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు అలాగే ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కీర్తిప్రతిష్టలను ప్రపంచానికి చాటిచెప్పిన స్వాతంత్ర్య సమరయోధులు, దేశ నాయకులైన మహనీయుల్ని నిత్యం స్మరించుకోవడం అందరి బాధ్యత అని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి,అన్నారు ముందుగా కార్యాలయ ప్రాంగణంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు, మహాత్మాగాంధీ, బి.ఆర్.అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, పొట్టి శ్రీరాములు, స్వామి వివేకానంద, గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు, మదర్ థెరిసా, సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిరావుపూలే, ఏపీజే అబ్దుల్ కలాం వంటి 13మంది మహనీయుల విగ్రహాలను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్టీల్ ఎక్స్చేంజ్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి పి.బాలకృష్ణ, మహామాయ కర్మాగార యాజమాన్య ప్రతినిధి కమలాకర్ రెడ్డి, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పి.వి.రత్నాజీ, కొత్తవలస ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జెడ్పిటీసి కరెడ్ల ఈశ్వరరావు, వైసీపి మండల అధ్యక్షుడు సింగపూర్ సత్యనారాయణ, మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు, పాల్గొన్నారు.

## గరుగుబిల్లి మండలంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..

గరుగుబిల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లాలోని గురుగుబిల్లి మండలం ఖడ్గవలస జంక్షన్ వద్ద నిర్వహించిన అద్భుదయ సైకిల్ యాత్రకు స్వాగతం పలుకుతూ జరిగిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ !! కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూజిల్లాను పూర్తిగా డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే దిశగా జిల్లా పోలీసుశాఖ పలు అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నారని అన్నారు. డిఎస్పి రాంబాబు, నాయకులు అక్కేన మధుసూదన్‌రావు, అంబటి రాంబాబు, దొంకాడ రామకృష్ణ, విజయాకుంశం, మర్రాపు పురుషోత్తం నాయుడు, మరడాన తవిటి నాయుడు, మరడాన నారాయణస్వామి, కోట సుమన్, పోలీస్ శాఖ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి..

బాడంగి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



డ్వాక్రా సంఘాలలో ఉన్న సభ్యులందరు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని రాబోయే 5 సంవత్సరాలలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓ ఎస్.రామక్రిష్ణ కోరారు. బాడంగి వెలుగు మండల కార్యాలయంలో ఎ.పి.ఎం ఎ.రత్నకుమార్ ఆధ్వర్యంలో జరుగు చున్న విజన్ బిల్డింగ్ శిక్షణకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న ఋణాలన్ని జీవనోపాధి కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా పారిశ్రామిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని, వీటి ద్వారా మీ కలలను సాకారం చేసుకోవాలని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం జండర్ ప్రతిజ్ఞ, ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఎ.పి.ఎం ఎ.రత్నకుమార్, సి.సిలు వెంకటేష్, సింహాచలం, ప్రసాద్, బాలకృష్ణ, వి.ఓ.ఎ. అన్నీ గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మల్యాడలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

నెల్లిమర్ల, డిసెంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని మాల్యాడ గ్రామంలో పొలం పిలుస్తుంధి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పలు రాజకీయ పక్షాల నాయకులు, రైతులు, వ్యవసాయ విస్తరణాధికారులు హాజరయ్యారు. యూరియా, ఎరువుల నిర్వహణ గురించి రైతులకు వివరించారు. బొప్పడాం రైతు సేవా కేంద్రం వద్ద ధర్తి మాత బచావో అభియాన్ (భూమాత పరిరక్షణ కమిటీ)కార్యక్రమం నిర్వహించారు. ఎరువుల నిర్వహణ, నేల ఆరోగ్య పరిరక్షణ, తక్కువ ఎరువులు వాడటం ద్వారా నేల సంతానోత్పత్తి మెరుగుదల గురించి మండల వ్యవసాయ అధికారి శ్రీలక్షి ్మ వివరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు పప్పల బలరాం, టీడీపీ నాయకుడు గేదెల మహేష్, రైతులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన సాల్ట్ ద్వారా టూ ల్ రిప్రెస్ శిక్షణ కార్యక్రమం

**శిక్షణలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఏపీసి రామారావు**


తెర్లాం డిసెంబర్ 09,ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనములో రెండు రోజులుగా జరుగుతున్న సాల్ట్ ప్రోగ్రాం ద్వారా టూల్ ఫ్రీ ప్రెస్ శిక్షణ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి సమగ్ర శిక్ష కార్యాలయ ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూల్ రిప్రేస్ శిక్షణకు ఎంపిక చేయబడిన కొంతమంది ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమగ్రమైన శిక్షణ పొంది విద్యార్థులకు విద్యాసామర్థ్యాల పైన తగిన శిక్షణ పొంది బోధన చేయాలని పిలుపునిచ్చారు. మండల విద్యాశాఖ అధికారి జే. త్రినాధ రావు శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి పలు రకాల సూచనలు అందించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎం.రమేష్ కోట శ్రీధర్ పి శ్రీదేవి ఎస్.సంగమేశ్వర రావు సిఆర్పిలు గాడి నాగేశ్వరరావు పి అప్పన్న సత్యనారాయణ శ్రీనివాసరావులతో పాటు 23 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే పీ4 ప్రధాన లక్ష్యం"- ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

లక్కవరపుకోట డిసెంబర్ 9 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీ-4 లోబంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు మంగళవారం ఆమె ఎల్ కోట లోని క్యాంపు కార్యాలయంలో లక్కవరపుకోట మండలం కళ్ళేపల్లి, లచ్చంపేట గ్రామాలకు చెందిన రెండు పేద కుటుంబాల వివాహాలకు మండల అంజలి, చప్ప సౌజన్యకీ చెరో రూ.25,000/- చొప్పున మొత్తం రూ.50000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే %ూ%4 యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నియోజకవర్గ నాయకులందరూ తమ తమ గ్రామాల్లో బంగారు కుటుంబాల యొక్క బాధ్యతను తీసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్,ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు,రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు, డోకుల అచ్చెం నాయుడు,ప్రధాన కార్యదర్శి గండి శ్రీ రామూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ కొట్యాడ ఈశ్వరరావు,జామి అప్పల నాయుడు, ఎంపీటీసీ సతీష్, చెల్లం నాయుడు, మాజీ సర్పంచ్ పిల్లా అప్పలరాజు,జక్కాన కన్నబాబు,వీర మహిళా ఎర్ర వెంకటలక్ష్మి మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం 25
వార్త

## గ్రామ పంచాయతీ అనుమతి కోసం గ్రామ సభ

దత్తరాజేరు డిసెంబర్ 8 ప్రభాత వార్త



మండలంలోని మర్రివలస గ్రామానికి నూతన పంచాయతీ కోసం గ్రామ ప్రజలు గ్రామ సభలోకార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నారని పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణ తెలిపారు మరడాం పంచాయతీ మధుర గ్రామమైన మర్రివలస పంచాయతీ కోసం గ్రామ సర్పంచ్ తీర్మానం ఇవ్వడం జరిగింది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా గ్రామపంచాయతీలు ఏర్పాటుకు దరఖాస్తులు చేసుకోమని తెలుపగా అందుకు సరిపడా మర్రి వలస గ్రామానికి పంచాయతీ ఇవ్వడానికిరెవెన్యూ పరంగా గాని జనాభా పరంగా గాని ఓటర్లు జాబితా పరంగాఅన్ని అనుమతులు సరిపోయని గ్రామస్తులు తెలిపారు అందులో భాగంగా మా గ్రామానికి నూతన పంచాయతీ ఇప్పించాలని కార్యదర్శినీ కోరారు. సర్పంచ్ రామలక్ష్మి టిడిపి నాయకుడు రామారావు ఉపాధ్యాయుడు సూర్యనారాయణ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## సంతకాలు ప్రదర్శన ర్యాలీని విజయవంతం చేయండి

వేపాడ,డిసెంబరు9, ప్రభాతవార్త



కోటి సంతకాలు సేకరణ, ప్రదర్శన ర్యాలీని కార్యకర్తలు నాయ కులు విజయవంతం చేయాలని వేపాడ మండల వైయస్సార్ సిపి మండల అధ్యక్షులు ముమ్ములూరు జగన్నాథం కోరారు. శృంగవరపుకోట నియోజకవర్గంలో సేకరించిన 52 వేల సంతకాలు మీడియాకు చూపించి టాటా ఏసీ వాహనంతో బుధవారం ఉదయం ఎస్.కోట దేవి గుడి జంక్షన్ వద్ద నుండి జిల్లా పార్టీ కార్యాలయానికి తరలించడం జరుగుతుందని తెలిపారు. వేపాడ మండలం నుండి ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు ఎంపీపీ జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అనుబంధవిభాగాల అద్యక్షులు, వార్డ్‌మెంబర్స్, కార్యకర్తలు వారి వాహనాలతో పాల్గొనాలని ఆయన కోరారు.

## సింగపూర్ సత్యన్నారాయణను సన్మానించిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కోళ్ల

లక్క వరపు కోట డిసెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోరాడ శ్రీనివాస రావు కార్యాలయ అభివృద్ధి దేశ నాయకులు విగ్రహాలు ఏర్పాటు కై చేసిన అభ్యర్ధన మేరకు తన వంతుగా 2.7 లక్షలు ఖర్చుతో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ (సింగపూర్) స్వతంత్ర సమర యోధుడు తెలుగు వాడు అయిన అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ విగ్రహంని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ఆవిష్కరించారు. సత్యనారాయణను కలెక్టర్ ఎమ్మెల్యే కోళ్ల ఆర్డిలోలు దుస్సాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఇటువంటి కార్యక్రమంకి ఎవరు సహాయం అడిగినా కాదన కుండా సత్యనారాయణ తనకు తోచిన సహాయం చేస్తారు అని చిన్న వయసు నుంచే దేశ భక్తి కలిగి సమాజ సేవ లో భాగంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సత్యనారాయణకి మంచి దాతగా గుర్తింపు వుంది అని ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రశంశించారు.

## గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి..

నెల్లిమర్ల డిసెంబర్ 9 ప్రభాతవార్త



నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామంలో గ్రంథాలయ శాశ్వత భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించాలని జరజాపుపేట గ్రామ పెద్దలు కోరారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, నవోదయ గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు పోలుబోతు రామారావు, సభ్యులు, వివిధ ఉద్యోగులు నెల్లిమర్ల తహసిల్దార్ కె.శ్రీకాంత్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. వైస్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ విద్యారంగంలో ఎంతో ఉన్నతని సాధించిన జరజాపుపేట ప్రాంతానికి పూర్వపు పెద్దల పుణ్యమా అని లైబ్రరీ వచ్చినప్పటికీ, అది అద్దె భవనాల్లో నడుస్తూ ఉండడం వలన, పూర్తిస్థాయి వినియోగంలోకి రాలేకపోవడం జరుగుతోందన్నారు. ఎందుకు తహసిల్దార్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.పెద్దలు, గ్రంథాలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి : డి.ఎస్.పి భవ్యరెడ్డి

దత్తిరాజేరు డిసెంబర్ 9 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని బొబ్బిలి సబ్ డివిజన్ డిఎస్పి జి భవ్య రెడ్డి తెలిపారు. మంగళవారం వార్షిక తనిఖీలు భాగంగా పెదమానాపురం పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. అందులో భాగంగా కేసులు వివరాలు వాటి పురోగతి రికార్డులను స్టేషన్ పరిసరాల పరిశుభ్రత ఎస్పైపనితీరు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. గజపతినగరం సీఐ జీవివి రమణతో కలిసి రోడ్డు ప్రమాదాల జరక్కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్తూ ప్రజల ప్రమాదాల బారిన పడకుండా వెంటనే అమలు పరచాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది ఆర్టీసీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ఫైలెట్ స్కీం ట్యాంక్‌లు ప్రారంభించిన మంత్రి

సాలూరు డిశంబర్ 9 ప్రభాతవార్త :



సాలూరు టౌన్ పలు వార్డుల్లో నీటి కొరత లేకుండాడా వాటర్ ఫైలెట్ స్కీం ట్యాంకులు నిర్మించి కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి క్లాలటీ ఇచ్చారు.మున్సిపల్ నిధులతో పట్టణంలో ఉన్న వార్డులలో సుమారు 14 లక్షల 4 వేలతో వాటర్ ఫైలెట్ స్కీం ద్వారా నూతన ట్యాంకులు ఏర్పాటు చేసారు. అందులో భాగంగా మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా ఆ వార్డులతో పాటుగా 4 వార్డులో రెండు వాటర్ ఫైలెట్ స్కీం ట్యాంక్‌లు ప్రారంభించారు. మంగళవారం ఉదయం అక్కడకు చేరుకున్న మంత్రి సంధ్యారాణీకి కౌంసలర్ గొల్లపల్లి.వరప్రసాద్,గుమ్మా.నాగార్జున,నిమ్మకాయల కుమార్ ఘణంగా స్వాగతం పలికి దుశ్శాలువతో సన్మానించారు టిడిపి టౌన్ ప్రెసిడెంట్ చిట్టి,రాయప్ప,దేవి, అప్పయమ్మ,రాధ పార్టీ లీడర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లాలో గ్రామీణ రోడ్లు బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 84.62 కోట్లతో పనుల మంజూరు

**రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ -జిల్లాలో 67 పనులను మాంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం -సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులు మంజూరు -కార్యరూపం దాల్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ**

విజయనగరం,డిశంబర్ 9 ప్రభాతవార్త :



విజయనగరం జిల్లాలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనుందని, గత ప్రభుత్వ హయాంలో మరమత్తులకు నోచుకొని పంచాయతీరాజ్ రోడ్లను నిర్మించేందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకం స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్స్ (సాస్కి) నిధులతో జిల్లా వ్యాప్తంగా 67 పనులకు రూ. 84.62 కోట్లతో జిల్లాలో రోడ్లను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన పరమైన అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా బొబ్బిలి నియోజకవర్గంలోని 8 పనులకు, చీపురుపల్లి నియోజకవర్గంలో 10 పనులకు, గజపతి నగరం నియోజకవర్గంలో 7 పనులకు, నెల్లిమర్ల నియోజకవర్గంలో 17 పనులకు,రాజాం నియోకవర్గంలో 6 పనులకు, ఎస్ కోటలో 7 పనులకు, విజయనగరంలో 12 పనులకు అనుమతులు దక్కాయని, ఈ నిధులతో రహదారులు, బ్రిడ్జిలను అభివృద్ధి చేసేందుకు పరిపాలన పరమైన ఉత్తర్వులు వెలుపడ్డాయని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారుల అభివృద్ధి పథకం( ఏ పీ ఆర్ ఆర్ ఎస్ పి) పథకం కింద ఈ పనులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వటం సంతోషించాల్సిన విషయం అని ఆయన తెలియజేశారు. ఇటీవల గజపతినగరం నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన జామి మండల పరిధిలోని శాసనపల్లి పెదవేమలి మధ్య సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న హై లెవెల్ వంతేన నిర్మాణ పనులకు, గజపతినగరం మండలం ఆంధ్ర ఆర్ అండ్ బి రోడ్ నుంచి మర్రివలస మధ్య రహదారితోపాటు బ్రిడ్జి నిర్మాణపనులకు అనుమతులు రావడం పట్ల ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. విజయనగరం జిల్లా పరిధిలో ఇంతపెద్ద ఎత్తున రహదారులు, బ్రిడ్జి నిర్మాణ పనులకు అనుమతులు రావడం వెనక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నేత నారా లోకేష్ చొరవ ఎంతో ఉందని, వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఈ ప్రకటనలో వివరించారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అమలుపై మంత్రి కొండపల్లి సమీక్ష

విజయనగరం,డిశంబర్ 9 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేయాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) సద్వినియోగం చేసుకుని గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) అమలు జరుగుతున్న తీరును మంత్రి ఆ శాఖ అధికారులతో సమీక్షించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా చేపట్టిన పనులను పురోగతిపై ఈ సమావేశంలో చర్చించారు. ఇప్పటికే ఈ పథకం కింద చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపు, పెండింగ్ బిల్లుల స్థితి ఆయా పనుల పురోగతిపె ప్రధానంగా చర్చ జరిగింది. డుమా పిడి శారదాదేవి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్, విజయనగరం ఈఈ రత్నకుమార్, బొబ్బిలి ఈఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సంత అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**కోటబొమ్మాళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** జిల్లాలోనే అతిపెద్ద నారాయణవలస గురువారం సంత అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. మంగళవారం తహసీల్దార్ ఆర్.అప్పలరాజు, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, డి.ఈ సుధాకర్, జేఈ అజిత్‌కుమార్‌లతో కలిసి సంతమైదానం పరిశీలించారు. ఈ సందర్భంగా 16 షాపులు, రూ.2కోట్లు వ్యయంతో అంతర్గత సీసీరోడ్డు, అలాగే పశువులకు సంబంధించిన షెడ్లు, ప్రజలకు నీడ, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆయన సూచించారు. ముందుగా ఇంజనీరింగ్ సిబ్బంది సంబంధిత పనుల నిర్మాణాలు చేపట్టాలని ఆయన అన్నారు. స్థానికుల నుంచి పలు సమస్యలు అడిగి ఆయన తెలుసుకున్నారు. ఆయనతో పాటు టీపీ పంగ రమేష్, స్థానికులు ఉన్నారు.

## మున్సిపల్ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, డిసెంబర్ 9 ప్రభాతవార్త** రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థలో విలీనమైన ఎచ్చెర్ల మండలానికి చెందిన కుశాలపురం, తోటపాలెం గ్రామాలను పంచాయతీలుగా మరలా మార్చాలని ఎమ్మెల్యే మరొకసారి మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి నారాయణ స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల టీడీపీ అధ్యక్షులు బెందు మల్లేశ్వరరావు, నాయకులు పైడి అన్నంనాయుడు ఉన్నారు.

## చొౌత్రాయిపురం ఎంపీపీ పాఠశాలకు ప్రింటర్ బహుకరణ



**కంచిలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కంచిలి మండలం చొౌత్రాయిపురం గ్రామంలో గల ఎంపీపీ పాఠశాల విద్యార్థులు యొక్క మౌళిక అవసరాలు మరియు విద్యార్థులు యొక్క ప్రతిభా పాటవాలు దృష్టిలో పెట్టుకొని బూరగాం గ్రామానికి చెందిన కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మద్దు మాధవరావు (భీమవరం) బహుకరించిన 15000 రూపాయలు విలువ గల ప్రింటర్‌ను ప్రధానోపాధ్యాయులు మద్దు తిరుపతిరావు అన్నయ్య గారి అబ్బాయి ఇంజనీరింగ్ అసిస్టెంట్ మద్దు రామకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా హాజరైన గ్రామ పెద్దలు కోట వాసు, పత్రీ నవీన్, పత్రీ రామారావు మాట్లాడుతూ ఎంతో విశాలమైన మంచి హృదయంతో, సేవాగుణంతో ఎంతో విలువైన, ప్రస్తుతం పాఠశాల విద్యార్థులకు అవసరమైన ఈ పరికరంను బహుకరించినందుకు అభినందనలు తెలియజేస్తూ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మద్దు రామకృష్ణకు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్ల లింగమూర్తి మాస్టర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## తమ్మినేని సీతారాంను కలిసిన కృష్ణదాస్, రవిబాబు



**ఆముదాలవలస, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మాజీ స్పీకర్ పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతారాంను ఆమదాలవలస తన నివాసం వద్ద మాజీ డిప్యూటీ సిఎం, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మరియు జిల్లా పరిశీలకులు కుంభ రవిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ మరియు జిల్లా రాజకీయ పరిస్థితులపై చేర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర (పార్లమెంట్) కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు యువ నాయకులు చిరంజీవి నాగ్ పాల్గొన్నారు.

## రేషన్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి



**పాతపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండలంలోని కోదూరు పంచాయతీ పరిధిలో రేషన్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు మంగళవారం కోదూరు పంచాయతీ ప్రహరాజపాలెం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ డిపోలను రేషనలైజేషన్ పద్ధతిలో కోదూరు పంచాయతీ వారికి రంకిణి పంచాయతీలో కలపడం జరిగిందని, రేషన్ తీసుకోవాలంటే సుమారుగా 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న బగంతర గ్రామానికి వెళ్లాల్సి వస్తుందని వాపోయారు. సరైన రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, ఆ గ్రామంలో నెట్వర్క్ సిగ్నల్స్ సరిగా ఉండక రేషన్ కోసం పడిగాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందు తమ పంచాయతీకి కూతవేటు దూరంలో ఉన్న జిసిసి డిపోలో రేషన్ ఇచ్చేవారని, మళ్లీ ఈ డిపోలోనే రేషన్ ఇచ్చే విధంగా సౌకర్యం కల్పించాలన్నారు. లేకుంటే రేషన్ సబ్ డిపోను కోదూరు పంచాయతీలో ఏర్పాటు చేసి తమ గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకి గ్రామస్తులు కోరారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి తహశీల్దార్ నందిగాం ప్రసాదరావు, సిఎస్ డిటి కుమారి సమక్షంలో ఆర్డీవోకు ఫోన్ చేసి సమస్యను వివరించారు. అందుకు ఆర్డీవో సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి నుంచి కోదూరు, ప్రహరాజపాలెం గ్రామాల్లో రేషన్ పంపిణీకి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు గాను వారు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగుమహంతి శ్రీదేవి, జాడ తులసి, పకీర్, జమాల్, రోజా తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ పోటీలు



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త** స్థానిక సురంగిరాజా మైదానంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి స్కూల్ విద్యార్థుల గ్రిగ్స్ పోటీలు ముగిసాయి. ముగింపు పోటీల్లో ముఖ్య అతిథులుగా ఎంఎల్సి నర్తు రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథం, రాష్ట్ర అథ్లెటిక్స్ చైర్మన్ కె.హరిబాబు, జిల్లా పీఈటీ అధ్యక్షుడు పి.తవిటయ్య, జోన్ అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, పద్మలోచన, రామారావు, ఎంఎస్ఓ కృష్ణ పుడియా, హెచ్ఎంలు జాడు ప్రకాష్, సూర్యారావు, పీఈటీలు గణేష్, శ్రీనివాస్ పూండి, ఆనంద్, రంగారావు, మోహన్, వెంకటేష్, శ్రీనివాస్, శైలజ, పద్మ, ఊర్మిళ, భారతి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## సిండికేట్లుకు వరంగా మారిన జిసిసి



**సీతంపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త** గిరిజన సహకార సంస్థ (జిసిసి) సిండికేట్ వ్యాపారులకు వరంగా మారింది. వారు నిర్ణయించిన ధరకే నిత్యావసర సరుకులు కొనుగోలు చేయవలసిన పరిస్థితి నెలకొంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిత్యావసర సరుకులను కొనుగోలు చేయడానికి జీసిసి టెండర్లు నిర్వహిస్తున్నారు. ఈ టెండర్‌లో వ్యాపారులు చూపించిన రకం ఒక విధంగా ఉంటే పంపిణీ చేసేటప్పుడు మరో రకాన్ని పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వీటిని నివారించవలసిన అధికారులు సిండికేటులకు పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మంగళవారం సీతంపేట ఐటిడిఎ ఎస్ ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో టెండర్లను ఇన్‌చార్జ్ ఏపీవో వెంకట గణేష్ గిరిజన శాఖ డిడి అన్న దొర ఆధ్వర్యంలో టెండర్లను నిర్వహించారు. ఈ టెండర్‌లో పాల్గొన్నవారు ప్రతి ఏటా ఈ వ్యాపారులే టెండర్‌లో పాల్గొని టెండర్లను దక్కించుకుంటున్నారు. వీరి ఆధిపత్యం జిసిసిలో గత రెండు దశాబ్దాలుగా జరుగుతోందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గురుకులాలకు జిసిసి డిఆర్ డిపోలకు సరుకులను ఈ వ్యాపారులు పంపిణీ చేస్తున్నారు. గతంలో గురుకులాలకు సరఫరా చేసే సరుకులు సంబంధిత అధికారులు పర్యవేక్షించేవారు నాణ్యతలేని సరుకులను తిరిగి పంపించేవారు ఇటీవల కాలంలో ఆ పరిస్థితి లేకపోవడంతో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం సిండికేట్లకు వరంగా మారింది ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఆ టెండర్‌లో దక్కించుకున్న సరుకులు సరఫరా జరుగుతున్నాయా లేదా అనేదానిపై దృష్టి సారించవలసిన అవసరం ఉంది.

## నారాయణ సేవ చేస్తోన్న సత్యసాయి సంఘం



**జలుమూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండలంలోని సత్య సాయి సంఘం, నగిరి కటకం వారు అచ్యుతాపురం పీహెచ్‌సికు వచ్చిన గర్భిణీలకు ప్రతి నెల 9వ తేదీన అన్నసంతర్పణ చేపడుతున్నట్లు వైద్యాధికారిణి పూజారి సుజాత పేర్కొన్నారు. ఆ రోజు ఆసుపత్రికి వచ్చిన రోగులకు, ఆసుపత్రి సిబ్బందికి సుమారు 50 మందికి నారాయణ సేవ కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం వైద్యాధికారిణి ప్రసన్న లక్ష్మి, సిబ్బంది, సత్య సాయి సేవ సంఘం వారు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాల సాధనలో ఆయా శాఖలు వేగం పెంచాలి



**శ్రీకాకుళం, డిసెంబరు 9 ప్రభాతవార్త:** ప్రభుత్వ శాఖల పనితీరులో వేగం పెంచి, కీలక పనితీరు సూచికలు (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ఆధారంగా లక్ష్యాలను సమయపాలనతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వారపు వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన శాఖల వారీగా సుదీర్ఘ సమీక్ష చేపట్టారు. కే పీ ఐ ఆధారంగానే శాఖల పనితీరు మూల్యాంకనం జరుగుతుందని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి తావులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ, మైనారిటీ వెల్ఫేర్, అటవీ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఐసిడిఎస్, ఎస్సీ కార్పొరేషన్ల ప్రగతిపై కలెక్టర్ వివరంగా చర్చించారు. రైతులకు అందే సేవలు, సంక్షేమ పథకాల పారదర్శక అమలు, వైద్యం, ఆరోగ్యం అంశాలలో పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రజా సానుకూల దృక్పథంలో ఆర్టీసీ, పెన్షన్ల పంపిణీ, ఇంటింటికి చెత్త సేకరణ అంశాలలో ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ సిబ్బంది ప్రవర్తన, ప్రయాణీకుల రక్షణ అంశాలలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలవడంపై అధికారులను కలెక్టర్ అభినందించారు. జిల్లా, మండల స్థాయిల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆయన ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటిన గురుకులం విద్యార్థులు



**బూర్జ, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** ఆముదాలవలస నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో (గ్రిగ్స్) మండలంలోని కొల్లివలస డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఇందులో సీనియర్స్ విభాగం నుండి బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీల్లో విన్నర్స్‌గా నిలిచారు. 800, 400, పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. 100 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించారు. జూనియర్స్ విభాగం నుండి వాలీబాల్ విన్నర్స్‌గా నిలిచారు. బాల్ బ్యాడ్మింటన్‌లో ద్వితీయ స్థానం సాధించారు. నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులను జిల్లా కోఆర్డినేటర్ వై.యశోద లక్ష్మి, ప్రిన్సిపాల్ నూక రామకృష్ణలు అభినందించారు.

## కన్నేవలసలో పొలం పిలుస్తోంది



**కోటబొమ్మాళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండలంలోగల కన్నేవలస గ్రామంలో మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో టెక్కలి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కె.జగన్మోహన్‌రెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను పరిశీలించారు. మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఉధృత్తి ఎక్కువగా ఉందని దీని నివారణ చర్యలు గూర్చి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సుప్రియ, రైతులు పాల్గొన్నారు.

## ఎచ్చెర్లలో పలు రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు

### ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, డిసెంబర్ 9 ప్రభాతవార్త** ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలో గల రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రహదారుల కోసం పంపించిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. రహదారుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు నియోజకవర్గ ప్రజల తరఫున ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గంలో పలు రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్‌హెచ్-16 నుండి పాతర్లపల్లి పోతయ్యపేట రహదారి వరకు చిల్లపేటరాజాం రోడ్(7.73 కి.మీ రూ.2.77 కోట్లు), ఎన్‌హెచ్-16 నుండి కృష్ణాపురం రోడ్ జంక్షన్ వరకు బొంతుపేట, గుమడం మరియు మెట్టవలస రోడ్(7.05కి.మీ రూ.1.43 కోట్లు), పోగిరి ఆర్ అండ్ బీ రోడ్ జంక్షన్ నుండి వి.పి.రోడ్ వరకు జాడ మీదుగా జి.సిగడాం మండలం లిమిట్స్ వరకు (14.30కి.మీ రూ.1.58 కోట్లు), సి.హెచ్.ఆర్ రోడ్డు నుండి టి.డి.వలస మరియు రెల్లిగెడ్డ మార్గంగా గేదలపేట వరకు (2.83 కి.మీ రూ.1.74 కోట్లు), వి.పి.రోడ్డులో నుండి డీ.ఆర్.వలస వరకు (1.27కి.మీ రూ.0.84 లక్షలు), తోటపాలెం నుండి మత్స్యలేశం రహదారి వరకు ముద్దాడ మరియు రామ జోగిపేట- ఓ.ఏ. అగ్రహారం మార్గంగా (9.84 కి.మీ రూ.3.10 కోట్లు), ఆర్ఎన్‌డిబి రోడ్ వద్ద పొన్నాడ నుండి ఆర్ఎన్‌డిబి రోడ్ వద్ద కమ్మపేట మార్గంగా కొంగరాం వరకు (3.61కి.మీ రూ.2.13 కోట్లు), కొయ్యం నుండి బడివానిపేట వరకు నిమ్మన అవనిపేట మార్గంగా (3.14కి.మీ రూ.1.77 కోట్లు), 11/5 కిమీ ఆర్ఎన్‌డిబి రోడ్ వద్ద భగీరధిపురం నుండి మూసవానిపేట వరకు కొయ్యం మార్గంగా (2.77కి.మీ రూ.1.83 కోట్లు) నిధులు మంజూరయ్యాయి.

## లేగదూడల ప్రదర్శన



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండపల్లిలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జాయింట్ డైరెక్టర్ సి.హెచ్. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన జరిగింది. దూడలకు నట్టల నివారణ మందులు, కాలేయ టానిక్‌లు అందించారు. పెంపకంలో మెళకువులు వివరించారు. కోట రమేష్, పాలేపు బృందావన్, లెంక నరేష్‌ల దూడలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాతిర్ల చంద్రశేఖర్‌రెడ్డి, బర్రి నూకరాజు, కె.గోపి, పరమేష్, వల్లభరావు, మామయ్య, ఘనశ్యాం బెహరా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సంవత్సరం వృద్ధిరేటు పెరగాలి



**పాతపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** పశుసంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు ద్వారా ప్రతి సంవత్సరం వృద్ధిరేటు పెరగాలని పాతపట్నం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు ఆదేశించారు. పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పశు వైద్యులు మరియు సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ పాలు, మాంసము, గుడ్ల ద్వారా వృద్ధిరేటు ప్రతి సంవత్సరం కచ్చితంగా 15% పెరగాలని సూచించారు. రైతు సేవా కేంద్రం వారీగా పాలు, మాంసము, గుడ్లు వృద్ధిరేటు సూచికలు ప్రతి ఒక్కరి దగ్గర ఉండాలన్నారు. ఈ ఉత్పత్తులు పెరగడానికి మనము ఎటువంటి ప్రణాళిక తయారు చేసుకోవాలో అందరు కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మినీ గోకులాలు, పశుగ్రాస పెంపకం, పశుదాన పంపిణీ, డి వార్మింగ్ మందుల పంపిణీ, సిబ్బందికి శిక్షణా తరగతులు మొదలగు చిన్న తరహా ప్రణాళికల ద్వారా వృద్ధిరేటు పెంచాలని తెలిపారు. సెక్స్ సార్టెడ్ సేమన్, గొర్రెల మేకల యూనిట్లు పంపిణీ, గోడ్డు మోతు చికిత్స శిబిరాలు, దేశవాలి కోళ్ల హేచింగ్ యూనిట్స్ మొదలగు భారీ ప్రణాళికల ద్వారా వృద్ధిరేటు పెంచాలన్నారు. గొంతు వాపు, మేకల్లో మసూచి వ్యాధి నివారణ టీకాలు ఈ నెల 15వ తేదీ లోపు పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమీక్షలో ముందుగా వృద్ధిరేటు ఎలా లెక్కలు వేయాలనే అంశంపై కొరసవాడ పశువైద్యాధికారి బి.అనిల్ సిబ్బందికి వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో పశువైద్యాధికారులు బి.శ్రీవాణి (సీధి), కె.మౌనిక (పెద్దలోగిడి), పాతపట్నం, మెళియాపుట్టి మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల నియోజకవర్గ కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అధ్యక్షతన మంగళవారం పాతపట్నం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందన్నారు. ఇందుకు గాను వైఎస్సార్ సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో కోటి సంతకాల సేకరణలో భాగంగా అన్ని పంచాయతీల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించామని ఆమె అన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైకాపా ఎప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కంచిలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త** మండలం జలంత్రకోట జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. సీర సాయి (28) బైక్‌పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో గాయాలు పాలైన సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కంచిలి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దాతల ఊదారం గొప్పది

### గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ



**బూర్జ, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** విజ్ఞులు, విద్యావంతులైన దాతలు ఉదారం చాలా గొప్పదని బూర్జ శాఖ గ్రంథాలయం అధికారిణి సునీత అన్నారు. మంగళవారం బూర్జ శాఖ గ్రంథాల యానికి పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పుస్తకాలు, ఫర్నిచర్ అందించారు. పుస్తకాలు, ఫర్నిచర్ వంటి అనేక సమస్యలతో సతమతమ వుతున్న బూర్జ గ్రంథాలయం పాఠకులకు తీవ్ర ఇబ్బందికి గురిచేస్తుంది. గ్రంథాలయం దుస్థితి గూర్చి ఉపాధ్యాయుడైన తన మిత్రుడు కుమిలి దిలీప్ కుమార్‌కు వివరించారు. దీనిపై ఆయన స్పందించి దిలీప్ కుమార్ ప్రత్యూషల వివాహ దినోత్సవం సందర్భంగా మంగళవారం గ్రంథాలయానికి పోటీ పరీక్షల మెటీరియల్ నిమిత్తం మూడు వేల రూపాయలు అందజేశారు. అంతేకాకుండా ఇక్కడ పరిస్థితి గూర్చి తన మిత్రులకు దిలీప్ విన్నవించగా పట్నాయకుని శివప్రసాద్, బారాటం మాధవరావు, వారణాసి మోహన్రావు, కోట్నీ సాయి ప్రసాద్ గ్రంథాలయానికి అవసరమైన ఫర్నిచర్ అందించారు. దాతలను లైబ్రేరియన్ సునీత, అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పాఠకులు అభినందించారు. వేలాది మంది నిరుపేద విద్యార్థులకు పాఠకులకు విజ్ఞానాన్ని చైతన్యాన్ని అందించే గ్రంథాలయాన్ని ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు దాతలు ధనికులు మంచి మనసుతో ఉదారం చూపించాలని లైబ్రేరియన్ కోరారు.

## కేంద్రమంత్రిపై విమర్శలు చేయటం తగదు

### ఇదంతా ఇండిగో అంతర్గత వ్యవహారం



**కోటబొమ్మాళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును ఇండిగో వ్యవహారంపై ప్రతి పక్షాలు విమ ర్శలు చేయటం తగదని రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవింద రాజులు అన్నారు. మంగళ వారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండిగో గత నెలలో ఇండిగో యాజమాన్యంతో ఎప్‌డిటీసి నిబంధనలు అమలు చేయటం కోసం సమావేశం నిర్వహించి నిబంధనలపై చర్చించినప్పటికీ ఆ నిబంధనలు ఇండిగో బేఖాతరు చేస్తూ నిబంధనలు పాటించకపోవడం ముఖ్య కారణమన్నారు. సిబ్బంది రోష్టరింగ్ విధానాలు లోపం, ఇండిగో సిబ్బంది నియామకం తగినంతగా నియమించకపోవడం వలన కేంద్రమంత్రిపై విమర్శలు చేయటం ఎంతవరకు సమంజసమన్నారు. కేంద్రమంత్రి ప్రపంచ దేశాల ప్రసంశలు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమీషా పెద్దలు అయన పనితీరుపై ప్రసంశలు ఇస్తున్నారని ఆయన అన్నారు. రాజ్యసభలో ప్రతి పక్షాలకు జవాబు చెబుతూ ప్రభుత్వం విమాన రంగాన్ని సామా న్యులు కూడా ప్రయాణం చేసే విధంగా టిక్కెట్ ధరలు కూడా తగ్గించటం వలన విమానయానికి డిమాండ్ పెరిగిందన్నారు. మరిన్ని విమానాశ్రయాలు పెరగటం కూడా ప్రయాణీకులు రద్దీ పెరిగిం దన్నారు. దీనిపై తప్పుడు ప్రచారం చేయటం తగదన్నారు. ఇదీ పూర్తిగా ఇండిగో వైపల్యం అన్నారు. దీనిపై కూడా విచారణ చేయటం కోసం కమిటీ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సమ స్యలు త్వరితగతిన తొలగిపోయి తొందరలో సమస్యలు తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం, విమాన యానశాఖ అన్ని శాఖలు పని చేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ జామి వెంకటరమణ, నీటి సంఘాల అధ్యక్షుడు కర్రి అప్పారావు, పీఏసీఎస్ డైరెక్టర్లు సాసు మంతు ఆనందరావు, రాంకుమార్, కొత్తమ్మతల్లి ఆలయ పాలకమండలి అధ్యక్షులు కోరాడ గోవిందరావు, టీడీపీ పట్టణశాఖ అధ్యక్షుడు కోరాడ పెద్ద గోవింద, బోయిన వెంకప్ప ఉన్నారు.

## ప్రజా సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే 'మామిడి'


**పాతపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ప్రజల సమస్యలను స్వయంగా ఆయనే అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు వెంటనే సిఫార్సు చేశారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## రైతుల ధాన్యం త్వరితగతిన కొనుగోలు చేయాలి: ఎమ్మెల్యే 'మామిడి' గోవిందరావు



**పాతపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** రైతుల ధాన్యం త్వరితగతిన కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఐదు మండలాలకు చెందిన వ్యవసాయశాఖ అధికారులతో ధాన్యం కొనుగోలు పురోగతిపై మామిడి గోవిందరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణను వేగవంతం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఇందుకు గాను తక్షణమే చర్యలు తీసుకోవాలని, రైతుల పంట ఒక్క గింజ కూడా నిల్వ ఉండకుండా తేమ శాతం పేరుతో వివాదాలు లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరగాలని ఆయన సూచించారు. రైతులకు న్యాయమైన ధర అందే విధంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. మెళియాపుట్టి, హిరమండలం, కొత్తూరు, పాతపట్నం, ఎల్ఎన్‌పేట మండలాలకు చెందిన అధికారులు పాల్గొని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న కార్యకలాపాలపై వివరాలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరించడమే తమ ధ్యేయమని ఆయన తెలియజేశారు.

## పెండింగ్ సర్వేలను పూర్తి చేయండి



**పాతపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** జిఎస్ డబ్ల్యూఎస్ పెండింగ్ సర్వేలను పూర్తి చేయాలని మండల గ్రామ, వార్డు సచివాలయాల అధికారి బి.కృష్ణారావు అన్నారు. మంగళవారం మండలంలోని పాతపట్నం 1, పాతపట్నం 2, చంగుడి సచివాలయాలను ఆయన సందర్శించారు. పలు రికార్డులను ఆయన పరిశీలించారు. సమయపాలన పాటిస్తూ పెండింగ్ సర్వేలను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



**పాతపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** పాతపట్నం నియోజకవర్గం ఎల్ఎన్ పేట మండలం పెద్ద కొల్లివలస పంచాయతీ ఆర్ అండ్ ఆర్ కోలనికి చెందిన పుచ్చల రామారావు ఇటీవలే క్యాన్సర్‌తో మరణించారు, అలాగే హిర మండలం మండలం గొట్ట గ్రామానికి చెందిన పొట్నూరు రమణయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ రెండు కుటుంబ సభ్యులు స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకురాగా వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫారసు చేయించి సిఎంఆర్ఎఫ్ నుండి రామారావు కుటుంబ సభ్యులకు ఒక లక్ష రూపాయల చెక్‌ను, రమణయ్య కుటుంబ సభ్యులకు 45,047 రూపాయల చెక్‌ను ఆర్థిక సహాయంగా అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్తోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సిఎంఆర్ఎఫ్ నిధులు అందిస్తున్నామన్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సిఎం సహాయనిధి కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని ఆయన ప్రజలకు గుర్తు చేశారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**పాతపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండలంలోని తిడ్డిమి గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ తరుపున మేఘనాథం, రాము, రఘు, యోగి, తదితరులు పాల్గొన్నారు.

10-12P8exfHMNWJQE - final.qxd:10-12P8exfHMNWJQE - final.qxd 1/1/02 7:44 AM Page 1



# రైతుల ఉత్పత్తులు పెంచడానికి
# ఎఐ, డీప్ టెక్ సాంకేతికత



### పెట్టుబడులకు ఆవిష్కరణలు తోడైతే 3 ట్రిలియన్ ఎకానమీ సాధ్యం
### ప్రొడక్టివిటీ ఫర్ త్రీ ట్రిలియన్ ఎకానమీ చర్చా గోష్టిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబరు9 ప్రభాతవార్త:** పెట్టుబడులకు ఆవిష్కరణలు తోడైతే 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రైతుల ఉత్పత్తులు పెంచుకునేందుకు ఏఐ, డీప్ టెక్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించనున్నట్టు తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా మంగళవారం ఏర్పాటుచేసిన క్యాపిటల్ అండ్ ప్రొడక్టివిటీ ఫర్ త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ చర్చా గోష్టిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాబోయే 22 ఏళ్లలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం లెక్కిస్తే 16 రెట్లు ఆర్థిక వృద్ధిని సాధించాల్సి ఉంటుందన్నారు. తాము 'తెలంగాణ రైజింగ్-2047'ను ఆవిష్కరించామని, ఇది కేవలం ఒక పత్రం కాదని, ఇది తెలంగాణ భవిష్యత్తుకి ఇచ్చిన ప్రతిజ్ఞ అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపడం అనే మహత్తర లక్ష్యాన్ని నిర్ణయించుకున్నామన్నారు. ఎక్కువగా పనిచేస్తేనే 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోలేమని, మరిన్ని రోడ్లు, పెద్ద సంఖ్యలో భవనాలు నిర్మిస్తే సరిపోదన్నారు. ఈ విప్లవాత్మక వృద్ధిని సాధించాలంటే, మన ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రాథమిక సమీకరణాన్ని మార్చాల్సిందేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రపంచం చాలా వేగంగా మారింది, డీప్‌టెక్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ యుగంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనేది కేవలం కనీస అర్హత, అని అది ఒక బేస్‌లైన్ మాత్రమేనని అన్నారు. ఆసియాలో ఇన్నోవేషన్ క్యాపిటల్ కావాలంటే, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుండి 'ఈజ్ ఆఫ్ ఇన్నోవేటింగ్' వైపు సాగాలన్నారు. మన విజన్ డాక్యుమెంట్ క్యూర్(అర్బన్), ప్యూర్ (పెరిఅర్బన్), రేర్(రూరల్) అనే స్పేషియల్ స్ట్రాటజీని ప్రతిపాదించామన్నారు. ఇంటర్నెట్ నుండి స్పేస్ ట్రావెల్ వరకుఅత్యంత పెద్ద బ్రేక్‌త్రూలు దశాబ్దాల పాటు లాభం లేకపోయినా, ఎవరైనా ఒక రిస్క్ తీసుకున్నప్పుడు మాత్రమే సాధ్యమయ్యాయి అని ప్రపంచ చరిత్ర చెబుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. రెగ్యులేటర్‌గా కాకుండా, రిస్క్‌ను పంచుకునే 'క్యాటలిస్ట్'గా మారడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజల కోసం రివార్డులు పొందే భాగస్వామిగా మారడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉత్పాదకత వర్సెస్ ఉద్యోగాలు అనే పరస్పర విరుద్ధ భావ ఉత్పాదకత పెరుగుదల అంటే ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు తగ్గిపోతాయనే భయం ఉందన్నారు. దీన్ని ఎలా ఎదుర్కొంటామని ప్రశ్నించారు. ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించడంలో ప్రభుత్వ పాత్రఏమిటి? తాము 'స్లోమూవింగ్' వ్యవస్థగా విమర్శలు ఎదుర్కొంటున్నామన్నారు. అసలు ప్రభుత్వం దూరం గా ఉండాలా? లేక ఇన్నోవేషన్‌లో భాగస్వామి కావాలా?అనేది ప్రశ్నగా మారిందన్నారు. ఏఐ,డీప్‌టెక్ అంటే మనం ఎక్కువగా సాఫ్ట్‌వేర్‌ను మాత్రమే ఊహిస్తామని, కానీ మన విజన్‌లో రేర్(రూరల్) జోన్‌కు ముఖ్యస్థానంఉందన్నారు. డీప్‌టెక్ సైబరాబాద్‌లోనే కాకుండా, వరంగల్, నిజామాబాద్ రైతుల ఉత్పాదకత పెంచే 'బోరింగ్ ప్రాబ్లమ్స్'ను కూడా ఎలా పరిష్కరించేలా చేసుకోవాలి? ఈ రంగాల్లో క్యాపిటల్‌ను ఎలా ఆకర్షించాలి? అన్న అంశాలపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. చర్చా గోష్టి లో సెంటర్ ఫర్ ఎనలైటికల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసన్న తంత్రి, యువ పారిశ్రామికవేత్త పరశురాం, ట్రాన్స్ కో సిఎండి కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సొంతిల్లు ప్రభుత్వ సంకల్పం



### గృహ నిర్మాణ విధానం-2047 రూపకల్పన
### గ్లోబల్ సమ్మిట్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఉన్నతమైన ప్రమాణాలతో నివసించేందుకు అనువైన సొంత ఇంటి వసతిని కల్పించాలన్నది ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అనువుగా ఉండే ధరల్లో ఇళ్ల నిర్మాణం ఉండేట్లుగా సమగ్ర విధాన రూపకల్పనకు తెలంగాణా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047 చక్కటి వేదిక అని మంత్రి పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా రెండోరోజైన మంగళవారం 'అఫర్డ్ బుల్ హౌసింగ్ పాలసీ ఫర్ అర్బన్ ఫ్యూచర్-తెలంగాణ మోడల్ 2047' అనే అంశంపై జరిగిన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఉపన్యాసం చేశారు. పెరుగుతున్న పట్టణీకరణతో పాటు, విస్తృతమవుతున్న గృహ అవసరాలను దృష్టిలో ఉంచుకుని దేశానికి ఆదర్శంగా ఉండేలా ఆర్థికంగా సాధ్యమైన, పర్యావరణ పరిరక్షణకు అనుగుణమైన, సాంకేతికత ఆధారిత అంశాలు ఉండేలా సమగ్రమైన గృహ నిర్మాణ పాలసీని రూపొందిస్తున్నామన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించనున్న విధానాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రోల్ మోడల్‌గా నిలుస్తాయనే విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు అమలైన గృహ కార్యక్రమాల ద్వారా సాధించిన పురోగతిని వివరిస్తూ గతంలో ఇందిరమ్మ పథకం ద్వారా సుమారు 42 లక్షల ఇండ్లను నిర్మించగా, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో సుమారు 3.5 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని మంత్రి తెలిపారు. మధ్య తరగతి కుటుంబాల కోసం హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తదితర సంస్థల ద్వారా సుమారు ఒక లక్ష ఇళ్లు నిర్మించినట్లు వివరించారు. అయినప్పటికీ రాష్ట్రంలో గృహాల డిమాండ్, సరఫరా మధ్య భారీ అంతరం ఉందని, ఈ అంతరాన్ని పూడ్చడానికి, వ్యక్తిగత పదకాలకు పరిమితం కాకుండా, ప్రభుత్వ లక్ష్యానికి మూలస్తంభం లాంటి తెలంగాణ 2047ను ఆదాయంతో సంబంధం లేకుండా ఒక సమగ్ర గృహ నిర్మాణ విధానాన్ని రూపొందిస్తున్నామని ప్రకటించారు.

పట్టణ ప్రాంతాల అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, సమతుల్యతతో కూడిన "గృహ నిర్మాణ తెలంగాణ నమూనా 2047" వైపు చారిత్రక అడుగు వేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ నమూనా తప్పనిసరిగా ఆర్థికంగా లాభదాయకంగా, సామాజికంగా సమ్మిళితంగా, పర్యావరణపరంగా బాధ్యతాయుతంగా, సాంకేతికత ఆధారితంగా ఉండాలని తమ ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగ్యస్వామ్యంతో ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలో పేద మధ్యతరగతి ప్రజల కోసం కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ తరహాలో ఇళ్ల ను నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నాము. తెలంగాణను మూడు ప్రధాన ప్రాంతాలుగా విభజించి వ్యూహాలను రూపొందించామని తెలిపారు. తెలంగాణ కోర్ అర్బన్ ప్రాంతం (టిసియుఆర్)మురికివాడల యథాస్థితి పునరాభివృద్ధి, ఐటీ కారిడార్లలో అందుబాటు అద్దె గృహ నిర్మాణం, రవాణా కారిడార్ల వెంబడి గృహాల ఏర్పాటు. పరి-అర్బన్ ప్రాంతం (పియుఆర్)ప్లాన్డ్ టౌన్‌షిప్‌లు, భారత్ సిటీ వంటి గ్రీన్‌ఫీల్డ్ శాటిలైట్ టౌన్‌లు, పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికుల గృహవసతి, రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు (ఆర్‌వోఎస్) చిన్న/మధ్య తరహా టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లతో అనుసంధానించబడిన అద్దె/కార్మికుల గృహనిర్మాణం ప్రధాన వ్యూహాలుగా తయారుచేశామన్నారు. అన్నివర్గాల ఆకాంక్షలకు అనుగుణం గా సమగ్రమైన అఫర్డ్‌బుల్ హౌజింగ్ పాలసీ ఆవశ్యకత చాలా ఉన్నదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

కొత్తగా రూపొందించనున్న అఫర్డబుల్ హౌసింగ్ పాలసీలో ఇటీవల ప్రకటించిన క్యూర్, ప్యూర్, రేర్‌జోన్లకుఅనుగుణంగా అనుసరించాల్సిన విధానాలను నిర్దేశించనున్నామని మంత్రి వెల్ల డించారు. సెమినార్‌లో ప్రపంచ బ్యాంకు ప్రతినిధి అభిజిత్ శంకర్‌రే, రాంకీ సిఎ డి నంద కిషోర్, హడ్‌కోఎండి వి.సురేష్, క్రెడాయ్ ప్రెసిడెంట్ జి.రామ్‌రెడ్డి, ఏఎస్‌బిఎల్ సీఈఓ అజితేష్, సిబిఆర్‌ఈ ప్రతినిధి ప్రీతం మెహెరా పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌లో పోలీస్ స్టాల్‌ను సందర్శించిన డిజిపి



**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** నగర శివార్లలోని కందుకూరులో ఏర్పాటవుతున్న ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌లో పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను డిజిపి శివధర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. సోమవారం ఈ స్టాల్ ఏర్పాటవడం తెలిసిందే. స్టాల్‌ను సందర్శించిన సందర్భంగా డిజిపి మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల నిర్వహణకు సాంకేతిక విజ్ఞానం అవశ్యకతపై అవగాహన కలిగించేందుకు పోలీసు స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు విధుల్లో డ్రోన్లు కీలకపాత్ర వహిస్తున్నందున వాటి వినియోగాన్ని మరింత పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. భారీ స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తుండడంతో డ్రోన్ల వాడకం తప్పనిసరిగా మారిందని డిజిపి తెలిపారు. నేరాల నియంత్రణ, విఐపిల బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, తీవ్రవాద కార్యకలాపాలపై నిఘాకు డ్రోన్ల వాడకం అవసరంగా మారిందని డిజిపి తెలిపారు. పోలీసు వి ధుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం తప్పనిసరి చేస్తూ స్టాల్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దినందుకు అధికారులను డిజిపి అభినందించారు. భవి ష్యత్తులో డ్రోన్ల సహాయంతో భద్రతా చర్యలతో పాటు నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని ఆయన అన్నారు. అనుమానాస్పద ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలలో అతి తక్కువ సమయంలో డ్రోన్ల ద్వారా పరిస్థితులను చక్కదిద్దవచ్చని డిజిపి తెలిపారు. కీలక కేసుల విచారణలో దర్యాప్తు అధికారులకు డ్రోన్ల ద్వారా ముందుగానే కచ్చితమైన సమాచారం అందుతుందని ఆయన తెలిపారు.

ఇదే సమయంలో సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన క మాండ్ కంట్రోల్ సెంటర్‌ను, డ్రోన్ల పనితీరును కూడా డిజిపి పరిశీలించారు. సమ్మిట్ పరిసరాలలో పోలీసులకు సహకరించేందుకు పది డ్రోన్లను వా డినట్లు ఆయన తెలిపారు. రాబోయే సమ్మక్క, సారక్క జాతరలో పెద్ద సంఖ్యలో డ్రోన్లను వాడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ సహా ఇతర అధికారు లు వున్నారు. అనంతరం జరిగిన మరో కార్యక్ర మంలో డిజిపి సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసినమీడియా సెంటర్‌ను కూడా సందర్శించారు.

# భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి

### ఇన్నోవేటివ్‌కి ప్రాధాన్యత కల్పిస్తాం
### సంక్షేమ శాఖల సెమినార్‌లో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్




**హైదరాబాద్, డిసెంబరు9 ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని రేపటి భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలంటే ఇప్పుడు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ కర్తవ్యమని సంక్షేమ శాఖల మంత్రులు ప్రకటించారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా తెలంగాణ రైజింగ్ విజన్ -2047లో సంక్షేమ శాఖలపై జరిగిన చర్చలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ పాల్గొన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ శాఖ లపై ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖల విజన్ -2047లో మంచి విద్య, స్కిల్ డెవలప్మెంట్‌పై ప్రత్యేక ప్రణాళికల ద్వారా ముందుకు సాగుతున్నామన్నారు. తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం విజన్- 2047లో 80శాతంకు పైగా ఉన్న జనాభా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమం లేకుండా అభివృద్ధి అనేది అసాధ్యమని భావిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మంచి నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం, రిజర్వేషన్స్ అమలు, ఉన్నత విద్య, విదేశీ విద్యలకు భవిష్యత్తులో అన్ని రకాల ప్రాధాన్యత ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న మేధావుల సలహాలు సూచనలు స్వీకరించి వాటిని కార్యాచరణలో అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరిశ్రమలు ఐటి ఫార్మా టూరిజంలలో ఇన్ క్లూజివ్ గ్రోత్ కనబడేలా సంక్షేమ శాఖలకు ప్రాథమిక కల్పిస్తున్నారని, విద్యార్థులకు ఇన్నోవేటివ్‌కి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. నాణ్యమైన విద్య అందించినప్పుడే ఆ సమాజం మరింత ఉన్నత శిఖరాలకు చేరుతుందన్నారు. ప్యానల్ డిస్కర్షన్‌లో అనితా రామచంద్రన్, విమెన్ అండ్ చైల్డ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, రిటైర్డ్ ఐఏఎస్ రెడ్డి సుబ్రమణ్యం, ప్రొఫెసర్ సుఖదేవ్ తోరట్, మాజీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌చైర్మన్, ప్రొఫెసర్ కాశీం, బుర్ర వెంకటేశం టీజీపీఎస్సీ చైర్మన్, ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, మహిళా యూనివర్సిటీ వీసీ పాల్గొన్నారు.

# పెట్టుబడులపై ఫోకస్

### - శాన్‌ఫ్రాన్సిస్కోలో మంత్రి లోకేష్ బిజీబిజీ - ప్రముఖ కంపెనీల సిఇఓలతో వరుస భేటీలు

**విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికాలో మంత్రి నారా లోకేష్ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ప్రముఖ కంపెనీల సిఇఓలు, ఆయా సంస్థల ప్రతినిధులతో మంత్రి వరుసగా సమావేశమవుతున్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో నారా లోకేష్ బిజీబిజీగా గడుపుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపిలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపి టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ ఎస్‌ఎఎస్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో ఎస్‌ఎంఇలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ స్పందిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 500లకు పైగా సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపి ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు. అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిర్ణీత సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెమీకండక్టర్లు, ఎఐ/ఎంఎల్, రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి డీప్ టెక్ రంగాలు, సాస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి ఎంటర్ ప్రైజింగ్ సాఫ్ట్ వేర్, గ్లోబల్ మార్కెట్‌లను అనుసంధానించే స్టార్టప్‌లలో పెట్టుబడులకు తాము ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అరుణ్ కుమార్ వెల్లడించారు. ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్‌తోనూ భేటీ అయ్యారు. ఏపిలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం శాన్‌ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ శ్రీకర్‌రెడ్డితో సమావేశమై, ఏపిలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. జడ్ స్కాలర్ సిఇఓ జె.చౌదరితోనూ మంత్రి లోకేష్ సమావేశమయ్యారు.

# ఫ్యూచర్ సిటీలో చిత్రపరిశ్రమకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### స్క్రిప్ట్‌తో వస్తే సినిమాలు పూర్తి చేసుకొని వెళ్లేలా ప్రోత్సహిస్తాం, చిరంజీవి, సురేశ్‌బాబు సహా సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ, ఫ్యూచర్ సిటీలో స్టూడియో నిర్మాణానికి ముందుకొచ్చిన అజయ్ దేవగణ్


మంగళవారం సినీప్రముఖులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు9:** భారత్ ఫ్యూచర్ సిటీలో సినిమా స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమిట్‌లో భాగంగా సినీ ప్రముఖులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సెషన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నిర్మాతలు అల్లు అరవింద్, దగ్గుబాటి సురేష్ బాబు, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, నటులు జెనీలియా, అక్కినేని అమల, డైరెక్టర్ రాహుల్ రవిచంద్రన్, పలువురు తెలుగు, హిందీ ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని సినీ ప్రముఖులకు వివరించారు. 24 క్రాఫ్ట్స్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని వారికి సీఎం సూచించారు. స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డిని తెలుగు అగ్ర కథానాయకుడు చిరంజీవి కలిశారు. ఆయన గ్లోబల్ సమిట్ వద్దకు హెలికాప్టర్‌లో వచ్చారు.

ఫ్యూచర్ సిటీలో సినిమా స్టూడియో నిర్మాణానికి బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ముందుకు వచ్చారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ప్రపంచస్థాయి సినిమా స్టూడియో నిర్మాణానికి ప్రభుత్వంతో చర్చలు జరిపారని వెల్లడించారు. ఆలోచనలు, ఆవిష్కరణలతో వచ్చే వారిని తెలంగాణ ప్రభుత్వం సాదరంగా ఆహ్వానిస్తోందన్న మంత్రి కోమటిరెడ్డి చిత్ర పరిశ్రమ గురించి చర్చించేందుకు వచ్చిన సినీ ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు.



## అపోలో గ్రూప్ భారీ పెట్టుబడులకు సిద్ధం
### రానున్న మూడేళ్లలో రూ.1700 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఉపాసన ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు 9:** తెలంగాణలో ఆరోగ్య సంరక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అపోలో గ్రూప్ ముందుకొచ్చింది. రాష్ట్రంలో రాబోయే మూడేళ్లలో రూ.1,700 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు ఆ సంస్థ సీఎస్ఆర్ వైస్ ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల ప్రకటించారు. ఈ పెట్టుబడి ద్వారా 24 వేలకు పైగా ఉద్యోగాలను సృష్టించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ మేరకు ఉపాసన తన సోషల్ మీడియా ఖాతాలో ఓ వీడియోను పోస్ట్ చేశారు. తెలంగాణలో ఆరోగ్య సంరక్షణకు తమ అపోలో కుటుంబం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, యువత సాధికారతే లక్ష్యంగా ఈ ఉద్యోగాల కల్పన ఉంటుందని ఆమె వివరించారు. తమ గ్రూప్‌కు చెందిన వెయ్యికి పైగా ఫార్మసీల ద్వారా ఇప్పటికే ఏటా 2,62,749 కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని ఉపాసన తెలిపారు. ఈ కొత్త పెట్టుబడులతో రాష్ట్రంలో ఆరోగ్య సేవలను మరింత విస్తృతం చేయాలనేది తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. తాజా పెట్టుబడి ప్రకటనతో తెలంగాణ ఆరోగ్య రంగంలో మరిన్ని అవకా శాలు మెరుగుపడనున్నాయి.

## రైజింగ్ తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్‌కు పునాది
### అత్యాధునిక డ్రైపోర్ట్ ఏర్పాటు: మంత్రి కోమటి రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా రైజింగ్ తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు పునాది వేస్తున్నట్టు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ల్యాండ్‌లాక్డ్ రాష్ట్రమని పరిమితిని అధిగమిస్తూ, అత్యాధునిక డ్రై పోర్ట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక కేంద్రంగా మార్చడానికి ఇది కీలకంగా మారుతుందన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా మంగళవారం తెలంగాణ ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్ ఫోర్ట్ అండ్ అర్బన్ రూరల్ కనెక్టివిటీ అనే అంశంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మొత్తం సమగ్రంగా అభివృద్ధి చెందేలా అనేక కొత్త సంస్కరణలు, పెద్ద ప్రాజెక్టులు ప్రారంభించామన్నారు. వేగంగా పారిశ్రామికీకరణ జరగాలంటే కనెక్టివిటీ అన్ని వైపులా మెరుగుపడాలిలని మానవాభివృద్ధి సూచీలు పెరగాలని, ,భవిష్యత్తు మొబిలిటీకి సరిపోయే మౌలిక వసతులు రావాలని అందుకే అన్నీ కలిపి ఒక సమగ్ర వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్ర రాజధానులను కలిపే 8లేన్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పవిత్ర శ్రీశైలం దేవస్థానానికి ఎలివేటెడ్ కారిడార్ వంటి ప్రాజెక్టులను కూడా తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటోందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ప్రతి పౌరుడికి ప్రపంచస్థాయి ఉచిత వైద్యం అందించడానికి టిమ్స్ నమూనాపై ఆధారంగా పలు మెగాహాస్పిటల్‌లను నిర్మిస్తున్నామన్నారు. చైనా, జపాన్, జర్మనీ, కొరియా, సింగపూర్ వంటి అభివృద్ధి చెందిన దేశాలను ఆదర్శంగా తీసుకుంటున్నామన్నారు. రోడ్లు, రైల్వేలు, విమాన మార్గాలు ఇవే రవాణా మొబిలిటీకి పునాదని. అందుకే అందరి చురుకైన సహకారం, భాగస్వామ్యం కోరుకుంటున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.

## బ్లూ గ్రీన్ ఎకానమీ క్యాపిటల్‌గా తెలంగాణ
### భావితరాల కోసమే మూసీ ప్రక్షాళనకు శ్రీకారం
### సమ్మిట్ చర్చా గోష్ఠిలో మంత్రి శ్రీధర్ బాబు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 9:** తెలంగాణను బ్లూ గ్రీన్ ఎకానమీ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా ఓ వైపు బ్లూ, గ్రీన్ ఎకానమీకి ఊతమిచ్చేలా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూనే మరోవైపు మూసీ పునరుజ్జీవనం, హైడ్రా, నెట్ జీరో సిటీ భారత్ ఫ్యూచర్ సిటీ లాంటి దార్శనికతతో కూడిన విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో భాగంగా రెండో రోజు(మంగళవారం) మూసీ పునరుజ్జీవనం బ్లూ-గ్రీన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్ హైదరాబాద్ అనే అంశంపై నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయన పాల్గొన్నారు. కేవలం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తేనే సరిపోదని, ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు, పర్యావరణాన్ని కూడా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. అందుకోసం ప్రభుత్వాలు అప్పుడప్పుడు కొన్ని కఠిన నిర్ణయాలను కూడా తీసుకోవాల్సి వస్తుందన్నారు. భావితరాల కోసమే కాలుష్యంతో కంపు కొడుతున్న మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. గోదావరి నీటిని మూసీకి తరలించి గొప్ప జీవనదిగా మార్చేలా బృహత్తర ప్రణాళికలు రూపొందించామన్నారు. చెరువులు, కుంటలను కబ్జా కోరల్లో నుంచి రక్షించి వాటికి పునరుజ్జీవనం కల్పించాలనే సంకల్పంతోనే హైడ్రాకు శ్రీకారం చుట్టామన్నారు. మొదట్లో హైడ్రాపై అను మానాలు వ్యక్తం చేసిన వారే ఇప్పుడు మమ్మల్ని అభినందిస్తున్నారన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అర్బన్ ఫారెస్ట్ బ్లాకులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. "కొత్వాల్ గూడ"లో 85 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఎకో పార్కు అరుదైన 19 రకాలకు చెందిన 8 వేల పక్షులకు ఆవాసంగా మారిందన్నారు. విజన్ 2047 డాక్యుమెంట్ లో "బ్లూ గ్రీన్ ఎకానమీ"కి అత్యంత ప్రాధాన్యం ఇచ్చామన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు నేడు పాఠశాలల విద్యార్థులు

**హైదరాబాద్, డిసెంబరు 9ప్రభాతవార్త:** గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా నేడు(బుధవారం) గోబల్ సమ్మిట్‌కు ఎంపిక చేసిన పాఠశాలల విద్యార్థులను అనుమతించనున్నారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించడానికి ప్రత్యేకంగా ఎంపిక చేసిన కొన్ని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే అనుమతిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. కేవలం ఎంపిక చేసిన ఆయా పాఠశాలల విద్యార్థులకు మాత్రమే నేడు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అనుమతిస్తున్నట్లు తెలిపారు. గురువారం నుండి మిగిలిన రోజుల్లో ఎవరెవరికి ప్రవేశఉంటుందనే విషయమై నేడు ప్రకటించనున్నట్టు ప్రభుత్వం ప్రకటనలో తెలిపింది.



# ఆమె పెద్ద మనసు ఆదర్శం

అంజు మానే పారిశుద్ధ్య కార్మికురాలు. పుణెలోని సదాశజవ్‌పేట్‌లో రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నారీమె. రోజులానే ఉదయాన్నే విధులకు వెళ్లారు. స్వచ్ఛ పుణెలో భాగంగా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించడం ఆమె పని. అఅ ఆ రోజు పోగయిన చెత్తను తరతిస్తుండగా రోడున పక్కన ఓ బ్యాగు కనిపించింది. వైద్య సామగ్రికి సంబంధించినది అనుకుని జాగ్రత్తగా పక్కన ఉంచారు. తీరా తెరిచి చూస్తేఅందులో మందులతోపాటు భారీ నగదు ఉంది. అప్పుడా చుట్టుపక్కల ఇళ్లవాళ్లని బ్యాగ్ పోయిందా అని అడుగుతుండగా. ఓ వ్యక్తి ఆందోళనగా దేని గురించో వెతకడం గమనించి పలకరించారు తాజా. వివరాల్ని బట్టి బ్యాగు అతనిదే అని నిర్ధరించుకున్నారు. ముందుగా అతనికి తాగడానికి నీరు అందించి, ఆయన కుదుటపడ్డాక బ్యాగును అందించారు. ఈ ఘటన ఆమె నిజాయితీకే కాదు,పారిశుద్ధ్య కార్మికులు, పౌరుల మధ్య ఉన్న నమ్మకానికీ సామాజిక విలువలకీ కొలమానంగా నిలిచింది. ప్రతిగా కమ్యూనిటీ ప్రజలు ఆమెకు సన్మానం చేయగా, బ్యాగు హక్కుదారు ఆమెకో చీర పెట్టి, కొంత నగదునీ బహుమతిగా ఇచ్చారట. జీవనంకోసం ఎంతకష్ట పడుతున్నా నకు కానిది తీసుకోవడం వల్ల ఎలాంటి మంచీ జరగదు అన్న సూత్రాన్ని బలంగా నమ్మిన అంజుమానే కచ్చితంగా మరెందరికో ఆదర్శప్రాయామే కదూ !

# బాడీవాష్ వాడుతున్నారా?

స్నానం చేసేటప్పుడు సబ్బు ఉపయోగించడం చాలామందికి అలవాటే!అయితే కొంతమంది పబ్బుకు బదులుగా బాడీవాష్/షవర్ జెల్ వాడు తుంటారు. సబ్బు మాదిరిగానే దీన్ని ఎంచుకునే టప్పుడూ పలు విషయాలు దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు సౌందర్య నిపుణులు. అప్పుడే చర్మ ఆరోగ్యాన్ని, అందాన్ని కాపాడుకోవచ్చని చెబుతున్నారు. అదెలాగో తెలుసుకుందాం..



**చర్మతత్వాన్ని బట్టి !**

... ఏ సౌందర్యోత్పత్తైనా చర్మ తత్వాన్ని బట్టి ఎంచుకుంటాం. అప్పుడే చర్మంపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉంటుంది. వాష్‌కూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మం పొడి ర్మతత్వం, సున్నితమైన చర్మం.. ఇలా ఆయా చర్మతత్వాలకు నప్పే షవర్ జెల్స్ ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి.

✦ ఈ క్రమంలో పొడి చర్మం ఉన్నవారు, గ్లిజరిన్, షియా బటర్, కలబంద.. వంటి ఉత్పత్తులతో తయారైన బాడీవాష్‌లు ఎంచుకోవాలట.

✦ అదే సున్నితమైన చర్మమైతే.. సల్ఫేట్లు, పారబెన్స్ లేని, పరిమళాలు వాడని ఉత్పత్తిని ఎంచుకోవాల్సి ఉంటుందట. ✦ జిడ్డు చర్మంతో బాధపడేవారు. నూనెలు, మాయిశ్చరైజర్లు ఉన్న వాటిని పక్కన పెట్టేయడమే మంచిదంటున్నారు.

✦ సాధాం`ణ చర్మం కలిగిన వారు.. పైన పేర్కొన్న మూడింట్లో ఏదైనా ఉపయోగించ వచ్చని చెబుతున్నారు.

✦.గోరువెచ్చటి నీళ్లు... స్నానానికి ఉపయోగించే నీళ్ల మరీ చల్లగా, మరీ వేడిగా కాకుండా.. గోరువెచ్చగా ఉండేలా చూసుకోమంటారు నిపుణులు. బాడీ వాష్ ఉపయోగించే టప్పుడూ ఇది ముఖ్యమటున్నారు. ఎందుకంటే గోరువెచ్చటి నీళ్ల చర్మ రంధ్రాల్ని తెరచుకునేలా చేస్తాయి. ఫలితంగా వాటిలో పేరుకొన్న మురికకి తొలగిపోతుంది. తద్వారా చర్మం లోలోపలి నుంచి శుభ్రపడి చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. సబ్బుతో పోల్చితే షవర్ జెల్ వాడడం వల్ల చర్మ రంధ్రాల్లో పేరుకున్న మురికి మరింత ప్రభావవంతంగా తొలగిపోతుందట! చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ◻

# ఎక్కుపెట్టిన విల్లుతో పతకాలు ఎన్నో..

**ఆటను సరదాగా నేర్చుకుంది.. ఆపై దాన్ని ఇష్టంగా మార్చుకుని కఠోర సాధన చేసింది. ఆర్చరీ క్రీడాకిరిణిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. అది మొదలు ఆమె ఎక్కుపెట్టిన విల్లుతో పతకాలను కొల్లగొడుతూనే ఉంది. తాజాగా ఆసియా కప్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించిన కొండపావుటూరి యుక్తశ్రీ గురించే ఇదంతా..**

యుక్తశ్రీది కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మడిచర్ల. చిన్నప్పటి నుంచీ ఆటలంటే ఇష్టమున్న ఆమె.. 2018లో వేసవి సెలవుల్లో ఆర్చరీ నేర్చుకోవాలనుకుంది. దాంతో ఆమెను తల్లిదండ్రులు విజయవాడలోని ఓల్గా ఆర్చరీ ఆకాడమీలో చేర్చారట. రోజుల వ్యవధిలోనే ఈ క్రీడపై ఇష్టాన్ని పెంచుకుంది. దాన్నే కెరియర్‌గా మలుచుకుని ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించాలనే లక్ష్యాన్ని ఏర్పరచుకుంది. కుమార్తె ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ఝాన్సీ లక్ష్మి, సాయి వెంకటగిరి ఆమెకు ప్రోత్సాహానందిస్తూ విజయవాడకు మకాం మార్చేశారు. యుక్త.. ఓ పక్క చదువుకుంటూనే విలు విద్యలో నైపుణ్యాలను ఒంటబట్టించుకోవడం ఆరంభించింది.



**పతకాలోన్నో..**

14 ఏళ్ల వయసు లోనే సబ్ జూనియర్ విభాగంలో జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. దాదాపు 20సంవత్సరాల విరామం తర్వాత ఈ ఘనత సాధించిన తెలుగమ్మాయి యుక్తనే కావడం విశేషం దీంతో ఈమెలోని ప్రతిభను గర్తించిన జంషెడ్‌పూర్‌లోని 'టాటా' ఆర్చరీ అకాడమీ శిక్షణకు ఆహ్వానించింది. ఆ తర్వాత అనేక టోర్నీల్లో సత్తా చాటిన యుక్త వచ్చే నెల సౌదీ అరేబియాలో జరగనున్న ఆసియా కప్ (స్టేజ్-3)లో పాల్గొనేందుకు సిద్ధమైంది. వారియణాలోని సోనిపట్‌ల నిర్వహించిన ఎంపిక పోటీల్లో మొదటి స్థానంలో నిలిచింది. అలా తొలిసారిగా అంతర్జాతీయ వేదికపై ఒరిలోకి దిగే అవకాశం దక్కించుకుంది. అంతేకాదు, గత పదేళ్లలో రికర్వ్ విభాగంలో అమ్మాయిల తరుపున ఈ వేదికపై మనదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారిణి కూడా ఈమే. ◻

# దైవం తోడుంటే..

ఒక ధనికుడు తనకొక మంచి గురువును చూపమని రోజూ ప్రార్థించేవాడు. అతడోరోజు ఆలయం నుంచి వస్తుంటే చినిగిన బట్టలతో ఉన్న వ్యక్తి కనపించాడు. అతని ముఖంలో తేజస్సు, ప్రశాంతత చూసి.. ఇంత పేదవాడు ఎలాంటి అలజడీ లేకుండా శాంతంగా ఎలా ఉన్నాడని ఆశ్చర్య పోయాడు. అతడిలో ఏదో ప్రత్యేకత ఉంది, కొంత ధనమిచ్చి పేదరికం నుంచి బయటపడేస్తే సంతోషిస్తాడు అనిపించింది. ఇది నీకు చాలా మంచిరోజు. అందుకే నా కంట పడేలా చేశాడు దేవుడు. భగవంతుడు నా ద్వారా నీకు అదృష్టాన్ని ప్రసాదించదల చాడు అన్నాడు ధనికుడు కాస్త గర్వంగా. నాకు చెడు రోజంటూ ఎన్నడూ లేదే! నేను దురదృష్ట వంతున్ని చెప్పానా? నాలో అలాంటి భావమే లేదు అని అతడంటే.. అది ప్రత్యేకంగా చెప్పాలా? నువ్వు బాధల్లో ఉన్నావని స్పష్టంగా తెలుస్తోంది. పోన్లే నీకిక భగవంతుడు నాద్వారా సంతోషాన్ని ప్రసాదిస్తాడు అన్నాడు ధనికుడు. దానికి పేదవ్యక్తి దైవాన్ని నమ్ముకున్నాను. నా జీవితంలో విషాదమనేది లేదు. అది నీ ఊహ మాత్రమే అన్నాడు. ధనికుడిలో సహనం నశించి, ఏం చూసుకుని నీకింత పొగరు? అన్నాడు. అతడు నవ్వి భగవంతుడు ఏం చేసినా.. అంతిమంగా అది మన మంచికే అని నమ్ముతాను. అందుకే నాకు కష్ట సమయంలోనూ సుఖమూ, అదృష్టమే అనిపిస్తుంది అన్నాడు. ధనికుడికి చిరాకేసి నీలాంటివాడు నరకానికే వెళ్తాడు అన్నాడు. అయితేనేం. వినయం, ప్రేమ అనే రెండు చేతులతో భగవంతుని ఆలింగనం చేసుకుంటాను. అప్పుడా యన కూడా నాతోపాటే ఉంటాడు. దైవం తోడుంటే నరకం కూడా స్వర్గమే. ఆయన లేకుంటే స్వర్గం కూడా నరకమే బదులి చ్చాడు పేద. దాంతో ధనికుడికి జ్ఞానోదయమైంది. భగవంతుడు నీ రూపంలో గురువును ప్రసాదించాడన్న మాట అన్నాడు. ◻

# మరుపే ఆరోగ్యం

'ఎక్కడివక్కడ మర్చిపోతేనే మేలు' అనడం వింటుంటాం. దీన్ని పాటించడమే మరచిపోతున్నారు. అమ్మాయిలూ, మహిళలూ, అనవసరమైన విషయాలను గుర్తు పెట్టుకుని, అవి తెచ్చే ఒత్తిడితో సతమతం అవుతున్నారు. ఎందుకంత భారాన్ని మోయడం, మరుపే ప్రతిదానికీ మందు అంటున్నారు. నిపుణులు...



★ ఊపిరి సలపని పనులు, బాధ్యతలు అన్నీ తెచ్చే తలనొప్పి మాటల్లో చెప్పలేం. ఇంత చేస్తున్నా ఏదొక లోపంతో నిందించేవారు ఉండనే ఉంటారు. రోజూ చేసే వంటే... ఒక్కోసారి సరిగా కుదరదు. ఇక దొరికిందే అవకాశంగా తిట్లు పడుతూనే ఉంటాయి. అవన్నీ రోజంతటినీ ప్రభావితం చేస్తుంది. ఒక్కసారి ఆలోచించండి. వంట అయిపోయింది. తినే వాళ్లు తిన్నారు. మాటలు అనే వాళ్లు అనేశారు. దాన్నే తలచుకుని బాధపడినంతమాత్రం జరిగిపోయిన దాన్ని మీరు మార్చగలరా? రేపు బాగా చేసి చూపిస్తా అని ఆ తర్వాత మరచిపోతే పోలా?

★.ఈ రోజు నీ పర్ఫార్మెన్స్ ఏమీ బాగోలేదు అమ్మాయి. నివేదికలూ అర్థం కాని విధంగానే ఉన్నాయి. ఇదే కొనసాగితే వెనకబడిపోతావ్ అంటూ కొన్ని సందర్భాల్లో యజమాని తిడుతూ ఉంటారు. అది మన మంచికే అయినా, ఆ పరిస్థితి సానుకూలంగా ఆలోచించే అవకాశం ఇవ్వదు. దాంతో ప్రతికూల ఆలోచనలు చుట్టుముడతాయి. ఆ ప్రభావం పనిమీద పడుతుంది. ఎంతగా అంటే దాన్నే తలచుకుని మిగిలిన వేటిమీద దృష్టి పెట్టలేనంతగా, అందుకే మరచిపోయి, తదుపరి పనుల మీదకు ధ్యాస మళ్లించుకుంటే ఎంత ఒత్తిడి తగ్గుతుందో ఒకసారి ఆలోచించండి. ★ కార్యాలయాల్లో... రాజకీయాలు ఉంటూనే ఉంటాయి. ఒకరికొకరు నచ్చరు. అలాగని ఎవరిని మనం మార్చలేం. తెల్లారితే మళ్ళీ వాళ్ల ముఖాలు మనం, మన ముఖాలు వాళ్లూ చూడాల్సిందే. పోనీ మీరు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు... నేను ఫలానా అని ప్రతి ఒక్కరికీ చెప్పగలమా అనే వ్యక్తిత్వాలు తెలుసుకుని, వాళ్ల ఇంతే అని సర్దుకుపోవాలి. అంతేకా వాళ్ల కావాలనే మనల్ని టార్గెట్ అంటారు... వాళ్లేదో అన్నారనీ, దాన్ని తిరిగి అప్పజెప్పాలనే ఆలోచనలో మీరుండిపోతే... నష్టం మీకే. ప్రతికూల సంఘటనల్నీ, వ్యక్తి ఎక్కడికక్కడ వదిలేస్తేనే... మీకూ మనశ్శాంతి.◻



# ముగ్గులకు ఆహ్వానం

ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు. ★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.

★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.

★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.

★ ముగ్గులు క్లియర్‌గా, రంగు లతో కనిపించాలి.

★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపందించిన ముగ్గులు పంపవద్దు

# 'చాయ్ షాట్స్' పాపులర్ అవ్వాలి




చాయ్ బిస్కెట్ నుంచి మరో సంచలనం - 'చాయ్ షాట్స్' గ్రాండ్‌గా లాంచ్ భారతదేశంలో తొలి రీజినల్ షార్ట్‌సిరీస్ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ ' 20 కోట్ల క్రియేటర్ ఫండ్,' 45 డేస్ పిచ్‌టులైవ్ ప్రామిస్‌తెలుగు డిజిటల్ ఎంటర్టైన్‌మెంట్‌కి పదేళ్లుగా కొత్త దారులు చూపిస్తున్నచాయ్ బిస్కెట్, దేశంలోని తొలి రీజినల్ షార్ట్ సిరీస్ ఓటీటీ ప్లాట్‌ఫారం "చాయ్ షాట్స్ ను గ్రాండ్‌గా లాంచ్ చేసింది. స్మార్ట్‌ఫోన్ ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన థర్డ్ స్క్రీన్ ప్లాట్‌ఫార్మ్‌లో 2 నిమిషాలకులోపు ఉండే ప్రీమియం, వెర్టికల్, స్క్రిప్టెడ్ ఎపిసోడ్లు ఉంటాయి. మద్దతుతో రూపుదిద్దుకున్న చా షాట్స్ ఎండ్లెస్ స్క్రోలింగ్ నుంచి స్ట్రక్చర్డ్, హైక్వాలిటీ కథలు, ఎంటర్ టైన్మెంట్ వైపు ప్రేక్షకులను తీసుకువెళ్లడమే లక్ష్యం. క్రియేటర్ల కోసం రెండు బిగ్ అనౌన్స్మెంట్స్ క్రియేటర్ గేట్‌వేమధ్యవర్తులు లేకుండా నేరుగా కథలు పిచ్ చేసుకునే పోర్టల్.పిచ్ నుంచి లైవ్ వరకూ 45 రోజుల్లో!" అని చా షాట్స్ హామీ ఇస్తోంది.. అప్రూవల్, షూట్, రిలీజ్ మొత్తం త్వరితగతిన జరుగుతుంది. .20 కోట్ల క్రియేటర్ ఫండ్‌రాబోయే ఆరు నెలల్లో 200+ క్రియేటర్లతో కలిసి ఒరిజినల్ షోస్ రూపొందించేందుకు భారీ పెట్టుబడి.కొత్త రైటర్స్, డైరెక్టర్లు, నటులు ఎదగడానికి పెద్ద వేదిక.ప్రముఖ ఇన్వెస్టర్ల నుంచి భారీ మద్దతుచాయ్ షాట్స్ ఇటీవలే 5 మిలియన్ సీడ్ రౌండ్ ను Info Edge Ventures , General Catalyst నుంచి రైజ్ చేసింది.ఏంజెల్ ఇన్వెస్టర్లు:రానా దగ్గుబాటి (నటుడు, నిర్మాత)శ్రీ హర్ష మజేటినందన్ రెడ్డి (స్విగ్గీ వ్యవస్థాపకులు) ఫణీంద్ర సమా (రెడ్‌బస్ స్థాపకుడు)అలఖ్ పాండే ప్రతీక్ మహేశ్వరి (ఫిజిక్స్ వాలా వ్యవస్థాపకులు)అరవింద్ సాంకా, పవన్ గుంటుపల్లి, రిషికేశ్ SR (రాపిడో స్థాపకులు) రోహిత్ చెన్నమనేని (డార్విన్‌బాక్స్ సహ వ్యవస్థాపకుడు)అమర్ నగరం (విర్జియో వ్యవస్థాపకుడు)

# 'ఓం శాంతి శాంతి శాంతిః' టీజర్ లాంచ్



తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా, ఏ ఆర్ సజీవ్, ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ ఓం శాంతి శాంతి శాంతిః హ్యూమరస్ టీజర్ లాంచ్, జనవరి 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ ట్యాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్ తరుణ్ భాస్కర్ తన అద్భుతమైన నటనతో కూడా తెరపై అలరిస్తున్నారు. ఓం శాంతి శాంతి శాంతిః అనే కొత్త ప్రాజెక్ట్‌లో మరోసారి లీడ్‌లో చేస్తున్నారు. ఈషా రెబ్బా హీరోయిన్ గా నటిస్తున్నారు. A R సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం, సహజమైన హాస్యం, ఆకట్టుకునే డ్రామాతో కూడిన వినోదభరితమైన విలేజ్ కామెడీ. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ సంయుక్తంగా మద్దతునిస్తున్నాయి, సినిమా టీజర్‌ను లాంచ్ చేయడం ద్వారా ప్రమోషన్లపై మొదలుపెట్టింది.దర్శకుడు ఎ ఆర్ సజీవ్ దీనిని భిన్నమైన, నవ్వించే మూమెంట్స్ నిండిన ఆరోగ్యకరమైన ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. రైటింగ్, కథనం అందరినీ ఆకట్టునేలా వుంది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది నాకు చాలా పాషనేట్ ప్రాజెక్టు. సినిమా మనకి మరో జీవితం జీవించే అవకాశాన్ని ఇస్తుంది.



# 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' రిలీజ్‌కు వంద రోజులు

యష్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' రిలీజ్‌కు కౌంట్‌డౌన్ రిలీజ్‌కు 100 రోజులు మాత్రమే..సరికొత్త పోస్టర్ రిలీజ్ చేసిన మేకర్స్ కొత్త టెక్నిషియన్స్‌ను అనౌన్స్ చేసిన టీమ్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' రిలీజ్‌కు కౌంట్ డౌన్ మొదలైంది. మార్చి 19, 2026న సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. అంటే సినిమా రిలీజ్‌కు మరో వంద రోజుల సమయం మాత్రమే ఉంది. వచ్చే ఏడాది అందరూ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తోన్న సినిమాల్లో ఇదొకటి. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్‌డేట్స్‌తో సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగు తున్నాయి. సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేలా చిత్ర యూనిట్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' నుంచి ఓ సరికొత్త, పవర్ఫుల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. సెక్సీ, రగ్డ్ లుక్‌లో యష్ ఇందులో కనిపిస్తున్నాడు. మెలి తిరిగిన కండలతో తనొక రక్తంత నిండిన బాత్ టబ్‌లో కూర్చుని ఉన్నాడు.



# 'త్రీ రోజెస్' సీజన్ 2 ఎంతో స్పెషల్,

ప్రతి ఎపిసోడ్ ఎంటర్ టైనింగ్‌గా ఉంటూ ఆకట్టుకుంటుంది హీరోయిన్ ఈషా రెబ్బా, యాక్టర్ హర్ష చెముడు.. ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ "త్రీ రోజెస్". ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ సీజన్ 2 ఈ నెల 12వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. రాశీ సింగ్ మరో కీ రోల్ చేసింది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "త్రీ రోజెస్" సీజన్ 2 హైలైట్స్ తెలిపారు హీరోయిన్ ఈషా రెబ్బా, యాక్టర్ హర్ష చెముడు.హీరోయిన్ ఈషా రెబ్బా మాట్లాడుతూ.. 'త్రీ రోజెస్' సీజన్ 2లో నేను కంటిన్యూ కావడం హ్యాపీగా ఉంది. సీజన్ 1లో ఫీమేల్ క్యారెక్టర్స్ కు వేర్వేరు సీన్స్ ఉంటాయి. ఈ సీజన్ 2లో ఆ క్యారెక్టర్స్ అన్నింటికి కలిపి కాంబినేషన్ సీన్స్ ఉంటాయి. వెకేషన్ కు వెళ్లే సన్నివేశాలు సీన్స్ చేశాం. నేను రాశీ కుషిత మూడు కీ రోల్స్ చేశాం.



యాక్టర్ హర్ష చెముడు మాట్లాడుతూ.. 'త్రీ రోజెస్' సీజన్ 1 కంటే సీజన్ 2 స్కేల్ పరంగా చాలా పెద్దది. మొదటి సీజన్ చేసినప్పుడు తక్కువ బడ్జెట్ లో చేశారు. ఆ సీజన్ హిట్ అయ్యింది కాబట్టి సీజన్ 2 ఇంకా హ్యూజ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో ఎక్కువమంది ఆర్టిస్టులను పెట్టుకుని రూపొందించారు. ఇందులో కొన్ని అతిథి పాత్రలు కూడా వస్తుంటాయి. 'త్రీ రోజెస్' సీజన్ 1 లోని రివేంజ్‌ను ఈ సీజన్ 2లో తీర్చుకునేందుకు నేను ప్రయత్నిస్తుంటాను. ఈషా, నా క్యారెక్టర్స్ డిఫరెంట్ ప్లేసెస్ నుంచి వస్తాయి. మన తెలుగు వెబ్ సిరీస్ లకు చూసుకుంటే ఇది పక్కా సీక్వెల్.

# 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సాంగ్ రిలీజ్



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో అలరించబోతున్నారు . SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి కథానాయిక లుగా నటిస్తు న్నారు. బ్లాక్ బస్టర్ ఫస్ట్ సింగిల్ బెల్లాబెల్లాతో మ్యూజిక్ ప్రమోషన్ లను స్టార్ చేసిన మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచారు. సెకండ్ సింగిల్ అద్దం ముందు డిసెంబర్ 10న రిలీజ్ కానుంది.రవితేజ, డింపుల్ హయతిపై చిత్రీకరించిన ఈ సాంగ్ అదిరిపోయే మెలోడీ డ్యూయెట్. మేకర్స్ రిలీజ్ చేసిన ప్రేమోలో రవితేజ, డింపుల్ హయతి కెమిస్ట్రీ చూడముచ్చటగా వుంది. ఫుల్ సాంగ్ పై అంచనాలు పెంచింది. ఈ సినిమాకి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మురెళ్ల, జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ ఏఎస్ ప్రకాష్. భర్త మహాశయులకు విజ్ఞప్తి 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

# 'గుర్రం పాపిరెడ్డి' ఎంటర్‌టైన్ చేస్తుంది

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా 'గుర్రం పాపిరెడ్డి'. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తు న్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు 'గుర్రం పాపిరెడ్డి' సినిమా నుంచి 'పైసా డుమ్ డుమ్ఖి' సాంగ్ ను హైదరాబాద్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రొడ్యూసర్ జయకాంత్ (బాబీ) మాట్లాడుతూ మా ఈవెంట్ కు మీడియా మిత్రులే గెస్టులు. కంటెంట్ బాగుంటే మన తెలుగు ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారని నమ్ముతున్నాం. ఈ సినిమాను నాతో పాటు సంధ్య, వేణు, అమర్ ప్రొడ్యూస్ చేశారు. వారు యూఎస్ లో ఉండటం వల్ల రాలేకపోయారు. 'గుర్రం పాపిరెడ్డి' సినిమాను అవతార్ సినిమాతో పాటే రిలీజ్ చేస్తున్నాం. అన్నారు. డైరెక్టర్ మురళీ మనోహర్ మాట్లాడుతూ డార్క్ కామెడీ జానర్ లోనే కొత్తగా ప్రయత్నించాం. మిమ్మల్ని ఎంటర్ టైన్ చేసేందుకు మా బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టాం. 'గుర్రం పాపిరెడ్డి' సినిమా క్వాలిటీగా వచ్చేందుకు ప్రతి టీమ్ మెంబర్ వర్క్ చేశారు. సినిమా మిమ్మల్ని నిరాశపర్చదు. మా మూవీని ఈ నెల 19న రిలీజ్ చేయబోతున్నాం. నటీనటులు నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా, బ్రహ్మానందం, యోగి బాబు, ప్రభాస్ శ్రీను, రాజ్ కుమార్ కాసిరెడ్డి, జీవన్ కుమార్, వంశీధర్ కోసిగి, జాన్ విజయ్, మొట్ట రాజేంద్రన్, తదితరులు

